బాలానంద

నవగ్రహ పూజామహిమ

శ్రీ ధూళిపాళ రామమూర్తి

నవరత్న బుక్ సెంటర్
ఏలూరు రోడ్ .... విజయవాడ-2

ప్రథమ ముద్రణ
1987

ముఖచిత్రం:
వి. యస్. ప్రకాష్

ప్రచురణ :
నవరత్నా బుక్ సెంటర్
ఏలూర్ రోడ్, విజయవాడ-2

ముద్రణ :
"వెంకటరత్నా"
విజయవాడ-2

వెల : రు. 12-00

విషయ సూచిక

నవగ్రహ పూజా మహిమ

ప్రపంచమంతయు సృజించినది పరమేశ్వరుడు. జీవులు కొంత కాలము యీ శరీరములతో నుండి తరువాతనే శరీరములు వదలిపెట్టి యింకొక శరీరమును ధరించి సంచరించెదరుగదా ! అందుచే లోకములో జీవులు చావులు పుట్టుకలతో నడచుచుందురు. ఈ శరీరముల మార్పులు మనుష్యులకు, జంతువులకు, సరీసృపములకు ననగా చీమ మొదలు బ్రహ్మ పర్యంతము శరీరములు వదలుట ధరించుట జరుగుచున్న విషయము. ఈ శరీరములతో జీవులుండునది జీవితకాలమందురు. ఈ జీవితకాలము దేవతలకు హెచ్చుగాను మనుష్యాది లోకములలోనివారికి తక్కువ కాలము జీవితము కాలము నడుచును. కాలము యీశ్వర నిర్ణయముతో నుండగల వ్యవధియందురు. ఆ కాలమును దివ్యులు రక రకములుగా నంత రాంతరములలో భాగములుగా విడదీసి యుంచిరి.

దేవతలకు కాలమానము వేరు, అనగా వారు చేసిన పుణ్యబలముతో చిరకాల సుఖము లా లోకములం దనుభవింతురు. జీవితము లనగా శరీరములు దాల్చి దానిద్వారా సుఖ దుఃఖములు గతములో చేసి పుణ్యపాపముల వల్ల ననుభవించుచు శరీరము వదలుట జీవిత ప్రమాణమందురు. ఆ ప్రమాణము మనుష్యలోకములో నూరు సంవత్సరములు గొప్పకాలము. మనుష్య మానమునకు నూరు రెట్లు అనగా నూరేండ్లు దేవతలకు దినమగును.

దేవతలకు నూరేండ్లు బ్రహ్మకు నొక దినము. బ్రహ్మకు నూరేండ్లు శ్రీహరి కొక దినము. ఇట్లు గుణించగా యా నూరేండ్లకు ప్రళయము

వచ్చును. ప్రళయ మనగా సమస్తము జలమయమైపోవుటనబడును. దాని కాలమైన పిదప మరల సృష్టి ప్రారంభమగును.

గ్రహములు - జ్యోతిర్గణములు

ఇది సృష్టిక్రమము. ఇందులోనే కాలమును భాగములు శాస్త్రవేత్తలు విడదీసిరి. ఆ కాలమును యెట్లు విడదీసిరనగా సంవత్సరము, అయనము, ఋతువు, మాసము, పక్షము, వారము, దినము, పగలు, రాత్రి, జాము, ఘడియలు, విఘడియలు, లిప్తలుయని విభాగించిరి. అరువది లిప్తలు విఘడియ, అరువది విఘడియలు ఘడియ, ముప్పది ఘడియలు పగలు, ముప్పది ఘడియలు రాత్రి మొత్తము అరువది ఘడియలు దినముగా నెన్నిరి. అట్టి రోజులు యేడు వారమగును. రెండు వారములు పక్షము. నాలుగు వారములు మాసము. రెండు మాసములు ఋతువు. మూడు ఋతువు లొక ఆయనము. రెండు ఆయనములు సంవత్సరము. అట్టి సంవత్సము లెన్ని యనుభవించిన యన్నియేండ్లు జీవించినట్లు చెప్పబడుచున్నది.

అయితే యిన్ని విభాగములున్న కాలమును యెట్లు నిర్ణయింప వలయును. దాని ప్రమాణము యెట్లు తెలియును? యనునది యొక ప్రశ్న. దానికి సమాధానముగా జ్యోతిశాస్త్ర మను యొక శాస్త్రమును నేర్చినవారికి వివరములు తెలియును. జ్యోతులనగా వెలుగు. ఆ వెల్గు లెక్కయుండు ననగా మనకు మీద నున్న ఆకాశములో మినుకు మినుకు మనుచుగాని కాంతులు జిమ్ముచుగాని గన్పించుచుండును. రాత్రివేళ నక్షత్రములు గ్రహములు కన్పించుచుండును, అవి యెప్పుడూ కదలుచుండును. ఆ నక్షత్రము

లతోపాటు రాశులుండును. ఆ రాశులు యీ నక్షత్రములు గ్రహములు ఇవి యన్నియు జ్యోతిర్మండలములని చెప్పుచు పిలుతురు.

ఈ జ్యోతులనుబట్టి కాలమును నిర్ణయించి యున్నారు. వాటి చలనములతో కాల విభాగము మనకు తెలియపరచబడినది. ఆ కాల విభాగము యెట్లు యేర్పడినదో తెలియవలయును. దానిని మనమిట్లు గ్రహించవలయును.

మనకు కాల విభాగమునకు నాధారము ముఖ్యముగా సూర్య డనబడు మహాగ్రహము తేజోవంతమయినది. గగనముమీద ప్రత్యక్ష మగుచున్నది. ఆ సూర్యుని గమనముతో కాలస్వరూపము నిర్ణయింపబడినది. సూర్యోదయమాది సూర్యాస్తమయము వరకున్న కాలము పగటికాల మనియు. సూర్యుడు కనుపించని కాలము రాత్రి కాలమనియు రెండును కలిపిన యొక దినమగుచున్నదని చెప్పబడుచున్నది. ఇది కాలము యొక్క విభాగము. అటువంటి దినములు యేడు వారమగును. తరువాత పక్షములు, మాసములు. ఋతువులు. ఆయనములు, సంవత్సరములు జరుగుచున్నవి. ఇవి కాలప్రమాణంగా నిర్ణయింపబడినది. ఈ కాలము నిట్లుండగా యిందులో విభాగములకు గ్రహములు నక్షత్రములు తోడుపడుచున్నవి. వాటి వివరము రాశుల ననుసరించి చెప్పబడుచున్నది.

ద్వాదశ రాసులు. మేషాదిగాను. అశ్విని మొదలు రేవతి చివరవరకు నక్షత్రములు. గ్రహములలో ముఖ్యమయినవి తొమ్మిదిన్నీ యీ కాల విధానము నిర్ణయించుకొనుటకు వీలుగా నమర్చబడి యున్నది. అట్లు సంవత్సరములైన తరువాత నరువది ప్రమాణముతో మరల తిరుగుచుండును. ఇప్పుడు సూర్యగమనముతో తొమ్మిది గ్రహములు నడుచుచుండును. యీ గ్రహముల సంచారము మేషాది పండ్రెండు రాశులలో సాగుచుండును.

అట్లు రాశినుండి రాశికి సూర్యుడు నెలకొకసారి మారుచుండును. సూర్యుడు రాశి చలనము మాసము కాలము పట్టును.

చంద్రుడు సూర్యుని చుట్టు యొకసారి తిరుగుట కొక రోజగును. పండ్రెండు రాశులలో పండ్రెండు నెలలు తిరుగుటకు సంవత్సరమగును. ఆరు మాసములకు నయనమగును. అవి యుత్తరాయణము, దక్షిణాయనము యనబడుచున్నవి. అయనమునకు మూడు ఋతువులు వచ్చును.

ఋతువునకు రెండు మాసములుగద! ప్రారంభము మేషాదిగా చైత్రం మొదలు మాసములు చెప్పబడుచున్నవి. చైత్ర వైశాఖములు వసంత ఋతువు. జ్యేష్ఠాషాఢములు గ్రీష్మ ఋతువు. శ్రావణ, భాద్రపదములు వర్షఋతువు. ఆశ్వీయుజ, కార్తీకములు శరదృతువు. మార్గశిర, పుష్య మాసములు హేమంత ఋతువు మాఘ, పాల్గుణములు శిశిర ఋతువుగా చెప్పబడినది. యీ ఋతువులుకూడా మాసక్రమమున వచ్చును. ప్రతి దినము చంద్రుడు నక్షత్రములలో తిరుగును. పంచాంగములో నక్షత్రము నెరిగిన యానాటి నక్షత్రములో చంద్రుడున్నాడని తెలియవలయును. నక్షత్ర ములబట్టి రాశులు నిర్ణయించెదరు. ఆ రాశులలో నక్షత్రము లిట్లుండును. మేషరాశి అశ్వినీ, భరణి, కృత్తిక మొదటి పాదముతో సరివడును. కృత్తిక మూడు పాదములు రోహిణి, మృగశిర రెండుపాదములు జరిగిన వృషభము నడచును.

మృగశిర చివర రెండు పాదములు ఆర్ద్ర, పునర్వసు మూడు పాద ములు కలిసిన మిధునరాశి యగును. పునర్వసు నార్గవపాదము. పుష్యమి, ఆశ్లేష నాలుగు పాదములు కర్కాటకమగును. మఘ, పుబ్బ, ఉత్తర మొదటి

పాదముతో సింహమగును. ఉత్తర మూడు పాదములు హస్త, చిత్త రెండు పాదములు కన్య యగును. చిత్త రెండు పాదము. స్వాతి, విశాఖ మూడు పాదములు తులారాశి యగును. విశాఖ నాల్గవ పాదము అనూరాధ, జ్యేష్ఠ నాల్గు పాదములు. వృశ్చిక మగును. మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ పాదముతో ధనుస్సు యగును. ఉత్తరాషాఢ మూడు పాదములు శ్రవణము. ధనిష్ఠ రెండు పాదములతో మకరరాశి యగును. ధనిష్ఠా రెండుపాదములు శతభిషం. పూర్వాభాద్ర మూడు పాదములతో కుంభరాశియగును.

పూర్వాభాద్ర నాలుగువ పాదము ఉత్తరాభాద్ర, రేవతి నాలుగు పాద ములు కలసి మీనరాశి యగును. ఇట్లు రాశులు. నక్షత్రములు. గ్రహములు నిర్ణయించి కాలస్వరూపమును తేల్చిరి. మొత్తము కాలమంతయు పరమేశ్వ రుని రూపముగా పెద్దలు చెప్పుదురు.

నవగ్రహములు - వాటి బలము

ఇదివరలో చెప్పబడిన రాశులలో సంచారములు చేయు గ్రహముల బలముతో జీవులకు జన్మ, యోగము, అవయోగము. రోగము. ధనము, కలహములు. స్నేహములు, వివాహములు, సంతానములు, భూ.ధన, కనక మాది యోగములు వాటి వాటి కాలములో నా యా రాశులలో ప్రవేశించినది మొదలు జీవుల. శరీరములమీద ప్రతిఫలించుచుండును. అయితే అందరకూ నొకే రీతిగా ప్రతిఫలించునా? యన్న ప్రశ్న రావచ్చును. దానికి సమా

దానము యిట్లు చెప్పవలెను. జీవి జన్మించిన సమయములో యేరాశిలో యే గ్రహము యెన్నవ భాగాలలో నున్నదో తెలుసుకొనవలయును. ఆ భాగాల ననుసరించి యా నాటి నక్షత్రమునుబట్టియే గ్రహము దశ యెప్పటినుండి ప్రారంభమో ఎప్పటివర కుండునో యా లెక్కల ననుసరించి యాగ్రహము యున్నకాల మా గ్రహదశయని చెప్పుదురు.

తొమ్మిది గ్రహములకు నొక్కొక్క గ్రహమునకు యిన్ని సంవత్సరములు కాలమని చెప్పబడినది. తొమ్మిది గ్రహములకు వెరసి కాలము యిట్లుండును. రవికి ఆరు, చంద్రునకు పది. కుజున కేడు. రాహువునకు పదునెన్మిది. గురునకు పదహారు, శనికి పందొమ్మిది. బుధునకు పదిహేడు. కేతువున కేడు, శుక్రున కిరువది సంవత్సరము ప్రమాణమని నిర్ణయించిరి. ఆ కాలములో పుట్టుక పూర్వ మెంత దశాకాలము జరిగినది? ఇంక యెంత కాలము పుట్టిన తరువాత యుండునో ఎరిగి యా దశ సంబంధ ఫలితములు చెప్పుదురు. ఆ దశాకాలముకూడ విభాగములుగానే యుండును.

దశాకాలము, అంతర్దశాకాలము. తిదశాకాలము. సూక్ష్మదశాకాలము. ప్రాణ దశాకాలముగా విభాగించబడినది. వాటి ననుసరించి యా విభాగములలో యే దశలో యే యంతర్దశయో గుర్తించి ఫలితములు యితర గ్రహముల ననుసరించి చెప్పుదురు. ఇది యంతయు జ్యోతి శాస్త్ర మందురు.

ఈ తొమ్మిది గ్రహములు. పంద్రెండు రాశులు. ఇరువదేడు నక్షత్రములు. దినములు యివి యన్నియు దేవ దేవుని దివ్య తేజో స్వరూపములు ఇట్లు నవగ్రహముల బలము ననుసరించి జీవుల యోగా యోగములు నిర్ణయింపబడినవి. అవియే పరమేశ్వరుని స్వరూపము. అందుచే యీ నవ

గ్రహములలో నొక్కతినిగాని తొమ్మండుగురునుగాని యారాధించిన వారికి యీశ్వర తేజము నారాధించిన ఫలితము చెందగలదని చెప్పుదురు. పెద్దల వలన తొమ్మిది గ్రహములలో నా సమయము నందున్నదే గ్రహమో ఎట్టి బలమున్నదో, యే బలము తగ్గినదో దేనివలన యా బలముతగ్గి శరీరము మీద బాధలు, తగవులు, రోగములు, వివాదములు, దెబ్బలు తగులుట, జీవులు దూరముగా విరోధంతో విడిపోవుట మొదలగు వాటిని గ్రహించి చూడవలయును.

ఈ గ్రహముల విషయముగా చూచుటకు పంచాంగము ననుసరించి జనన కాలము గుర్తించి దానినిబట్టి చక్రము వేసి యా గ్రహములున్న స్థానములు వాటితో సంబంధం వున్న గ్రహాంలు, యా దశాగ్రహముండు కాలము వాటి దోషములు యివిఎల్ల గ్రహించి వాటికి తగిన శాంతి, జపము, దానం, ధర్మం, భూత తృప్తిగావించవలెను. ఇటువంటి విషయాలలో యీ నవగ్రహాలలో ఎవ రెవరు ఎవరి కుపకారాలు చేసిరో, ఎవ రే సమయంలో నెవరి నారాధించి యే ఫలితాలు పొందిరో వాటి విషయాలతో "నవగ్రహాలు-వాటి పూజాబలము" మన మెరుగవలసి యున్నది.

ఏ గ్రహం యేమి చేయగలదో, యా గ్రహం ఉన్న స్థానం చెడ్డదైన యెట్లు మంచి యా గ్రహమువలన పొందనగునో యవి యన్నియు తెలిసికొని దోషములు తగ్గించుకొని జీవితములు సుఖప్రదములుగా గావించుకొందురు.

నవగ్రహములు ప్రభావం నిజంగా నీశ్వర ప్రభావ మగునని తెలియవలయును ప్రపంచ మందలి జీవుల జన్మసమయము ననుసరించి లగ్నము నిర్ణయించి యాసమయంలోనే గ్రహములెక్కడ నున్నవో వాటికి

కల సంబంధం లెట్లున్నవో యేదశయందు యేబలముగాని, బలహీనం గాని యున్నదో పరిశీలించ వలయును. దానిని బట్టి దశలు కట్టవలెను. ఆదశలలో యేగ్రహముయెట్టి విధంగా నుపయోగించునో తెలిసి కొనవలయును. ఏ సమయములందు యేగ్రహము బాగుచేయకున్న యెట్లా గ్రహములను బాగు చేయునట్లు చేయవలయునో వాటి పూజా విధానములు గ్రహించ వలయును. వాటిని శాస్త్రీయంగా పూజించినచో వాటి దోషములు తగ్గి శుభములు చేకూర్చును. నవగ్రహములు యీశ్వర తేజముతో సంబంధించినదే గదా!

జ్యోతిర్మండల మనదగు నక్షత్ర, గ్రహ, రాశులు సమస్తం తేజస్సుతో గగనములో ప్రకాశించుచున్నవి. ఇవి యన్నియు, సప్త ఋషి మండలము చుట్టు తిరుగుచు ధ్రువ నక్షత్ర ముత్తరదిశలో నున్న దానికి ప్రదక్షిణము గావించుచుండును. ఈ రాశులకు ప్రత్యేకమగు నాకారములున్నవి. ఆయాకారము లాకాశములోనున్న సమయములో గ్రహించి చూడవలెను. నక్షత్రముల ప్రోగులు యొక స్వరూపముగా నున్న యా సంకేతముల ననుసరించి పండితులు గ్రహింతురు. దానిని బట్టి ప్రొద్దుకట్టుటకు రాత్రులందు శిరోగత నక్షత్రము ననుసరించి యింత ప్రొద్దు జరిగినది. ఇన్ని ఘడియల రాత్రియైనదని సమయము చెప్పగలరు.

ఇట్లు కాలమును విభాగములుగా చేసి దానిని బట్టి జీవయాత్ర కాలం, దశలు, యోగాత యోగంలు లాభంలు మారకంలు ఇవియన్నియు గ్రహింతురు మనము యేగ్రహము యెట్టి గుణము గలదో యేమి చేయ గలదో, యెవరు యెట్లు పూజించి యేఫలితములు పొందిరో తెలుసు కొందము.

న వ గ్ర హ ము లు

ప్రధాన గ్రహము సూర్యగ్రహము

గ్రహములన్నిటికి రాజు సూర్యుడు. ఈ సూర్యుడు సింహ లగ్నమునకధిపతిగా నిర్ణయించిరి. సూర్యబలము పెద్దలు నిర్ణయించినట్లుగా పరాక్రమము రాజకీయ సంబంధమగు కార్యములు చక్కబెట్టుట, మంత్రాంగము నడుపుట సంఘ నాయకత్వము వహించుట, పనులు చురుకుగా చేయించుట, పౌరుషము యివి యన్నియు గల్గించు శక్తివంతుడు. యిదిగాక శాస్త్ర జ్ఞానము, తర్క విషయములు సమస్తము గల్పించువాడగును. అదియట్లుండ సూర్యుడు దశాకాలములో మంచిగా నుండకున్న రాజకీయమగు చిక్కులు, కలహములు, శత్రుబాధలు, ఋణబాధలు, యన్నియు వ్యతిరేకములుగా నుండి ప్రమాదములు గల్పించును. సర్వదేహులకు సూర్యబలము ప్రధానమే సూర్యుడు సర్వకార్యములు తీర్చువాడు. సూర్యని గ్రహముగా గాకుండా యీశ్వరరూపముతో తేజోమూర్తిగా ప్రత్యక్షము గన్పించు తేజో మండలము.

సూర్యునిలో శ్రీహరి దివ్య కళ ప్రకాశించుచున్నది. లోకమునకంతయు నేత్రమువంటివాడు. సూర్యుడు సమస్త జీవులకు ప్రాణాధారము. సూర్యరశ్మిచే నోషధులు పెరుగును. మేఘములు గల్గును. సూర్యకిరణముల వేడిచే నీరావిరి రూపముగా మారి మేఘములుగా మారి చల్లని చోట్లలో వర్షించును. సూర్యగ్రహమును దేవునివలే నారాధించువారు పెక్కుమంది పెక్కు రాజ్యములలోనున్నారు. సూర్యోపాసనముతో దరిద్రముపోవును. కుష్టు మొదలగు శరీరరోగములు తగ్గును బలము, దీర్ఘాయుర్దాయము వచ్చును.

సూర్యమండలములో వేద పురుషుడున్నాడని యువాలఖిల్యాది మహామునులు వేదము పఠించుచు సూర్యరథము ముందు సాగుచుందురనియు, దైవము ప్రత్యక్షముగా చూడదలచిన సూర్యుని మించిన తేజము లేదందురు.

సూర్యగ్రహ పూజా ఫలము

సూర్యగ్రహము నారాధించినవారు యిహపర సుఖములందెదరని పురాణ ప్రసిద్ధము. భాగవతములో పాండవులరణ్య వాసమునకుపోయిరని చెప్పబడినది. ఆ విషయము యిట్లు వర్ణింపబడిది? పాండవులు, కౌరవులు దాయాదులు అనగా అన్నదమ్ముల బిడ్డలు. పాండవులను చూచి కౌరవులు సహించలేకపోయిరి. పాండవులు దేవతాంశలతో జన్మించిరి. యముడు, వాయువు, యింద్రుడు, అశ్వినీ దేవతలు వీరి యుత్పత్తికి యధిదేవతలు వారు బలవంతులై యుండగా వారిని సంహరించ వలయునని కౌరవులు నిత్యమాలోచించుచుండువారు. పాండవులకు విషము పెట్టించిరి. నీటిలో ద్రోయించిరి. నానా విధములగురీతుల సంహరింపదలచిరి గాని ప్రయోజనములేకపోయినది. పాండవులను తరిమివేయవలెనని కౌరవులు నానా విధములగు యత్నములు గావించుచుండిరి.

యిది యిట్లుండగా మయుడను శిల్పి యొక సభాభవనము మాయా మందిరముగా గల్పించి ధర్మరాజునకు బహుమతిగా నిచ్చెను. ధర్మరాజును రాజసూయయాగము గావించ నారదుడు ప్రోత్సాహించెను. తన తమ్ములను నలుదిసలు పంపి రాజులచే కప్పములుగొని యాగము ప్రారంభించెను. ఆ యాగమునకు కౌరవులను గూడ బిలిచెను. దుర్యోధనుడు తన తమ్ముళ్ళతో కర్ణ, శకునులతో పరివారముతో బయలుదేరి వచ్చెను మయసభ చూచుటకు

బయలుదేరెను. మాయ శిల్ప విశారదుడు మయుడు శత్రువులకు పరాభవవ జరుగునట్లు వారు శత్రువులని గ్రహించునట్లు నీరున్న చోటలేనట్లు లేనిచో యున్నట్లు ద్వారములేనిచోట ద్వారమున్నట్లు ద్వారమున్న చోట లేనట్ల గన్పించును.

దుర్యోధనుడు నీరులేనిచోట నీరువున్నట్లు భావించి బట్టయెగ గట్టి కొని నడచెను. ద్వార బంధమున్నచోట లేనట్లుపోయి తనకుదెబ్బతగుల సిగ్గ పడి యుండగా పైనున్న ద్రౌపది చెలికత్తెలుతో చూచి నవ్వెను. అది చూ పరాభవమునకు ప్రతి పరాభవము చేయకక్షగట్టియుండెను.

రాజసూయమైన తరువాత యజ్ఞములో ముందు తాంబూలముయెవ కిమ్మని యందువో చెప్పమని భీష్మని శిశుపాలుడడిగెను. భీష్ముడు విని జ ధీశుడు శ్రీహరి. సర్వసమర్థుడగు నారాయణాంశము వారు శ్రీకృష్ణదేవు తగినవాడని నిర్ణయించి చెప్పెను. ఆతడట్లు చెప్పుటవిని చేది దేశపురా శిశుపాలుడు నానా విధములగు దుర్భాషలతో సభలో శ్రీకృష్ణుని నిందిం సాగెను. శిశుపాలుని తల్లి శ్రీకృష్ణునకు మేనత్త. ఆమె వాని చిన్నతనముల కోరినట్లు నూరుతప్పులు సహించుమన యట్లేనూరుతప్పులు సహించెను. నూ దాటిన తరువాత యిదిగో యీ తాంబూలము నీవేపుచ్చుకొనుమని తమ పాకు విసిరెను. అది సుదర్శన చక్రమై శిశుపాలుని శిరస్సుఖండించగా వా శరీరము నుండి వెల్లువచ్చి సభలోని వారందరు చూచుచుండగా శ్రీకృష్ణప మాత్మ దేహములో కలిసిపోయెను. శిశుపాలుడు తన స్నేహితుడు గను నాతని సంహరించిన తన వైరులకుహితుడు శ్రీకృష్ణునిగాదలచెను.

నేను వీరిని రాజ్యభ్రష్టులను చేసి రాజ్యమంతయునేనేయేలె దన దుర్యోధనుడులోన తలచుకొని తన్నుపరాభవించిన ద్రౌపదిని సభలో పరా

వింపదలచెను దానికి తగిన మార్గము నాలోచించుచుండెను దుష్టచతుష్టయముగా పేరందిన దుర్యోధన, దుశ్శాసన, కర్ణ, శకునులతో నాలోచించసాగెను. వారిలో మాయాజూదమాడుటలో ప్రవీణుడు దుర్యోధనుని మేనమామ శకుని మంచిసలహా దుర్యోధనునకు యిష్టము వచ్చినట్లు చెప్పెను. ఆ సలహాలో ముఖ్యవిషయము ధర్మరాజు రాజ్యము మోసముతో లాగుకొనుటయైయున్నది.

శకుని యాతని యుద్దేశము గ్రహించి ధర్మరాజు జూదమాడుట యందు యిష్టము గలవాడుగా నెరిగినవాడగుటచే శకుని ధర్మరాజును జూదమునకు పిలువమని ప్రోత్సహించెను. ధర్మరాజునకు జూదమాడ కబురు దుర్యోధనుడు చేసెను న్యాయమగు జూదమాడిన సంతసమనుకొని ధర్మరాజు సమ్మతించెను.

గతములో కౌరవ వంశమును నాశనముగావించుకోర్కెను తీర్చ మన్న తండ్రిమాటదలచుకొని శకుని దుర్యోధనుని ప్రోత్సహించెను. దుర్యోధనుడు తన మేనమామను ద్యూతములో జయమువచ్చునట్లు చేయమని ప్రార్థించెను. దాని కాతడు సమ్మతించెను. ధర్మరాజు జూద గృహములో ప్రవేశించెను. ఎదుట పక్షము వారు దుర్యోధనాదులు వానికెదురుగా గూర్చుండిరి. జూదమాడుటకు శకుని ముందునకు వచ్చి కూర్చుండెను. పందెము ప్రారంభమైనది. తాను పందెము నెగ్గుదునను కొన్న ధర్మరాజు క్రమముగా పాచికల మాయతో నోడిపోసాగెను. ఎన్ని పందెములు వేసినను తానొక్క పందెము నిర్ణయించలేదు. దీర్ఘముగా నాలోచించెను. చివర పందెము రాజ్యమొడ్డెను అదియు పోయెను. ధర్మరాజేమిచేయును? తనమాట నిలబెట్టుకొనును గాని మాట తప్పడుగదా!

రాజ్యము వదిలి కట్టుబట్టలతో పోవ యత్నించుచుండెను. యిది విదురుడు విని భీష్మాదులతో ధర్మ విషయముగా నిట్లనెను పందెము వేసినంత మాత్రములో రాజ్యములాగు కొందురా! ఏదియైన పణము పెట్టవచ్చును. ఇతర విధముగా నన్యాయమున రాజ్యములాగు కొందురా? యిది న్యాయము కాదు వారి రాజ్యము వారికిచ్చి గౌరవించుట తగును. అందులో వారు పరాయి వారా? రాజ్యార్హులు జ్ఞాతులు ఎంత దుష్టత్వమందులో నున్నది విచారింపుడన భీష్మాదులు ధృతరాష్ట్రునితో ఈవిషయము చెప్పియిట్లనిరి పాండవుల నగౌరవము పరచుటతప్పు.

వారు మీరు యొక కుదురులోనివారు. జూదము మిషతో యిట్లు మోసగించి ధర్మము తప్పని ధర్మరాజు నడవులకు పంపుట తగదని గట్టిగా చెప్పగా ధృతరాష్ట్రుడు కుమారునిబిలిచి మందలించి వారి రాజ్యము వారికిప్పించి దూరముగా వారి నుంచి వేసెను. దుర్యోధనాదులకు బాధతీరలేదు.

రెండవ జూదము - అరణ్యవాసము

పెద్దవారు పాండవ పక్షపాతముతోనున్నారు వారిరాజ్యము మనము యెట్లయినను సంపాదించి మయసభలో పొందినయగౌరవమునకు ప్రతిగావారికి ద్రౌపదికి పరాభవము చేయుట ముఖ్యమని వారూహించి దుర్బుద్ధితో పన్నాగములు పన్నుచుండిరి. మయసభలో పొందిన దానికిబదులు తీర్చ మరల శకునితో మంతనములు దుర్యోధనుడు మొదలుపెట్టెను. వారిద్దరు యిట్లాలోచించిరి. మనమాలోచించిన మార్గములో పెద్దలు తలదూర్చకుండా ముందుగా జాగ్రత్తపడవలయును ధర్మరాజు మాట తప్పడు. అందులకై వారితో ముందుగా షరతులు నిర్ణయించుకోవలయును. అవి యేవనగా జూదములో

కూర్చుండుటకు రమ్మనుట యొకటి సాంతమగుదాక లేకుండుటొకటి ఓడిన వస్తువులను తిరుగ గ్రహించకుండుటొకటి.

యివిగాక యెవరు జూదములో నోడుదురో వారు పండ్రెండేండ్లు వనవాసముగావించుట నొకయేకజ్ఞాత వాసము చేయుటయు జరుగవలయును. యిందులో యేది చెడినను మరలమొదటి నుండి వనవాసము, యజ్ఞాతవాసము గావించవలయును. దీనికంగీకరించిన జూదమాడమని షరతులువిధించి తీసి కొని రావలయునని నిశ్చయించుకొనిరి. ధర్మరాజును మరల జూదమునకు రమ్మనిరి. ఆతడు దాని యందు యిష్టముచే సమ్మతించెను. వారు యిది వరులో సిద్ధపరచుకొన్న షరతులు వివరించిరి. దాని కాతడు సమ్మతించెను.

జూదము మొదలైనది అది మాయా జూదముగద! ధర్మరాజు పం దెములొడ్డి యోడి పోవుచుండెను. రాజ్యము, తమ్ములు, భార్య, తాను చివరకు జూదములో నోడిపోయెను ద్రౌపదిని పరాభవింపదలచిరి. వారు కౌరవసభలో నానా విధముల పరాభవములందిరి. పెద్దలు మారుమాటాడలేకపోయిరి.

అప్పుడు పాండవులు కట్టుబట్టలతో రాజ్యమువదలి ద్రౌపదీదేవి వెంటరాగానరణ్యములకు ప్రయాణమైపోవుచుండిరి. ధర్మదేవతాంశలో జన్మిం చినధర్మరాజును చూచి దుర్యోధనాదుల మోసము తలంచిప్రజలందరు బాధపడ సాగిరి. ధర్మరాజుతో పదివేలమంది బ్రాహ్మణులుహితులు ప్రయాణమై వెంట బడిరి. వారిని చూచి ధర్మరాజిట్లనెను. మహాత్ములార! రాజ్యమువదలి యరణ్య వాసమునకుపోవుచున్న నన్ను మీరు వెంబడించిన కష్టజీవితములు గడుపవల యును సుఖముగా నుండు వారు మాతో యీ యాతనలు పడుచు కందమూలా దులు తినుచు తిరుగు ఖర్మ మేందులకు? వెనుకకు మరలుడని బ్రతిమాలెను. వారు విని తిరిగి యిట్లు సమాధానము చెప్పిరి.

ధర్మరాజా! మేము ధర్మమూర్తి నాశ్రయించుకొని జీవింతుము. ఈ యధర్మ రాజ్యములోనుండజాలము. ధర్మహీన ప్రదేశములలో సుఖములనుభవించుట కంటె ధర్మమున్నచోట కందమూలములు తినుచు బ్రతుకుట యుత్తమమని మా యభిప్రాయము. మేముమిమ్ము వదలము. మమ్మాటంక పరుపకుమని వారు సమాధానమిచ్చిరి. ఆతడువారినేమనగలడు! సరియే యన్నాడు వారిందరతో తమ్ములతో, భార్యతో ధర్మరాజు వనవాసమునకు ప్రవేశించెను. అతనిలోని బాధయెవరు గ్రహించగలరు? వీరందరు కడుపార భుజింపక వనవాస కష్టములనుభవించుట సమ్మతముగాలేదు. ఈ మహారణ్యములో నింతమందికి భుక్తియెట్లు జరుగును? దానికి విధానమున్నదా? యని యోచించుచుండెను.

ధర్మరాజు తమ్ములతో, భార్యతో, మహాజనులతో నరణ్యవాసమునకు వచ్చినాడు. చూచినత్తమని మహామునులాయనను చూచుటకువచ్చుచుండిరి. అట్లువచ్చెడి వారితో తనలోని కోరిక చెప్పగానెవరు తగు సమాధానము చెప్పలేదు. చేయునది లేక యోచించుచుండెను.

ధర్మమూర్తులగు వారు వనవాసములో నున్నారని వచ్చిన మునీంద్రుల ద్వారా ధౌమ్యులవారు పాండవుల విషయము విన్నాడు వారికి ధర్మదేవత తోడుగా నున్నాడు. పాండవులను దర్శించుటనగా ధర్మదేవతను దర్శించుటగా తలపోయుచుండు సాధువులు గుంపులుగా జేరియున్న సమయములో ధౌమ్య మహాముని వచ్చి ధర్మరాజులను చూచి పెక్కు విధముల పొగడెను. ధర్మరాజు వచ్చిన ధౌమ్య మహామునీంద్రుని గౌరవించి యిట్లనెను మునీంద్రా! మీవంటి వారి దర్శనము పాపములు పోగొట్టును. మిమ్ము వదలబుద్ధి పుట్టదు. తమవంటి వారితో గోష్ఠిమిగుల నుత్సాహము గల్పిం

చును. నా యందనుగ్రహముంచి నాతో మీరుండ గోరెదననెను. అది విని సంతోషించి యా మునీంద్రుడిట్లనెను.

ధర్మరాజా! నేను ధర్మదేవతను పూజించుటకు ధర్మదేవతతో కాలము జరుపుటకు. ధర్మదేవతకు పురోహితునిగా నుండుటకే వచ్చినాను నేటినుండి నీకు పురోహితుడనగుదును. నీకు వలయు విషయములు నన్నడుగుము. నీకున్న సందియములు తీర్చెదను. ధర్మ విషయములనుపదేశించెదని వాగ్దానము చేసెను. ఆతడది విని పరమానందమంది! మీరు నా శ్రేయస్సు కోరినవారు. మిమ్ము పూజించుట కన్న నాకేమి కావలయును? మీవంటి ఘనులతో జరుగుతున్న కాలము పవిత్రమైనదగును. నాకులోన గల్గుచున్న ధర్మసందేహములు మీ ముఖతః విని తృప్తిపడెదను. రాజగర్వము నరకమునకు దారి తీయును. మహనీయుల సాంగత్యము యిహపరసుఖములు గల్పించును.

మిమ్మారాధించుచుందును. నా జీవితము ధర్మబద్ధముగా నుండునట్లు సలహాల నీయ ప్రార్థించును రాజ్యమేలుటకన్న మహనీయుల సహవాసముతో ప్రశాంతమగు వనవాసము యెంత సుఖదాయకమైనదో నాకు యిప్పుడిప్పుడే తెలియుచున్నది. ఇది నా యదృష్టముగా భావించెదనని యిట్లనెను.

ధర్మరాజు-సూర్యోపాసనము

మహనీయా! ధౌమ్య మునీంద్రా! నేను దాయాదులతో జూదమునందు రాజ్యము సమస్తము, సోదర, భార్యాదులతో నోడిపోయినాను. వారికిచ్చి వాగ్దానము ప్రకారము నేను యీ యరణ్యవాసమునకు వచ్చినాను. మీ

వంటి మహామునీంద్రుల సేవలలో మునుగుచు సంతోషించుచున్నాను. నేనువలదన్నను నాతోపదివేలమంది బ్రాహ్మణ్యము వెంటబడినది. వారిని వల దని యెంతయో బ్రతిమాలి చెప్పినను వినక యీ యరణ్యములలో కంద ఫలాదులతో పొట్టనింపుకొనుచున్నారు. వారికి కడుపునిండా భోజనము చిక్కుటలేదు. నేను కట్టుబట్టలతో వచ్చినానుగాని ధనద్రవ్యములు నా వెంట గానిరాలేదు. వారికి భోజన సదుపాయము గురించి చాల విచారించుచున్నాను. బ్రాహ్మణులు యీశ్వ రాంశగలవారు. వారిని తృప్తిపరచిన సమస్తము చక్కబడును. నాకు వారిని గురించి పుట్టిన యీ వేదన యెట్లు తగ్గును? తమరు నా హితము గోరి తగినరీతిగా సలహా చెప్పెదరని విశ్వసించుచున్నా నని దీనముగా ప్రార్థించెను.

ధౌమ్యులువారు విని ధర్మరాజా! యీపాటి దానికే యింత విచా రమా? నీ విచారము పోగొట్టు మార్గమున్నది. దానిని నీవు దీక్షతో సాగించిన చక్కబడును. నీవాంఛితములు తీరును. సందేహించవలదు. మనకు మంచి కావలయునన్న, ధర్మమార్గములో నిలువవలెనన్న యిహ పరములలో ముఖ్యమార్గము వేదమార్గము.

వేదము ప్రమాణముగా నంగీకరించువారు దానిని వదలరు. నీ వంటి ధర్మ విదులు నడువ దగినది. దానిని వివరించెదను. వేదపురుషుడు ధర్మ మూర్తి. ఆ ధర్మమూర్తియే యాదిత్యుడు. ఆదిత్యునిముందు వాలఖిల్యాది మహామునులు వేదగానము చేయుచు నడచుచుందురుగదా! అట్టి మహాబల సంపన్నుడు సూర్యుడు.

సూర్యునివలన సృష్టినిలబడు చున్నది. సూర్యుని వలననే యోష ధులు పెరుచున్నవి. సూర్యునివలననే కాలచక్రము తిరుగుచున్నది.

సూర్యునిచుట్టు గ్రహములు తిరుగును. సూర్యుడే జీవులకు జీవనదాత సూర్యుని గగనమండలములో గ్రహముగా భావించక సకలకార్యములు తీర్చు దేవతామూర్తిగా భావించుము. నీవు నేను చెప్పిన ప్రకారము సూర్యోపాసనము గావించుము. నీ యిష్టకార్యములు తీరగలవు అందుచే నీవు వేద మంత్రములలో నున్న సారమును. యితరోపాసనా నమస్కారములు విధి తప్పకుండా తీర్చుము. ఆ సూర్యదేవతకు నామములతో నర్ఘ్యములీయ వలయును. అట్లుచేసితివేని యా హిరణ్మయమండలములో నున్న యధిదేవత నీకు ప్రత్యక్షమగును నీవాంఛితములు తీర్చును. అతడన్నదాత. జీవులకు బ్రతుకుటకు మూలాధారము గావున నే చెప్పినట్లు చేయమని యా సూర్య మంత్రములను ధర్మరాజునకుపదేశించెను.

ఆ ధర్మదేవత ధౌమ్యుని వలన మహామంత్రమును పొందెను. తరువాత తమ యాశ్రమతీరము నందున్న యొకయేటిగడ్డలోస్నానమాచరించెను. నిత్యకృత్యములు తీర్చుకొని సూర్యోపాసము గావించ సాగెను. ఇట్లాతడు కొంతకాలము నియమముతో కఠినముగా నుండి సూర్యదేవునారాధించుచుండెను ఇట్లు దీక్షతో నాతడు పూజించి జపించుటలో నెక్కువబలము చేకూరినది.

ఆ బల ప్రభావముతో ధర్మరాజు మీద సూర్యునకు దయగల్గినది. అతనికి ప్రసన్నుడై వాంఛితముతీర్చనిశ్చయించెను. దీక్షబట్టి యోగము గ్రహించి గురువుగానున్న ధర్మరాజు ననుగ్రహించదలచిన సూర్య భగవానుడు. భక్తుని కోరిక నెరవేర్చుటలో సందేహించలేదు. అతడు ధర్మమూర్తి. వాని ధర్మమున కానందమంది సూర్యనారాయణుడు. తన తేజము తగ్గించుకొని యాతడు దర్శించ దగినరీతిగా రూపము ధరించెను.

ధర్మరాజు చూచుచుండగా సూర్యమండలము నుండి శంఖచక్రములతో పీతాంబరములతో, వనమాలికలతో, నూతనాలంకారములతో మెరపు మెరపినట్లు దిగివచ్చి ధర్మరాజు ముందు నిలచెను ధర్మరాజు దివ్యకాంతులతో నున్న దివ్య పురుషునకు సాష్టాంగపడినుతులొనరించెను ఆతడు సంతోషించి "ధర్మరాజా! నేను సూర్యమండలాధిష్టాన దేవతను. నన్ను భక్తితో నీ వారాధించిన క్రమమున కానందపడితిని. నీవే కోరికతో నన్నుపాసించి నావో చెప్పుము నీ కోర్కె తీర్చుదననెను. ఆ మాటలు విని సంతోషముపట్టలేక నానంద బాష్పము లాయన పాదములపై బడునట్లు శిరస్సువంచి ప్రణామము చేసియిట్లనెను. దేవా! నేను దాయాదులతో జూదమాడి రాజ్యము పోగొట్టుకొన్నాను. నాతో నాతమ్ములు భార్య వచ్చినారు. వారట్లు వచ్చుటయేకాక పదివేలమంది బ్రాహ్మణ్యము, ధర్మదేవతవు నిన్ను వదలమని కందమూలాదులు తినుచు నానా కష్టములు పడుచున్నారు. వారికి శ్రమలేకుండా భోజనాది సదుపాయములు చేయ నిన్నారాధించినాను. నీవు నా యందు దయయుంచి తగు సదుపాయము చూపుమని వేడుకొన్నాడు.

సూర్యుడు ప్రసన్నుడై తన చేతిలోనికి సువర్ణపాత్రను తెప్పించి పట్టుకొని యిట్లనెను. ధర్మరాజా! యీ పాత్రను నీకిచ్చుచున్నాను. యిది యుదయమంది యెన్ని వేలమందికైన వండి పెట్ట పనిలేకుండా భోజనములందించును. ప్రతిదినము భోజనానంతరము కడిగి యొకచోట వ్రేలాడదీయుము. కడిగిన తరువాత మరల నా రోజులో భోజనమందీయదు. యిది తెలిసికొని జాగ్రత్తగా వాడుకొనుమని యిచ్చి మాయమయ్యెను. దానిని పట్టుకొనిపోయి ప్రతిదినము శ్రమ పని లేకుండా భోజనాదులందించుచుండెను.

ఇది సూర్యగ్రహము నారాధించిన వారికి కల్గు ఫలితముగా తెలియదగును. సూర్యుడు జాతకము బలీయుడుగా లేనప్పుడు సూర్యోపాసనతో సమస్తము చక్కబడియోగించును.

యిది నవగ్రహములలో సూర్యగ్రహ పూజామహిమ–

నవగ్రహ పూజా మహిమ

2 చంద్రగ్రహము

యిదివరలో వివరించినట్లు కాలమును తెలియుటకుపయుక్తమగు నవగ్రహములలో చంద్రుడు రెండవవాడు. చంద్రుడు కర్కాటకరాశికధిపతి ఆతడు మంచి స్థానములలో నున్న యోగము చేయును, అనగా తనలగ్నము నుండి రెండవ యింటి యందు నాల్గవ యింటి యందు, అయిదవ యింటి యందు యేడవ యింటియందు, తొమ్మిదవ యింటి యందు, పదియవ యింటి యందు, పదకొండువ యింటి యందున్న మేలు చేయును. ఈతడు శుభ గ్రహము. ఈతనితో మంచి గ్రహములు కలసినను యీతనినవి చూచినను వాటిని మంచి చోటు నుండి యీతడు చూచినను జాతకు నకు మేలు చేయును. ఆతడున్న స్థానములనుసరించి బలము చూపును. చంద్రుని వలన తల్లిబలము, గృహబలము, విద్యాబలము, కళత్రబలము, భాగ్యబలము, కర్మస్థానబలము లాభములు గల్గును.

ఈతడు వ్యతిరేకముగానున్నచో జాతకమునకు బాధలు గల్గును. ఎవరు చంద్రుడున్న స్థానమున కనుకూలముగానుందురో, యా చంద్రుని కనుకూలగ్రహములు చూచునో వారికి సర్వసుఖములు లభించును. ఆ చంద్ర

గ్రహమనుకూలముగాలేని వారలకు పెక్కు విధములగు పాట్లు జీవితములో పడుచుందురు. చంద్రగ్రహములో నధిష్టానదేవత యుండును. ఆ దేవతనారాధించిన వారికి సకల శుభములు గల్గును. ప్రతి గ్రహమునకు వారి వారి దేవతలను పూజించిన కష్టములు తొలగి సుఖములు వచ్చును.

చంద్రగ్రహమండలములో నధిష్టానదేవత గౌరీదేవి. చంద్రుడనుకూలముగాలేని సమయము చంద్రుని పూజించవలయును. చంద్రుని పూజించుటన్న చంద్రయాంత్రమును శాస్త్రీయముగానుంచి ప్రతిదిన మర్చించి చంద్ర మంత్రము జపింపవలయును.

చంద్రగ్రహ పూజామహిమ

పూర్వము సుకేతుడను రాజు గలడు ఆయనకు సుమతియను భార్యగలదు. వారిద్దరన్యోన్యముగా సంచరించుచు చిరకాలము కాపురము చేసిరి. వారి రాజ్యమంతయు సుభిక్షముగా నుండెను. ఎందరెందరో వారి యన్యోన్యమునకు సుకేతుని రాజ్యపాలనమున కానందపడుచుండిరి. అతడు దైవపూజలు, దానధర్మములు, త్యాగములు చేయుచు ప్రజల నందరను కన్నబిడ్డల వలె చూచుచుండెను. సుకేతుని రాజ్యపాలనములో యే బాధలు లేవు. జనులందరు సంతోషముతో సుఖముగా కాలము జరుపుచుండిరి. వీరికి చిరకాలము వరకు సంతానము గల్గలేదు, చాలాకాలము సంతానములేని బాధతో వారు సతమతమగుచుండిరి. పెద్దలను పిలపించి వారితో సమాలోచనము చేయసాగెను. నాకు సంతానము లేకున్నజీవితము వ్యర్ధముగద! అందులకై నాకు సంతానము గల్గుమార్గము శలవిండని ప్రార్థించెను.

రాజు ప్రార్థనమాలకించి వారు సమయమును గుర్తించి లెక్కలు గట్టినారు. ఆ రాజునకు జాతకములో లోపములు గ్రహించినారు ఆ రాజును చూచి రాజా! నీకు గ్రహదోషమున్నది. దానిని తీర్చినచో సంతానము గల్గును. ఆ దోషశాంతికి హోమములు చేయువలయును. సంతాన స్థానములో నొక పెద్దదోషమున్నది. దానిని తగ్గించుకొనుమనివారు ప్రోత్సహించిరి. ఆ రాజువారి ప్రోత్సాహముతో హోమములు చేయుటకు సర్వప్రయత్నములు చేసిరి.

ఒక శుభముహూర్తమందు పండితులందరు జేరగా రాజు చేత సంకల్పము చేయించి వేదవిహితముగా మంత్రములు చదువుచు హోమములు చేయసాగిరి. అట్లు వారమురోజులు హోమములు సాగించి యరిష్ట స్థానదోష శాంతి గావించిరి. వారు చేసిన హోమశాంతితో రాజు భార్య గర్భము ధరించెను.

రాజు తన భార్య గర్భము ధరించిన విషయము విని పరమానందమందెను. ఆమె నపురూపముగా సమస్త సదుపాయములతో గర్భస్థ శిశువును వృద్ధియగునట్లు మంత్రములు, రక్షణలు, ఇతరములగు విధానములతో సురక్షితముగానుండెను. నవమాసములు నిండిన తరువాత నొకశుభముహూర్తమునందు సుమతి ప్రసవించినది. ఒక చక్కని సుందరదేహముగల కుమార్తెను ప్రసవించినట్లు రాజునకు తెలియజేసిరి. రాజు యీ శుభవార్త విని సంతోషముతో మధుర పదార్థములు, దాన, ధర్మములు తన్నాశ్రయించిన వారికందరకు పంచిపెట్టించెను. వారందరు సంతోషముతోనిండి రాజపుత్రిక దీర్ఘాయుర్దాయముతో వర్థిల్లుగాక! యని యనుకొనసాగిరి. ప్రసవ స్నానానంత

రము జాతక కర్మకలాపములు సాగించి మహావైభవము ప్రకటించెను. అందరు పరమానందముగా రాజపుత్రికను చూచి మెచ్చుకొనిరి.

ఆ రాజు తన కుమార్తెకు "సౌభాగ్యవతి" యను నామకరణముంచి పెంచుచుండెను. క్రమముగా నామె తండ్రి యింటిలో పెరుగుచు నాటలాడుచు వారికళ్ళకానందముగాసంచరించుచుండెను. ఆ రాకుమారికి రాజువిద్యాబుద్ధులు నేర్పించుట కారంభించెను. చక్కని పెద్దవాడగు గురువుచే విద్యనభ్యసింప జేయుచుండెను, ఇట్లు కొంతకాలము రాకుమారి విద్యలను నేర్చుకొనుచు మంచి పద్ధతులలో మెలగుచుండెను. ఇట్లు కొన్నాళ్ళు జరిగిన పిమ్మట రాజపుత్రికకు వివాహ వయస్సు వచ్చినది. రాజు తన కుమార్తెకు తగిన వరుని చూడవలయునని భావించెను.

ఒకనాడు రాజుసభలో మంత్రులతో తన కుమార్తె వివాహ విషయము వెల్లడించెను. వారందరు విని పరమానంద భరితులైరి. తరువాత కొందరు సమయజ్ఞులగు బుద్ధిమంతులను రాజసభకు పిలిపించిరి. వారిని పిలిపించి రాజుసమ్మతితో ముఖ్యమంత్రి యిట్లు వారితో చెప్పనారంభించెను.

ఓ విద్వాంసులార! మీరు మహనీయులు. మీరు త్రికాలవేదులు సమస్తము యెరిగినవారు మనరాజకుమార్తెకు వివాహము చేయదలచి రాజుగారు మిమ్ము పిలువబంపినారు. మీరు నానా దేశములు తిరిగి మనరాజకుమార్తెకు తగిన వరుని వెదకి చూచిరండు. మీకందరకు బహుమానములు విశేషముగా ముట్టగలవన్నాడు. వారు మంత్రివరుని మాటలననుసరించి ప్రయాణమైనారు. మిగులనుత్సాహముతో బయలుదేరి యెన్నోరాజ్యములు తిరిగి తిరిగి వేసారినారు. రాజకుమార్తెకు తగిన వరుడు యెక్కడ దొరకునా యని యోచించి విదర్భదేశపు రాజకుమారుడున్నాడని వారికి కొందరి వలన

తెలియవచ్చినది. వారు వెంటనే బయలుదేరి విదర్భకుపోయి యా రాజ దర్శనము గావించిరి. రాజువారి కుచితమర్యాదలు గావించి కూర్చుండజేసి యిట్లనెను. మహనీయులగు మీవంటి వారి రాక శుభావహముగద!

మీరు దయచేయుటచే నారాజ్యము పావనమైనది మీవంటి పుణ్యాత్ములు త్రొక్కిన ప్రదేశము సమస్త శుభములకు స్థావరమగును. తమరు విచ్చేసిన కార్యము గురించి వినగోరెదను. మీకు యిష్టమగురీతిగా వర్తించెదననెను. అదివిని వారలు రాజులతో నిట్లనిరి. మహారాజా! మా సుకేతు మహారాజుగొప్పతనము మీరె రుగనివారుగాదు మీవంశమర్యాదలు మేము గుర్తించిన వారమే. మా మహారాజు కుమార్తె సర్వలక్షణ యుక్తురాలు వివాహ వయస్సు వచ్చియున్న యామెను మీ కుమారునకు వివాహము గావించ వచ్చినారము. మీరు మా మాటలయందు ప్రేమ జూపించి మేముకోరినట్లు రాజకుమార్తెనుశుభసమయములోచూచి వివాహముగావించుకొని మీ కోడలిగా చేకొనుడు.

అని వారనగానే రాజు సంతోషించి పెద్దలగు మీరు మా కుటుంబ శ్రేయస్సుకోరి వచ్చిన వారి మాటతీసివేయుదునా? మేము తప్పకవచ్చి యా కుమారిని చూచి నిశ్చయపరచుకొందును. ఈ కుమారుడే వరుడని చూపగా వారానందమందిరి.

సౌభాగ్యవతి వివాహము

తరువాత వారు శుభదినమును నిశ్చయించి యా రోజునకు రమ్మని మేము సర్వసన్నద్ధము చేతమని చెప్ప వెడలిపోయిరి. ఆ రాజు తనకు నిర్ధేశించిన శుభదినమునకు బంధుమిత్రపరివారముతో పెండ్లి

కుమార్తెను చూడ బయలుదేరెను వారు వచ్చుచుండుట సుకేతుడు విని యెదురుగా జని తగు మర్యాదులు చేయుచు వారిని సౌధములుగల రాజనగరులో విడిదినొసగిరి వారందుజేరిన తరువాత తమ నివాసములో యేర్పాట్లు పెండ్లికుమార్తెను చూపించిరి. వారు పరమానందమంది బహు లక్షణవతి, యీమెను కోడలుగా నంగీకరింతునని యా రాజు తన సమ్మతిని వెల్లడించెను. వారు ప్రధానము గావించుకొనుటకు ముహూర్త నిశ్చయమునకు వలసిన యేర్పాట్లు చేయించమనెను. కార్తాంతికులను బిలిపించి ప్రధాన సమయము తెలిసికొనిరి. ఆ సమయమున కుభయపక్షముల వారువారి యుత్సవములలో నుండిరి. మహామహుల మధ్య రాకుమారిని కూర్చుండబెట్టిరి.

పురోహితుడు చక్కని బంగారు పీటమీద కూర్చుండజేసి వినాయకుని నర్చింప జేసెను. పిదప మహాలక్ష్మీ పూజ శాస్త్ర విధానముగా చేయించెను. ఆ సమయంలో రాకుమారికి పెట్టదలచిన యాభరణములు సువర్ణ పళ్ళెరములోనుంచిరి. విలువగల చీరలు కంచుక వస్త్రములుంచిరి. ముత్తయిదవులు పెండ్లివారి పక్షమున నిల్చిరి. రాజబంధువులు రాణితో రాకుమారికి బొట్టుపెట్టి యా పళ్ళెరము నగలు వస్త్రములున్నదానినందించెను. ఆమెనులోనికి గొనిపోయి యా చీరకట్టించి రవిక తొడిగి సర్వాభరణముల నలంకరించిరి.

తరువాత పుణ్యస్త్రీలు వెంటరా రాకుమార్తె వచ్చి తన బంగరుపీట మీద కూర్చున్నది. ముత్తయిదువులు బ్రహ్మణాశీర్వచనములైన తరువాత మంగళహారతి పట్టిరి. అందరు దీవించి యక్షతలువేయగా నామెను లేవదీసి పెద్ద వారికి నమస్కారములు చేయింపజేసిలోని గృహమునకు గొనిపోయిరి.

పిమ్మట పెద్దలు రాజువరుల సమక్షమున పంచాగములు తిరుగవేసి సర్వబలములు గలదియు సంతాన సౌభాగ్యములతో తులతూగగల మంచిలగ్న

మును నిశ్చయించిరి. ఆ లగ్నము నిశ్చయించిన మగపెండ్లివారు వారిరాజ్య మునకు తిరిగిపోయిరి. సుకేతుడు ముందుగాలగ్నపత్రిక నొకబ్రాహ్మణునిచే పంపించెను. ఆ శుభపత్రిక గొనివచ్చిన భూసురునకు సకల మర్యాదలు చేయించి కడుపార భోజనము తినునట్లు తన పురోహితుని యింట యేర్పాటు చేసెను. దివ్యాంబరములు బహుమతిగా గొని యాతడు వెళ్ళిపోయెను. శుభ ముహూర్తమునకు మగ పెండ్లి వారు తరలివచ్చిరి మహావైభవముగా సుకే తుడు రాజపుత్రుడగు శూరసేనునకు చక్కగా కాళ్ళుగడిగి సాలంకృతకన్యా దానముగావించెను. మంచి యేర్పాట్లతో గొప్ప మర్యాదలతో. మంగళ వాద్యముల ఘోషతో బ్రాహ్మణుల మంత్రపఠనములతో. ముత్తయిదువులు నీరాజనములుతో వివాహమానందముగా జరిగినది.

కొన్నాళ్ళకు సౌభాగ్యవతిని యత్తవారింటికి కాపురమునకు పంపిరి. ఆమె తన భర్తతో ననుకూలవతియై సంతోషముగా కాలము జరుపుచు కాపురము చేయుచుండెను. ఇట్లు కొంతకాలము చక్కగా కాపురము జరుపు కొనుచుండ సౌభాగ్యవతికి గర్భవతియైన తరువాత పుట్టినింటి వారు ప్రస వమునకుగొని పోయిరి. ఒక శుభ సమయములో సౌభాగ్యవతి చక్కని కుమారుని ప్రసవించినది. ఆ కుమారుడు బాలచంద్రునివలె ప్రకాశించుచుం డెను. అందరానందించుచుండిరి. అల్లారు ముద్దుగా పిల్లవాడు పెరుగు చుం డెను.

ఆ పిల్లవాడు పుట్టిన తరువాత యైదు సంవత్సరములు గడచినవి. ఆ సమయములో బాలునకు చంద్రదశ ప్రారంభించినది. ఆ చంద్రుడుదుష్ట గ్రహముల వీక్షణలో నుండి పాప స్థానములో నుండిన కారణముచే

యందోషము కుటుంబముమీదపడినది. తండ్రికి యాదశా ప్రారంభము నుండి వ్యాధి యంకురించినది.

చంద్రుని బలహీనతచే వ్యాధిముదురసాగెను. ఎందరో వైద్యశిఖా మణులు వైద్యములు చేసిరి. కాలమనుకూలముగాలేనందున మందుల పట్టీచులేదు. క్రమక్రమముగా రాజు నీరసించిపోవుచుండెను. ఇట్లు సౌభాగ్య వతి చరిత్రము నవగ్రహముల పూజాఫలము వివరించుచునరణ్యములో ధర్మ రాజునకుమునులు వివరించసాగిరి. ధర్మరాజు మునులు చెప్పుచున్న గ్రహ ములు వాటి గుణములు దోషములు వినుచు యిది వరులో సూర్యునారాధించిన బలము తాను స్వయముగా పొందుటచే మిగిలిన గ్రహములవిషయములడుగ చుండగా చంద్రునిగురించి ఇంకొక మునీంద్రుడు ఈ సౌభాగ్యవతి చరిత్రమ చెప్పసాగెను. ఆయన వలన యీ కథ విని తరువాత చంద్రదోషమ పోవుటకు మార్గమేమి? వారా బాధ నుండి యెట్లు తప్పించుకొన్నారు చెప్ప వలసినదని కోరెను. చంద్రదోషము పోగొట్టుకొనుటకు వారేమిచేసినారు ఆ విషయము చెప్పగోరెదనన్నాడు.

ఆ మాటవిని మునీంద్రుడు యిట్లనెను ధర్మరాజా! వారికి చంద్ర దశ బాలునకు వచ్చుటచే బాల్యమున వచ్చు పుత్రులదశాయోగములవయో ములు తండ్రికి చెందును. శూరసేనుని పీడింప సాగినది. ఎన్ని వైద్యము చేయించినను కుదురలేదు. మంత్ర శాస్త్రవేత్తలను రాజు సంప్రదించెను. వార చంద్రదోషము తగ్గుటకు పూజలు జపములు, దాన ధర్మములు చేయవలయు నని సలహా చెప్పిరి అది విని యే దేవతా జపము చేయవలయును దాని మార్గము చెప్పుడని వారిని కోరెను. వారు చంద్రదోషము తగ్గుటకు గౌ రూపమున మంత్రము నారాధనము మహాశక్తికి చేయవలయును యనిరి.

రాజు యే విధముగా చేయవలయుదన్న యే గ్రహమునకైన నలు బది రోజులు పూజాదులు గావించవలెను. గ్రంథములలో రోగమున కౌష ధములు వాడుటయేగాక ముఖ్యదేవతారాధనము గావించిన యా గ్రహశాంతి యగుననిరి.

అది విని ధర్మరాజు గౌరీవిషయము యీ చంద్రుని దోషము పోవుటలోనెట్లు తోడ్పడునో నాకు చెప్పుడని కోరెను. దానికాముని పుంగవుడు విని నేను చెప్పుచున్నాను వినుము. మనము చూచు గ్రహములు మండలములు. అందుతేజములలో నొక్కొక్క దేవతా సంబంధముండును. ఈ చంద్రగ్రహములో గౌరీ తేజమున్నది. గౌరీ తేజముండుటచే గౌరీదేవతారాధనముతో యాగ్రహదోషము నివారణమగునని యిట్లనెను. ఈ గ్రహములీశ్వరకల్పితములు ఈశ్వరుడొక్కొక్క గ్రహమునందొక్కొక్క దేవతా తేజముంచి సృజించినాడు. వాటి యందున్న తేజమును గ్రహించి పూజించిన యా గ్రహదోషశాంతి యగుననగా ధర్మరాజు విని గౌరీ చరిత్రము నాకు విన్పింపుమని కోరెను. అది విని యిట్లు మునీంద్రుడు ప్రారంభించెను. రాజా! గౌరీదేవి యెవరనుకొన్నావు? మహాశక్తి సుమా! ఆమె యెవరో నేను చెప్పుచున్నాను.

దక్ష ప్రజాపతి కుమార్తెలు యిరువదేడుగురు. వారిలో సతీదేవి యొకతె. ఈ సతీదేవి శివభక్తిపరురాలు శివునారాధించుచు తాను శివపత్నిగా నుండుటకు వాంఛించు చుండెను. శివుని ధ్యానించుచు శివా! నిన్ను నా భర్తగా కోరుచున్నాను నీవు నన్నుగ్రహించి చేపట్టుమని వాంచించు చుండెడిది. లోకప్రభుడగు శివుడు సతీదేవి హృదయము గ్రహించి యామె భక్తికానందించి తాను చేపట్టదలచెను దక్షుడు శివుని దయతో సతీదేవి నీయవలయు

నన్న యోచనగల్గినది. శివునకు తన కుమార్తెనిత్తును వివాహమాడుమని వర్తమానము మునులచే పంపెను దానికాతడంగీకరించెను. శివునకు సతీదేవిని సాలంకృతముగా కన్యాదానము గావించి యిత్తవారింటికి పంపెను.

ఏ వేళ సతీదేవి కైలాసగిరికి వెళ్ళినదో నాటినుండి పుట్టినింటికి యేనాడు తిరిగి రాలేదు, వారెవ్వరు పిలువలేదు. ఆమె శివునారాధించుచు శివుని భక్తితో ప్రేమతో వినయము చూపుచు భర్గుని దయ సంపాదించెను. సతీదేవి యన్న శివుడు ప్రాణప్రదముగా చూచుచు నామె యాంతరింగిక భక్తికి సంతోషపడు చుండెను.

దక్షుడు శివుని నిందించుట

శివునకు తన కుమార్తెనిచ్చినది మొదలు దక్ష ప్రజాపతి శివున సహ్యముగాచుండ సాగెను. అతనికి శివద్వేషము పెరిగినది. ఎందులకనగా శివుని దేవునిగా ప్రజలు పూజించు చున్నారు. నాయల్లుడు దేవుడా? నా సతీ దేవి పెనిమిటి సామాన్యుడు. వానిని పూజించువారు మూఢులనియు, తాను ప్రజాపతిననియు గర్వముతో తిరుగుచు శివుని గురించి గొప్పగా చెప్పిన వారిని నిందించుచు తిరుగుచుండెను. అతని హృదయమెరిగి జగదీశుడు శంకరుడు మౌనముగానుండి తన్ను భక్తితో గొల్చు సతీదేవిని చేరదీసి కాలము జరుపుచుండెను. ఒకానొక సమయములో బ్రహ్మలోకమునకు మహామునులు ప్రజాపతులు, దేవతామూర్తులందరువచ్చి యుండిరి. శివుని కూడ పిలిచిరి. ఆతడు బ్రహ్మసభకు వచ్చి యొకయాసనమున గూర్చుండెను. ఇట్లు సభజరుగుచుండగా దక్ష ప్రజాపతి వెనుక యాలస్యముగా సభకు వచ్చెను. ఆతనిరాక చూచి వారందరు లేచి గౌరవించిరి.

వారందరు లేచి గౌరవించినను సభలోనున్న శంకరుడు లేవక యట్లే గుర్చుండెను. అది చూచి దక్షుడు మండిపడి నేను మామగారినియు ప్రజాపతులలో గొప్పవాడననియు గౌరవించక పొగరుగా శివుడు యెట్లు లేవకుండా కూర్చుండి యున్నాడో! చూడుడు వీడు పాషండుడు గర్విష్ఠి శ్మశానములలో దిరుగుచు భూతాదులను వెంటబెట్టుకొని తిరుగును ఎప్పుడ శుచిగా నున్న యీ నిర్భాగ్యుడు సభలో పూజనీయుడా! యనిదుల పరించెను. సదాశాంతమూర్తి యగు శివుడు తన్ను నిందించినను పొగిడినను పట్టించుకో నని వాడగుట నవ్వుచూ యూరకుండెను.

ఇట్లు సభలో నగౌరవముచేసిన దక్షుడు సభానంతరము తన దారిని తాను పోయెను. శివుడు కైలాసమునకు పోయెను. ఇట్లు వారిద్దరు కొన్నాళ్ళు రాకపోకలు లేకుండా యున్న రోజులలో శివుని పిలువకుండా దక్షుడుయజ్ఞము చేయదలచి దేవగణములను మునులను పిలిచెను.

దక్షుడు యజ్ఞమారంభించెను. దేవవిమానములు పక్షుల గుంపుల వలె ప్రయాణములు చేయుచు రాకపోకలు సాగించుచుండెను. కైలాసగిరి మీద సతీదేవి వాటిని చూచి మీరందరెక్కడకు పోవుచున్నారు? యింతమంది గుంపులుగా విమానప్రయాణములు చేయుచున్నారు చెప్పుడనగా వారు నవ్వి నీ తండ్రి యజ్ఞము చేయుట యే తెలియదా! నిన్ను పిలువలేదా? ఆహాహా! యని నవ్వి వెళ్ళిపోయిరి. సతీదేవి యిది విని తండ్రి పిలువలేదా? యజ్ఞము సాగుచున్నదా? నేను చూచి వచ్చెదననియు నా భర్తను కూడ నా వెంటగొని పోవుదుననియు తలచి శివుని వద్దకు వచ్చి యిట్లనెను. శివా! నా తండ్రి యజ్ఞముచేయుచుండ నన్ను పంపలేదా? యిది తగునా? యన్నది. శివుడు

నవ్వి సతీ! నీ తండ్రికి నన్ను నీవు పెండ్లాడిన కారణముతో విరోధుకాలమై నావు. నన్ను పిలువలేదు. నిన్ను పంపమని కబురు పెట్టలేదనెను.

అది విని నా తండ్రి పిలుపక పోయిననుయది యజ్ఞము గదా! యజ్ఞమునకు. వివాహమునకు. స్నేహితుని యింటికి పిలువకుండా పోవచ్చునని శాస్త్రము చెప్పుచున్నది. మనమిద్దరముపోయి దానిని చూచి మన బంధువులతో కాలము పుచ్చెదము రమ్మనెను. ఆతడు విని యామె యమాయకత్వమునకు యోచించి పిలువని చోటునకు పోయిన పరాభవము వచ్చును ప్రయాణము కావలదనెను. ఆమె వినకమంకుపట్టు పట్టినది. శివుడాలకించి సతీ నీవు పోయినపొమ్ము నాకు హితవులేదు. నిన్ను నేనాటంక పరచననగా సంతసమంది ప్రయాణమునకు సిద్ధపడెను. సమస్తము సర్దుకొని పోయివత్తునన్నది. సరి యని యాపేతో నందీశ్వరాదులను కొన్ని వేలు ప్రమాద గణమును పంపెను.

ఆమె పరమానందముగా తన పరివారముతో నందివాహనము మీద బయలుదేరెను. దక్ష యజ్ఞము చేయుచోటునకామె వచ్చెను. ఆమెను చూచి తండ్రి పలుకరించలేదు. తల్లి యితర సోదరీలు బంధువులు పల్కరించి నను తన్ను పరాభవముగా తండ్రి చూచెనని కోపమందెను.

గౌరీ జననము

సతీదేవి తన్ను యింతమందిలో ననగా మహామునులు, దేవతలు బంధువులు. సోదరీగణము మొదలగు వారిమధ్య తన్ను పల్కరించలేదన్న తీవ్రవత్వముబూనినది. ఇట్లు పరాభవమంది యింక పెనిమిటి మొగము యెట్లు చూడగలను? ఆయన ముందేనాకు చెప్పినారు. నేను నా పుట్టినిల్లన్న యభి

మానముతో స్వతంత్రించినాను.జరుగవలసినది జరిగినది. చాలుననుకొన్నది. యిప్పుడు నా శరీరమునుండి యోగాగ్నిని లేపి యీ శరీరమును భస్మము గావించుకొందునని నిశ్చయించుకొనినది. హోమగుండముల సమీపములో యోగముపట్టినది. యోగాగ్నిని లేవదీసినది అందరూ పరమాశ్చర్యకరముగా విచారముతో చూచుచుండగా నామెదగ్ధమైపోయెను. పెద్దగోలచేసినది. అంతయు దద్దరిల్లినది. బంధువులందరు పెద్దగా దక్షుని నిందించిరి. వారు తమలోని యసత్యము పెలికి గ్రక్కిరి. ఇంతమూర్ఖుడుగా దీక్షప్రజాపతి సంచరించునా కన్నకూతురు గాదా? జాలిలేదా? యనుకొనిరి.

ఈ వార్తను సతీదేవితో వచ్చిన శివుని వారుహాహాహాలు బయలు దేరి విషయము వివరముగా చెప్పగా శివుడాలకించెను. ఆతడు గర్వాంధుడగు దక్షునకు పరాభవము చేయదలచెను. వెంటనే తన జడ నొకదానిని వెలికిలాగి నేలను పైచికొట్టెను. వెంటనే యందుండి వేయిచేతులు గలవాడు, భయంకరా కారమువాడు, భూమి దద్దరిల్ల శివతాండవము చేయువాడు మహాభయంకరుడు గల మహాపురుషుడు ధృవించి శివునకు నమస్కరించి నిలబడెను. పిమ్మట నీ యానతి యేమనెను.

శివుడు చూచి "నా ప్రమధగణములకు నీవు సైన్యాధిపత్యము వహించి యీ సైన్యముతో దక్షుని యజ్ఞమును నాశనము చేయ"మని యాజ్ఞాపించెను. వెంటనే యాతడు భూమ్యాకాశములంటిన శరీరముతో నిప్పులు గ్రాలునట్లు కన్నులలో మంటలురేగ భయంకరమగుగర్జనలు చేయుచు హుంకరించు సమూహముతో ప్రయాణమయ్యెను.

తిన్నగా నీ పరశివునివలె నుండి యజ్ఞశాల ప్రవేశించెను. ఆతని సైన్యము నలుదెసలు చుట్టుముట్టి సమస్త హోమగుండములు, యజ్ఞశాలలు

ధ్వంసముగావించసాగిరి. వీరభద్రుడు యజ్ఞమునకు వచ్చిన వారలనందరను పరాభవించెను. దక్షుని తలనరికివేసెను. సూర్యుని పండ్లూండతన్నెను. అందరి కన్ని విధముల నవమానములు గావించి తరిమికొట్టిరి. వారు ప్రాణములర చేతపెట్టుకొని "బ్రతుకుజీవుడా" యని ప్రయాణమైపోవుచుదారిలో నిట్లనుకొనసాగిరి. శివనింద మహాపాపము. శివుడులేని యజ్ఞములేదు. శివుడు సాయుజ్యదాత. ఎంతఘోరమైనపని చేసినాడు. కన్నకూతురుని పలుకరించలేదే! తాను పిలువకున్నను పుట్టింటి భ్రమతో వచ్చిన యాడకూతును సుంతయైన ప్రేమ లేకుండా యిట్లు చేయునా? చేసినందులకు పరాభవము బాగుగా జరిగినది. మనము బుద్ధిహీనులమై వచ్చినామనియు దైవము తిన్నగా చూచి యీ మాత్రముగా వదలినాడని సంతోషించుచుపోయిరి.

దక్షుని దయదలచమని దేవగణములు ప్రార్థించగా నాతని తల దొరకలేదు. అక్కడపడియున్న యొక యజా ముఖము గొనివచ్చియతికిరి. దానికి శివుడు ప్రాణములుపోసెను. ఇట్లు శరీరము విడచిన మహాయోగిని సతీదేవి శివుని స్మరించుచు. శరీరము వదలినదిగానయామె మరొక శరీరము ధరించి పర్వతరాజగు హిమవంతునకు మేనకకు కుమార్తెగా జన్మించినది. అట్లు జన్మించి శివదీక్షతో నుండి శివుని ధ్యానించుచు శివుని తప్ప నెవరిని వివాహమాడనని దీక్షతో నుండి హిమవంతు నింట పెరుగుచున్నది. అట్లు పెరుగుచున్న సమయంలో దేవతావసర మొకటి వచ్చినది. దేవసైన్యము నడుపు సైన్యాధిపతికి వారు చూడసాగిరి.

వారందరు బ్రహ్మకడకు పోయిరి. రాక్షసులు మమ్ము బాధించుచున్నారు. వారితో యుద్ధము చేయదలచినాము. మాకు సైన్యాధిపత్యము వహించు వీరుడు కావలయును. దాని కుపాయముచెప్పుమని ప్రార్థించిరి. అది

విని శివునివలన పార్వతికి జన్మించిన కుమారుడు మీ సైన్యాధిపతియగు ననెను.

వారు శివుని వలన తమ సేనాధిపతి దొరకుననని విని సంతోషించి పార్వతీదేవి వృత్తాంతము వినిపింపమని కోరగా నాతడు విని యావద్విషయము వినిపించెను. వారందరు త్వరితగతితో కైలాసమునకు పోయి శివుని యిట్లు పొగిడిరి. మహాదేవా! నీవు మాకు నిత్య పూజ్యనీయుడవు. నీ దయలేకున్న జీవించలేము. మమ్మనుగ్రహించి పార్వతీదేవిని వివాహమాడుము. నీ వలన మాకు రాక్షసులతో వచ్చు యుద్ధములందు సైన్యమును నడుపు వీరు డుద్భవించగలడని బ్రహ్మశలవిచ్చెను. నీ వివాహము మా కోరకంగీకరించు మని కాళ్ళుపట్టుకొని బ్రతిమాలగా శివుడంగీకరించెను. ఆతడు దేవతలకుపకారి గాన మారువేషముతో పార్వతిని పరీక్షించుటకు హిమగిరికిపోయి యామె భక్తి, శక్తి సర్వము గ్రహించితానే శివుడని నిజరూపముచూపెను. ఆమె పరమానందమందెను. హిమవంతుడు శివునకు కాళ్ళుగడిగిపార్వతిని యిచ్చి వివాహముగావించెను. గిరిరాజు కుమార్తెగాన పార్వతిని "గౌరీదేవి" యని పిల్చి పూజింతురు.

ఈ చంద్రగ్రహము జాతకున కనుకూలముగా లేనప్పుడు గౌరీ మంత్రజపమున్ను, గౌరీదేవి సహస్రనామార్చనను హోమములు, తర్పణ ములు గావించవలెనని సౌభాగ్యవతీ పెనిమిటికి వచ్చిన దోషనివారణము చెప్పిరి గదా! వారు చంద్రాధిష్టానదేవతను యొక పీఠము మీద బియ్యము పోసి యంత్రము నుంచి కలశము స్థాపించి దీక్షతోనలుబదిరోజులు పూజించిరి. ప్రతిదినము తీర్థప్రసాదము లందుకొనుచు యా రాజవరుడు రోగమునుండి వదలబడివాడగుచుండెను. కొన్నాళ్ళకు చంద్రగ్రహపీడ తొలగి రాజు సంతో

షముతో తిరుగసాగెను. అందుచే చంద్రగ్రహదోషము నివారించు విధానము యొక మునిచెప్పగా వినెను.

ధర్మరాజు విని యిది వరలో సూర్యారాధనముచేసి సువర్ణపాత్ర పొంది యుండుటచే నవగ్రహములను వేరు వేరు విధముగా పూజించిన దోషములు తగ్గునన్న సంగతి విని తన చుట్టుచున్న మునీంద్రులను చూచి "మీరు చంద్రగ్రహదోషముపోవుటకు దారిచెప్పిరి సంతోషించినాననెను.

నవగ్రహ పూజా మహిమ

3 కుజ గ్రహము

ధర్మరాజు జూదమాడిన ఫలితముగా మాట తిరుగకుండా తమ్ము లతో భార్యతో యితర బ్రహ్మణ బృందముతో నరణ్యావాసము చేయుచున్నాడు. ఆతడు ధర్మదేవతగావునయతనినిననుసరించి వీరందరున్నారు. వారు పెక్కురకముల గోష్ఠులు జరుపు కొనుచుండిరి. అందులో నవగ్రహములు వారి విషయములు. వాటిదోషములు వాటిదోషశాంతులు వరుసగా వినసాగెను. వారు నవగ్రహములు జీవులకు తోచినను వాటి యందు వాటి సంబంధమగు నధిష్టాన దేవతలను పూజించినగాని వాటి దోషము పోవదనిరి. అది విన్న ధర్మరాజు మునీంద్రులారా! సూర్యగ్రహోపాసనదానిఫలితము పొందినాను. తరువాత మీరు యింతవరకు చంద్రుని గురించి చెప్పినారు.తరువాతగ్రహము కుజుడుగదా! కుజగ్రహమును గురించి సాంతముగా చెప్పి దాని శాంతి క్రమము యెవరు యెట్లు సుఖపడిరో యే దేవత యాగ్రహాధిష్టాన దేవత యో దోష సమయములో యేమి చేయవలయునో వివరించుడనికోరెను.

అప్పుడా మునీంద్రులలో నొక మహాముని నేను యీనాడు "కుజగ్రహము దాని శాంతి"ని గురించి నీకు వివరింతునని యిట్లారంభించెను. ధర్మరాజా! నవగ్రహములలో లోక వ్యవహారములకు సమస్తరాజకీయము లకు శాసనబద్ధముగా నడక ప్రజలచే నడుపుచు తమకు తిరుగులేని విధముగా ప్రజలను నిగ్రహించి చేతబట్టియుంచుటకు కుజగ్రహము ప్రధానమైనది. అన్ని గ్రహములలో రాజకీయముగా చెప్పదగ్గది మొదటిది కుజగ్రహము తరువాత చెపప్పవలసినది రవి గ్రహము. ఈ రెండు బలవత్తర రాజకీయ గ్రహములు మీ వంటివారు రాజ్యాధిపత్యములందినారన్న కుజగ్రహబలమే బలము.

అతనినే యంగారకుడందురు. ఆతడు బలవంతుడై శుభస్థానము లందున్నను. శుభగ్రహములు చూచుచున్నను శుభగ్రహములతో కలసి యున్నను యెంతమేలు చేయునో చెప్పజాలము—భూమండలాధిపత్యము. భూపతిత్వము దాసదాసీ. సైన్యాధి బలములుకల్పించగలదా గ్రహము ఆ కుజ గ్రహమనుకూలముగా లేకున్నను దుష్టగ్రహ సంబంధములున్నను, దుష్ట స్థానములందున్నను వాని కాలమందు పడరానిపాట్లు కల్పించును. కూటికి గుడ్డకు కరువు వాచునట్లు కట్టు వస్త్రములులేక కాపీనములు ధరించునట్లు భిక్షా టనముగావించునట్లు. ప్రబల విరోధములు కల్పించునట్లు తీరరాని విరోధ ములు వాటంతటవి వచ్చునట్లు యెన్నో బాధలుపెట్టగల సామర్ధ్యమాగ్రహము నకు గలదు. యిది కుజగ్రహ విషయమనగా విని మునీంద్రా! ఆ గ్రహ మంతటిదన్నారు. సరియేదాని నుండి విముక్తిచెంది సుఖపడదలచినవారు యే విధముగా నెవరినారాధించవలయును. ఆ గ్రహశాంతి విషయము సవిస్త రముగా చెప్పమని కోరెను. అది విని మునీంద్రుడిట్లారంభించెను. ధర్మరాజా

కుజగ్రహము జాతకములో ననుకూలముగా లేనప్పుడు దానికధిష్టానదేవత కుమారస్వామి. ఆ కుమారస్వామి నారాధించినచో నలుబది దినములలోదాని ఫలితము పొందగలరు. కుమారస్వామి యంత్రమును యొక పళ్ళెరములో నిండుగా బియ్యముపోసి దానిపైన యొక పత్రములో యంత్రముంచి కలశ స్థాపనము గావించవలయును.

దీక్షతో నా యంత్ర బలము పెరుగుటకు కుమారస్వామి మంత్ర జపము చేయుచు పూజలుగావించుచు తర్పణ, హోమములుగావించుచు యా స్వామి కర్పణముగా ఫలమువదలుచు యిది వరులో చెప్ప బడ్డట్టు నలుబది రోజులు చేయవలయును. అట్లు దీక్షతో చేయువారికి వారి జాతకమునందున్న కుజదోషము తగ్గుననగా విని ధర్మరాజు యిట్లు ప్రశ్నించెను. కుమార స్వామిని గురించి యిదివరులో చంద్రగ్రహ విషయములో సూచించినారు గద!

యిప్పుడా కుమారస్వామి జననము ఆయన చేసిన పనులు, కుజ దోషము పోగొట్టుకొనుటకా యంత్రము యెవరికి పని చేసినది నాకు సవిస్త రముగా చెప్పుడని కోరగా నా మహాముని యిట్లారంభించెను. ధర్మరాజా! కుమారస్వామి బలము యెంతటిదో వర్ణించజాలను.

ఆతని నారాధించినవారికి గ్రహదోషములు అనగా భూతప్రేతా దుల భయములు, గృహదోషములు, గర్భదోషములు అనగా సంతానహీనత, సంతాన నష్టము, సంతాన విరోధాది దుష్టఫలములు తగ్గించును. మహామహి మాన్వితుడా కుమారస్వామి. యిప్పుడాతనిజననము వివరించి యెవరు యెట్టి దోషములనుండి విముక్తిజెందినారో తెల్పెదనని యిట్లారంభించెను. యిది వరులో చెప్పబడినట్లు శివుడు మారురూపమున పార్వతీదేవినిజేరి యామె

భక్తి పరీక్షించెను. తరువాత వివాహమాడెను. పార్వతి శివుడు కైలాసగిరిమీద సుఖముగా కాలము జరుపుచునన్యోన్యముగా నుండి తిరుగసాగిరి. ఇట్లుకొంత కాలము జరిగిన తరువాత వారచ్చట నున్నయొక చతుష్పాద దంపతులక్రీడ చూచుట తటస్థించినది శివుని వీర్యమా విషయములో గళితముకాగా దేవతా కోటిచే పంపబడి యదృశ్యరూపమున నున్న యగ్నిహోత్రుడు నేల బడ కుండా తాను ధరించెను.

అట్లుచేతబట్టుకొని యెవరికీ వీర్యము గర్భధారణకు సమర్పింప వలయునని యోచించుచుండెను. రాను రాను యా వీర్యము భారముగా నుండి తాను ధరింపలేకపోయెను. ఏమి చేయుదునా? యనియోచించి సముద్రములో బడ బాగ్నియున్నది. యిప్పుడిదికూడ దాని వంటిదే అందుచే నేను యీ వీర్యము భద్రముగా సముద్రజలములనుంచెదను. యిది మార్గమని భావించెను. మహాపవిత్రము. భారమునకు శివ వీర్యమును మోయలేక మోయలేక మోసి కొని సముద్ర తీరమున నున్న రెల్లు దుబ్బులను చూచి యందుంచెను.

ఈ వీర్యము జ్వాజ్వల్యమానముగా ప్రకాశించుచు రెల్లుదుబ్బుల గరుకు తనములో విడిపోవసాగెను. ఆ సమయములో షట్కృత్తికలు (ఆరు గురు) సముద్రతీరమునకు స్నానమునకువచ్చి యా వీర్యమారు భాగము లగుటచూచి వారు దానినేకముచేయగా బాలకాకృతిపొందెను.

కుమారస్వామి-దేవ సైన్యాధిపత్యము

వారికి సంతానములేని కారణమున వారా బాలుని తమ పుత్రునిగా భావించి పెంచసాగిరి. అందుచే కుమారస్వామిని శరవణభవుడనియు. షాణ్మా తురుడనియు బిరుదు నామములతో బిలుచుటలవాటుపడినది. శరవణమనగా

రెల్లుగడ్డి యా రెల్లులో జన్మించుటయు. షాణ్మాతురుడనగా ఆరుగురు తల్లుల కేకైకపుత్రుడుగా నుండిన వాడగుటచే యా బిరుదు నామములు కుమార స్వామికి వచ్చినవి. అట్లాతడు జన్మించి క్రమముగా పెద్దవాడయ్యెను. యిది ఇట్లుండగా దేవతలకు రాక్షసులకు బద్ధవైరముగా నెల్లకాలముండును. వీరిద్దరు సవతి యన్నదమ్ములు కశ్యపప్రజాపతికి నలుగురు భార్యలు వారిలో దితి. అదితి,వినత, కద్రువయనువారున్నారు. తిది పుత్రులు దైత్యులు లేక రాక్షసులు. అదితి పుత్రులు దేవతలు. యింద్రాదులు, వినత కుమారుల నూరుడు, గరుత్మంతుడు వారి బలము పక్షిజాతులు కద్రువసంతానము సర్పములు.

వారిలో శేషుడు. తక్షకుడు. వాసుకి. కర్కోటకుడు మొదలగు మహావీరులున్నారు. దేవతలకు రాక్షసులకు స్వర్గరాజ్యాధిపత్యము గురించి నిత్యము కలహములాడుట పరిపాటి స్వర్గరాజ్యమనగా మూడు లోకములకు ప్రభువులై ప్రభుత్వము సాగించువారు యింద్రాది దేవతలు వారిని తరిమి కొట్టి సింహాసనమాక్రమించుటకు రాక్షసులు ఘోరమగు తపములాచరించుట మనము వినిన విషయము గాదా? ఆ రాక్షసవీరులే గద రావణుడు, కంసుడు. హిరణ్యాక్షుడు. హిరణ్యకశిపుడు, మహిషాసురుడు, చండముండాసులు చరిత్ర ప్రసిద్ధులుగారా? వారు యెంతో కాలము తపములు చేసి వరములు పొంది స్వర్గరాజ్యాధిపత్యము సంపాదించినారు గద!

ఈ రాక్షసులన్నవారు బ్రహ్మజాతివారే ఘోరమగు తపములు చేసి యోగబలమును సంపాదించి బ్రహ్మను. శివుని వశము గావించుకొని వరములంది తమ బలము చూపి నడచినారు గద! వీరెప్పుడు దేవతలను బేధించువారే!

అట్టి బ్రహ్మ సంతతిలో వృత్రుడను రాక్షసరాజు యొకడు గలడు ఆతడు తపము చేయుచు యోగనిష్ఠలో నున్నాడు. మహాఘోరమగు తపములో నిదివరలోనున్న తన వానిని యింద్రుడు వజ్రాయుధముతో శిరస్సును ఖండించినాడన్న క్రోధము బూని తాను తపోబలము సాధించి యింద్రుని శిరచ్ఛేదము గావించు కోరికతో కొన్నివేల సంవత్సరములు తపమాచరించెను. ఆతడు చేసిన తపము బలవత్తరమగుటచే నెవ్వరు దానినాటంక పరుపజాలిరి. ఆతడు తపోబలముగ్రముగా సంపాదించెను. ఆతని తపస్సునకు దేవతా గుణములు బేజారై పోయినవి. వీని వధించుట యెట్లు? యన్న సందేహములో నుండెనువాడు చేయు తపము యింద్రుని తలనరకుటయే పరమావధిగాన యింద్రుడు కూడ భయపడు చుండెను. ఘోరమగు తపములోనుండి శరీరమును కృశింపజేసి తదేక నిష్ఠలో నుండగా వాని తపమునకు బ్రహ్మ మెచ్చుకొని ప్రత్యక్షమయ్యెను.

ఆతడు బ్రహ్మపాదములకు మ్రొక్కి స్తవములు చేయగా నాతడానందపడి లేవదీసి యిట్లనెను. వృత్రా! నీవు చేసిన తపమునకు మెచ్చుకొన్నాను. ఇంక నీవు తపము చాలింపుము నీకు వలయు కోరికల నిత్తును కోరుకొమ్మనెను. ఆతడానందించి పరమేష్ఠీ! నిన్నారాధించిన ఫలితముగా నన్ను యుద్ధములో నెవడు జయింపజాలని వరము ప్రసాదింపుమన్నాడు. ఆతడట్లే యిత్తును ఒక్కటి చెప్పుచున్నాను బ్రహ్మబలముకన్న శివవీర్యము మహాబలము గలదిగా నెరుగుము నీకు శివవీరోద్భవుని వలన మాత్రమపజయము గల్గును. మిగిలిన దేవతాగణము లింద్రాదులు నిన్ను జయింప లేరనెను.

అదివిని శివవీర్యోద్భవుడు వీరికెక్కడ దొరుకును? ఆతడు నన్నేమి చేయును? నాకు వారికి సంబధమేమున్నది? యింద్రాదులను జయించుట యే ప్రధానమని సంతోషించి తన రాక్షస సైన్యమును చెల్లాచెదరైన దానిని కూడ గట్టుకొనెను.

తరువాత యింద్రుని మీదకు యుద్ధము ప్రకటించెను. తాను దండెత్తదలచినానని శూరత్వముతో నిలుతునని ప్రగల్భములు పోవసాగెను. యిది యిట్లుండగా దేవేంద్రుడు యీ విషయము విని బ్రహ్మదేవుని దర్శించి దేవగణముతో నమస్కరించి యిట్లనెను. దేవా! వృత్రాసురుడు నాపైదండెత్తి రానున్నాడు. నీవు వానికి వరములిచ్చి యింతగా చేసినావు. మాకు వానిని జయించుటకుపాయము గూడ చెప్పగోరదనవిని నీకు శివ వీర్యోద్భవుడు కుమారస్వామిని దండనాధునిగా చేసికొని యుద్ధము చేయుము ఆయన నిలబడిన శివుడు నిలడినట్లే భావించుము నేను వరములిచ్చునప్పుడే చెప్పినాను. శివవీర్యోద్భవుడు నీకు జయము రానీయుడు. అది తెలిసి యుద్ధ మాచరింపుమని ముందే చెప్పినాను. నీకు జయము తప్పదు. జాగ్రత్తగా సంచరించుమని యాదేశించిపంపెను. దానితో తృప్తినది దేవేంద్రుడు తన రాజధానికి మళ్ళి వచ్చి యుద్ధ ప్రయత్నములో నుండెను.

వృత్రాసురుని జయించుటకు దేవసైనాధిపత్యము వహించి కుమారస్వామి ముందునకు వచ్చెను. యిది యిట్లుండగా పురోహితుని సలహానను సరించి వృత్రుడు యుద్ధమునకు దిగెను. ఘోరముగా యుద్ధము సాగుచున్నది. ఉభయపక్షములవారు వారి వారి బలములననుసరించి శత్రుభయంకరము పోరాడుచుండిరి. కుమారస్వామి నాయకత్వముతో శత్రుసైన్యములు నాశనమగుచుండెను. తపోబలముతో వృత్రాసురుడు పెరుగుచుండెను. కుమార

స్వామి మహాఘోరముగా సైన్యమును నడిపించుచు సాగుచున్నను వానిని జయించుట కష్టసాధ్యముగానున్నది. వాని బలము ముందు యింద్రుడాగలేక పోయెను. వాని ఆయుధములన్నియు వ్యర్థములుగానుండెను.

ఎట్లైన వానిని జయించదలచిదానికి తగినమార్గముగా తన పురోహితుని సలహా వేడెను. యింద్రా! నీకు యీ తపశ్శక్తి ముందు యేయాయుధములు పని చేయవు అందులకు నీవు కూడ తగిన మార్గమాలోచించుకొనవలయును దానికి తగిన మార్గమొకటేకలదు. దానిని నీవాచరించుమనవిని యాతడిట్లనెను.

ఏ మార్గములో నన్ను మీరాచరించమన్న యా యార్గములో నడచెదను. నాకు జయమువచ్చు మార్గముపదేశింపుడన యా పురోహితుడు యిట్లనెను. ప్రపంచమంతయు నారాయణమయము సృష్టిలోనాతడు లేనిచోటులేదు. నీవా నారాయణు నాశ్రయింపుము ఆ నారాయణుడు కవచరూపమున నీ శరీరమంతయు నిండియుండును. నీకు బలతేజములు నిండుగా నిచ్చి జయము కూర్చును. ఆతడు సర్వాంతర్యామియనియు మన హృదయములలోనున్నాడన్న జ్ఞానముతో మసలిననాడు యేయజపయమురాదు కావుననీకుపాయముగా నారాయణకవచమను మహామంత్రముపదేశించెదనని యింద్రునకుపదేశించెను. యింద్రుడది గొని నారాయణకవచము పారాయణముగావించి తన వజ్రాయుధమును భావించెను శ్రీమన్నారాయణుడ యందుండ సాగెను.

వృత్రునకు తపోశక్తి తగ్గసాగెను. అందులో నారాయణుడుదేవతా పక్షపాతమువాడని యొక యపభ్రమతో రాక్షసులుందురు. అందుచే నారాయణ విరోధముతో సచరించుచుందురు. అందుచే వృత్రుడు చనిపోవుటకు నారాయణుడే కారణముగా కవచ మహిమచే వజ్రాయుధము తళ తళ మెరసిపోవు

చుండ వానిని సంహరించెను. నాటినుండి కుమారస్వామి దేవసైన్యాధిపత్యము గాంచి యుండెను. ఆ కుమారస్వామి పత్యక్ష శివుడు ఆతని నారాధించినవారికి సర్వకార్యసిద్ధులు జరుగును. అంగారక గ్రహమునకు కుమారస్వామి యధిష్టాన దేవతగా నిలబడెను. అంగారక దోషము యీ స్వామిని పూజించిన తగ్గునని చెప్పగా విని యెవరు యీ ఫలితమును పొందిరో చెప్పుమనగా మునీశ్వరుడిట్లనెను.

ధర్మరాజా! నీకు యీ విషయము చెప్పుచున్నాను. పూర్వము కళింగ దేశాధీశుడు యొకడు చక్కగా రాజ్యము పాలించుచుండెను. ఆతడు సుఖముగా నుండునట్లు ప్రజలను చూచుచుండెడివాడు. రాజ్యము సుఖముగా నుండుగా కొన్నాళ్ళు జరిగినది.

ఆతనికి గ్రహబలము తగ్గిన సమయములో నంగారకుని దశ వచ్చినది. అది దుష్టగ్రహములు దృష్టిపడుటచే రాజునకు దాయాదులతో విరోధము గల్గినది. వారు వాని రాజ్యమును కొల్లగొట్టదలచి యర్ధరాత్రమందు దండెత్తి వచ్చి వాని మంత్రుల దురాలోచనముతో రాజ్యము స్వాధీనము చేసికొనిరి. ఆతడు కట్టుబట్టలతో రాజ్యము విడిచి కారడవులపాలయ్యెను. అతడు తన ముఖ్యమంత్రి యొకడు తన్ను వెంబడించగా కందమూలాదులు తినుచు కాలము జరుపుచుండెను. అంగారకదోషమున్నట్లు గ్రహించక యాతడు నానా బాధలు పడుచుండగా యొక మహానీయుడా ప్రాంతమునకు వచ్చెను. బ్రహ్మ తేజముతో నిండిన యా మహానుభావుని కర్ఘ్యపాద్యాదులచే పూజించి కూర్చుండజేసెను. తరువాత తన గోల వినిపించెను. ఆతడు దూరదృష్టిగలవాడు. చక్కగా పరిశీలించగా వాని కంగారక దోషము గన్పట్టినది. రాజా! నీకు యీ దోషము ప్రారంభించియైదుయేండ్లు దాటినవి. నీకు యింకనొక

వత్సరమునకు రాజ్యప్రాప్తియగును. నీ నంగారక శాంతికై కుమారస్వామి నారాధించుమని యంత్రమిచ్చి పూజించుము. నీ శత్రువులు స్వాధీనమగు దురని దీవించెను.

ఆ కళింగరాజు యా మహానీయుడొసంగిన యంత్రములు గొని యంగారకదోష నివృత్తికై మండల దీక్ష ప్రారంభించెను. ఎంతో శ్రద్ధాశక్తులతో శక్తికి సరిపడునట్లు పూజ జపము, తర్పణాదు లాయన చెప్పినట్లు చేయసాగెను. రాజునకు దోషము యీ కుమారస్వామి యారాధనముతో సన్నగిల్లిపోవసాగెను. తన రాజ్యములో దాయాదులదుండగములకు ప్రజలు తిరుగుబాటుచేసి రాజు వద్దనున్న ముఖ్యమంత్రికి వారందరూ స్వాధీనమై పోయిరి.

అతడా ప్రజలను సైన్యమున తన మంత్రాంగముతో స్వాధీన పరచుకొని వారు చేసినట్లు కళింగాధీశుని దాయాదులను సంహరించిరి. తరువాత ప్రజలు యా రాజునకు పట్టాభిషేకముగావించి రాజ్యము నందునిల్పిరి. యిది యంగారక గ్రహ పూజా బలముతో స్వాధీనముగాని రాజ్యాదులు. యితర బాధలు లొంగి వారి నున్నత స్థితి తెచ్చును.

నవగ్రహ పూజా మహిమ

4 రాహు గ్రహము

అరణ్యవాసము చేయుచున్న ధర్మరాజుతో పెక్కుమంది మహా మునులు యిష్టాగోష్టిచేయుచున్న సమయములో "యిది వరకు చెప్పబడిన మూడు గ్రహములు వాటికి చెప్పబడిన యధిష్ఠాన దేవతారాధనము గురించి చెప్పియున్నారు. అందరు నవగ్రహములే దోషకారులనియు వారిని పూజిం

చిన దోషములు పోవుననియు వాటికై జపములు చేయుటయు జరుగుచుం డును. గాని యీ యధిష్ఠాన దేవతలను పూజించిన గాని యా గ్రహముల శాంతి జరుగదని తెలియదు. ఇప్పుడు మీతో చేసిన సహవాసబలముతో నేనెరుగని విషయములు తెలియవచ్చినవి. గ్రహములు వారి యధిష్ఠాన దేవతలను గురించి విన్నకొలది పరమానందమగు చున్నది. వాటి యుత్ప త్తులు బలము సమస్తము మీ వలన తెలియబడుచున్నది. సజ్జన సహవాస ముతో నందులో మీ వంటి మహామునులతో నున్నప్పుడే విషయములు వివ రముగా తెలియబడుచుండును.

ఇప్పుడు నాల్గవగ్రహము రాహువును గురించి నాకు వినిపింపుడని యిట్లనెను. రాహువు గ్రహము యెటువంటిది? దాని బలములో నెట్లుపయోగిం చును? అది బలము లేనప్పుడు యితరపాపగ్రహములందున్నప్పుడు యే నష్ట ములు చేయును? ఆ నష్టములు తీరుటకు యే దేవతనారాధించవలెను? ఆ దేవతయెవరు? నాకు దానిని గురించి సవిస్తరముగా చెప్పుడని కోరెను. వారా ధర్మరాజు మాటలాలకించి సమాధానముగా నిట్లు చెప్పదొడగిరి. ధర్మరాజా! వినుము.

నవగ్రహములలో రాహువు తీవ్రగ్రహముగా చెప్పుదురు. రాహువు, రవి, కుజుడు యివి తీవ్రమగునవి అనగా మేలు చేసిన పట్టుద లతో చేయును కీడుచేసిన నేలకు వైచికొట్టి యెన్నడూ సహించరాని బాధలు పెట్టగలవు చంద్రుడు, బుధుడు, శుక్రుడు, గురుడు యివి సౌమ్య గ్రహ ములు వీరు పకారములు చేయుట యందు సౌమ్యముగా చేయగలరు. అప కారములు కూడ పాపగ్రహములు చేయునంత బాధాకరముగా చేయజాలరు. పాపగ్రహములు పాపస్థానములందును. శుభగ్రహములు శుభస్థానములం

దున్నను యోగము చేయుదురు. శుభస్థానములనగా జాతకములో లగ్నము, నాల్గవయిల్లు, ఏడవయిల్లు, పదివయిల్లు శుభములు యిచ్చు శుభగ్రహములకు స్థానబలము గలవగును. పాపగృహములకు మూడవస్థానము, ఆరవస్థానము యెనిమిదవస్థానము, పదకొండవస్థానము, పండ్రెండవస్థానము బలములిచ్చు నవిగా యెరుగవలయును. అందుచే రాహువు తీవ్రగ్రహమగుటచే దాని గుణ విశేషములు వర్ణింతును ఈ గ్రహము మూడింట నుండినను, ఆరింట నుండినను, యెనిమిదింటనున్నను మంచి బలము గలదియై జాతకునికి గొప్ప యోగము గల్గించును. అనగా తీవ్రగ్రహము దశవచ్చినప్పుడు బలవంతమగు కార్యములు జరుపుచు, ప్రశయమగు రాజయోగము నడుపును. సంఘ నాయకత్వము గల్పించుట యందు, బలవత్తరమగు రాజకార్యములు నిర్వహించుట యందు, ధర్మకార్యములు చేయుట యందు నుపయోగించును.

అతడు వ్యతిరేకముగా నున్న కాలమందు జాతకుని నానా విధములగు హింసలు పెట్టును. స్థానచలనము, బంధువిరోధము, పదవీ భ్రష్టత, రాజకీయక్షోభ, కారాగారవాసము, సన్నిహితబంధు మరణము, శరీరాపాటవము, మరణలక్షణ పీడ యిటువంటివి యెన్నో చెడుగులు చేయగలడు. అట్టి సమయములో రాహువు పాపస్థానములందుండుటయో, పాపగ్రహ వీక్షణమో సంబంధమో పట్టియుండును. నీకు కూడ యట్టి గ్రహదోషము వలననే యిది వచ్చినది. లేకున్న రాజ్యాధికారముపోయి యరణ్యవాసము వచ్చినది గదా!

దానిని గురించి ముందు వివరించెదము. ఇప్పుడీ రాహువు కీడు చేయు స్థలములందున్నచో నెవరి నారాధించవలయునో చెప్పెదమని మహ

మునులలో నొక మహాసీయుడు ధర్మరాజునకు యిట్లు వివరించుటకు ముందు ప్రారంభించెను.

ధర్మరాజా! రాహువు చెడుస్థానములందుండి యపకారము చేయు నప్పుడు రాహుగ్రహమున కధిష్ఠాన దేవతగా దుర్గాదేవిని చెప్పిరి. ఆ దుర్గా యంత్రముగొని వచ్చి యొక శుభ సమయములో రాహుగ్రహపీడ తొల గుటకు పూజించ వలయును ఒక పవిత్ర స్థలమునందు గోమయముతో నలికి ముగ్గులు తీర్చి పీఠముంచి బియ్యము నిండుగా పోసి దుర్గా యంత్రమునం దుంచి కలశస్థాపనముగావించి రాహుగ్రహదోష నివృత్తికై యారాధించునట్లు సంకల్పము చేసి నలుబది దినములు జపము, పూజ తర్పణములు గావించ వలయును. అట్లు శ్రద్ధాశక్తులతో చేసిన వారికి రాహుగ్రహబాధ నివారణమై శుభములు గల్గించును. అధిష్టానదేవతల నారాధించిన యా గ్రహములు నారా ధించిన ఫలితము వచ్చునని శాస్త్రములు చెప్పుచున్నవని విని ధర్మరాజు మునీంద్రులార! మీరు చెప్పిన దుర్గాదేవి యెవరు? ఎప్పుడుద్భవించినది? వాటిలో భేదములున్నవా? చెప్పుమనికోరెను.

వారు విని దుర్గాదేవిని గురించి యిట్లారంభించిరి. ధర్మరాజా! యీ దుర్గను నవ విధములుగా నవదుర్గలుగా చెప్పుదురు. అసలు దుర్గ ప్రాదుర్భా వమును గురించి చెప్పెదను వినుము. పూర్వము మహిషుడను రాక్షస రాజుం డెను. ఆతడు బలసంపన్నుడు వారిలో పెక్కుమంది రాక్షసవీరులు జన్మించిరి. చండుడు, ముండుడు, రక్తబీజుడు, రక్తాక్షుడు మొదలగు వారలు యెవరికీ స్వాధీనముగా నుండకుండ దేవేంద్రాదిదేవతలను బాధించుచుండిరి. స్వర్గము మీదకు దండెత్తి వచ్చుచు దేవతలను నానా హింసలు పెట్టుచు వారి రాజ్యము

నాక్రమించసాగిరి. వారిని యడవుల పాలుచేసి యా భోగము లనుభవించుచు పొగరుతో తిరుగసాగిరి. వారందరూ తపస్సుచేసి బలము సంపాదించిన వారు గాన సామాన్యముగా నెవరికి స్వాధీన పడకుండిరి.

వీరి బాధలు యెక్కువగుటచే చేయునది లేక బ్రహ్మాదులవద్దకు దేవతలు పరుగెత్తి వారి బాధలు చెప్పుకోసాగిరి. వారు విని యిది యొకరి వలన జరుగునది కాదు. అందరు యేకీభవించవలయునని యనుకొనిరి.

దేవ తేజో రూప దర్శనము

పిమ్మట బ్రహ్మదేవుడు వారిని వెంటబెట్టుకొని శివకేశవులను దర్శించి వారితో వీరి బాధలు వివరించిరి. ఇట్లు దేవగణములు, త్రిమూర్తులు దిక్పాలురు. వారందరు యొకచో యోచించు సమయముతో బ్రహ్మశరీరము నుండి యొక తేజము శివకేశవుల శరీరము నుండి రెండు తేజములు బయటకు వచ్చినవి. యీ మూడు తేజములు కలసి యొక మహాతేజమైనది. వారందరూ చూచి వెరగుపడుచుండ యా తేజములు కలయిక యొక స్త్రీ రూపముగా మారినది. ఆమె యట్లపు రూపమగు స్త్రీరూపమువహించి వారిని చూచి యిట్లనెను. మీరందరు నన్ను యెందులకిట్లు చూచుచున్నారు? నా వలన యేపని కావలయునని వాంఛించుచున్నారనెను. వారు విని యామెకిట్లనిరి. నీవు మహా శక్తుల సమ్మేళనమైన రూపముదానవు. నీ యందుండు బలమెవరికీగానరాదు నీకు యెవరు వ్యతిరేకించజాలరు. సమస్త సృష్టిలో నుండి యందరకు బలము నిచ్చు పూజనీయదేవతవు.

నీ ముందు త్రిమూర్తులు వ్యతిరేకించరు. నీవా కారము చెందిన తరువాత నీ బలము నెరిగితిమి. మా బలములన్నియు నీకే యిచ్చి మా పని తేలికగా చేసి కొందుము. యిప్పుడు నీవు చేయవలసిన పని చెప్పుచున్నాను. మహిషుడను రాక్షసరాజు గర్వముతో తిరుగుచున్నాడు. తపోబలముతో, క్రొవ్వియున్నాడు. వానినెవరు సంహరించలేరు. వాడు బ్రహ్మమున యెవరి వలనను మరణము లేకుండా వరమడిగినాడు. ఈ బ్రహ్మ సమ్మతించి యిచ్చెను. అందుచే వానిని సంహరించలేమని మేము జంకుచున్నాము. వాడు కోరిన వరములలో నందరినిగురించి యడిగి స్త్రీ వలన మరణము మాత్రము రాకుండ నడుగలేదు.

నీవు యీ లోకువ తననుసరించి వానిని సంహరించి యీ దేవతా కోటిని రక్షించుము. వీరు నిన్ను సదాభక్తితో పూజించుచుందురు. వారికి నీవే యండవు. నిన్ను మించిన శక్తిలేదు. నీవు సృష్టియంతయు ప్రకృతిగానుండ గలవు. లోపల పురుషునిగా ఈశ్వరుండుననిరి.

అది విని యామె యిట్లనెను. మీరు చెప్పినదంతయు వింటిని నా బలము గ్రహించితిని. నీ కడ్డులేదని మీరన్నారు. వాడు వివిధాయుధములుగల్గి సేనా సమేతుడై యున్నాడు. నాకు సైన్యము, బలము, ఆయుధములు చూపిం పుడు నేను పోయి యా మహిషుని సంహరించెదననెను. వారు వెంటనే యా దేవినిచూచి "ఓ శక్తీ! నీకు మేమాయుధము లిచ్చుచున్నాము. బ్రహ్మ దేవుడు దండమునిచ్చెను. శ్రీహరి చక్రాయుధమిచ్చెను. శివుడు శూలమునిచ్చెను. యముడు దండము నిచ్చెను కుబేరుడు స్వర్ణపాత్రనిచ్చెను. హిమవంతుడు నీకు వాహనముగా సింగమునిచ్చెను. యింద్రాదులు, వారి వారి యా యుధ

ములనిచ్చెదరని చెప్పగా వారందరామె కాయుధములిచ్చిరి. వాటిని ధరించు టకా దేవి శరీరము విదిలించినది. వెంటనే యెనిమిది చేతులు వచ్చినవి. ఆ చేతులతో వాటి నొక్కొక్కదాని నొక చేతితో ధరించినది. హిమవంతు డిచ్చిన సింగమెదుట నిల్వగా వెంటనే దానిపైకెక్కి కూర్చుండినది. తన వాహనమును కాలితో తాటించినది.

అది పెద్ద గర్జన భూమ్యాకాశములు మారు మ్రోగచేసినది. దేవ గణమంతయు కోలాహలముగా నుండి యా దేవికి బహువిధములజేజేలు కొట్టి నారు. ఆమె కోటి సూర్యులవలె ప్రకాశించుచుండెను. వారందరా వెల్గునుచూచి మహానందమదుంచు యట్లే చూచుచుండిరి. సింహ వాహనమెక్కినది వారం దరు చూచి యిట్లనిరి ఓ శక్తీ! నీకు బలము ప్రత్యేకముగా నక్కరలేదు. నీవు తలచిన మాత్రము మహాశక్తిలన్నియు స్త్రీ రూపములు ధరించి నీ సైన్య ముగా మారగలదు. వారికి నీ స్వరూపములనంతముగా పుట్టి వారాహీశార సింహి, జ్వాలాముఖి మొదలగు నామములతో నుండి నాయకత్వమువహించ గలడు.

వారందరు నవకోటి మహాగణముగా నుండగలరు. నిన్ను దర్శించ దలచు వారు నీకు నివాసముగా మణిద్వీపమనబడు మహాప్రదేశములో చూడ గలరు. ఆ ప్రదేశమునకువచ్చు పురుషులు గూడ స్త్రీరూపధారులగుదురు. నీకు జయమగును. ఈ దేవతాగణము నిన్నదృశ్య రూపము వెంటాడగలరనెను.

సింహవాహన దేవి ప్రయాణము

వారందరూ జయ జయనాదములు చేయుచుండగా నవకోటి మహా మంత్రములు స్త్రీ శక్తులుగా నదృశ్యముగా వెంటరా సింహ వాహనమునెక్కి పరమసంతోషముతో సువర్ణపాత్రలో మధువు పోసికొని త్రాగుచు జేవురించిన కనులతో ప్రపంచమంతయు చూచి మోహములో బడునట్లుండు జగన్మోహిని రూపముధరించి మహిషాసురుని పట్టణప్రాంతమున నన్ను తోటలోనికి తన మాయాబలముతో ప్రవేశించినది. తనకు తోడు యిద్దరు స్త్రీలు ముఖ్యమంత్రాధిష్టానదేవతలు చెలికత్తెలై యుండగా శ్వేతవస్త్రము ధరించినది. నడుముచుట్టు చీరచెరగు చుట్టబెట్టినది. ఎనిమిది చేతుల నిండా సువర్ణ భూషణములు. భయంకరా యుధములు. శిరస్సున నవరత్నములు పొదిగిన దివ్యకిరీటము నడుము చుట్టు సువర్ణమణిమయమగు నొడ్డాణము ముక్కు నత్తు చెవులకు కమ్మలు ధరించి మిల మిల మెరయుచుండెను.

ఇట్లు బహుసుందరరూపముతో సింహముపై కూర్చుండి ప్రపంచ మంతయు నదరునట్లు భయంకరమగు నొక గర్జనముగావించినది. ఆ గర్జన చేయుటలో నామె మహిమనకు తనరాక తెలుపుటయను నర్థమిమిడియున్నది. అట్లు మహాగర్జనము చేయగా నది విని మహిషుని నగరమంతయు గడ గడ లాడినది. సభదీర్చి యున్న మహిషాసురుడీ కేకకు దద్దరిల్లెను. వారి మంత్రి మండలి యొక ప్రక్కకొదిగిపోయిరి. కొంత సేపటికి తేరుకొని మహిషుడు తన మంత్రులను బిలచి యిట్లనెను. ఓ మంత్రులార యిప్పుడు పిడుగు వంటి ఈ ధ్వని యెక్కడ నుండి వచ్చినది?

యింత నిర్భయముగా నెవరు మన పట్టణ ప్రాంతములో నిలబడి బొబ్బ పెట్టగలరు. యిది దేవతల మాయకాదు గదా! ఎవరినీ నమ్మరాదు. మనమా ధ్వనించిన చోటునకు మనవారిని పంపి చూచెదము. ఆపై విషయ మాలోచించు కొందుమనెను.

వారు రాజాజ్ఞ ననుసరించి వెంటనే యా ధ్వని వచ్చిన ప్రదేశము వైపునకు వేగముగా నడచిపోయిరి. అది మహిషాసురుని యుద్యానవనము అందులో చెలికత్తెలతో సింహవాహనమునెక్కి మధుపానము చేయుచు మత్తిల్లినకనులతో నెన్నడూ చూడని దివ్య మంగళ సుందరరూపమును చూచిరి. వారా రూపమందిన సౌందర్యవతిని చూచి చూచుటకే తమకు తెలి యని భయమంది వెంటనే తిరిగిపోయి రాజును సమీపించి యిట్లనిరి. మహా రాజా! తమరిచ్చిన యాజ్ఞతో యా ధ్వనించిన వైపునకు పోయితిమి. అది మన యుద్యానవన ప్రాంతమే మేము చొరవగా నా ప్రదేశమునకు పోయి చూచితిమి గదా! చాల చిత్రముగా నున్నదా ప్రదేశము దిక్కులు నిండిన కాంతులు చిమ్ముచు యెనిమిది చేతులతో సింగము మీద కూర్చుండియున్న జగదేక సుందరిని చూచినాము అట్టి రూపము గల యాడుది యీ మూడు లోకములలో కనిపించదు.

కూడా యిద్దగు చెలికత్తెలున్నారు వారితో తిరుగుచున్న యాపె యెందులకు వచ్చినదో! యే కోరికతో నున్నదో తెలియరాదు. నిజముగా మీ కీర్తి విని మిమ్ము ప్రేమించుటకు వచ్చినదేమో యనుకొనుచున్నాము. లేకపోయిన మన రాజ్యమునకు వచ్చుటా? మన నగర ప్రాంతములో తిరు గుటా? మన యుద్యానవనములో బసచేయుటా? మనలను పిలువ లేక బొబ్బ పెట్టుటా? యివి యన్నియు తమ రూపగుణములు విని వలచి వచ్చినదని

మేము తలచుచున్నామని తమ యూహాలని రాజు మెప్పుసంపాదించుకొనిరి. అట్లువారు చెప్పినది విని మహిషుడిట్లాలోచించెను.

పాపము స్త్రీలు లజ్జగలవారు వారి హృదయములలోని భావములు పనులతో చూపింతురు నోటితో చెప్పలేరు నా యందు మమకారముతో నాకు రాణిగా నుండుటకు యోచించినది. లేకున్న యిక్కడకు రానేల? యిట్లు పెడ బొబ్బ పెట్టనేల? సందియము లేకుండా నన్ను వలచియే యున్నది.

నే నామె హృదయము తెలిసికొనుటకు నా మంత్రులలో తెలివి గల వానిని పంపి రాయభారము నడుపుదునని తలచి యొక బుద్ధిమంతుడగు మంత్రిని బిలిచి నీవు వెంటనే పోయి యుద్యానవనములో నున్న సుందరాంగితో సంభాషించుము ఆమె హృదయము గ్రహించి నాకు రాణిగా నుండునట్లు కార్యానుకూలము గావించుమని చెప్పి పంపెను. వాడు వేగముగా దేవి యున్న యుద్యానవనమునకు పోయి యామెను చూచి యిట్లనెను. ఓ సుందరీ! నీవు యిక్కడ యొంటరిగా నెందులకున్నావు? ఎక్కడి నుండి వచ్చితివి? మా మహారాజుతో మాట్లాడ దలచిన నీకు సందియ మక్కరలేదు. నేను నీకుసాయము ననుసందానము గావించెదను. మా మహారాజు మంచివాడు. ఎందరెందరో దేవకాంతలు వరించినను సమ్మతించలేదు నీకా యదృష్టము పట్టింతును. మేమందరము నీకు సేవలు చేయుదుము. నీవు సమ్మతించిన చాలు. నాతో రమ్ము! శుభమగుననెను.

ఆ మాటలు విన్నదాదేవి వానిని చూచి గర్వముగా మత్తు బూని నట్లు చూపులు చూపుచు నిట్లనెను. ఓరీ! నీవు యెవడవు? నీవు రాయబారము నడుపవలెనా? వాడు యిక్కడకు వచ్చిన నేను సమాధానము చెప్పెదను నీ రాజు రాక్షసుడు. నేనెవరినైన నీ కెందులకు? నా ముందు నీ రాజు సైన్యము

నిలబడినప్పుడు గదా నీ రాజు బలము. నీ రాజు ప్రతాపము గన్పించును. నీవు నాకు సమాధానము చెప్పుదువా? నా ముందు నీవు నిలబడ గలవా? నన్ను యెందరెందరో వరింతుమని కోరినారు నా కోరిక యొకటున్నది. దానిని తీర్చనవాడే నాకు వరుడగును. నీ రాజెంత? నీ వెంత? యిటు వంటి వారి నెందరను చూచినాను. ఫో పొమ్మని గసరెను. ఆమె కసరుట గర్జించి నంతైనది.

వాడదరిపడి వెంటనే వెనుకకుతిరిగెను. ఆ యదలింపుతో గుండెలు జారిపోయినవి. ప్రాణములు చేతబట్టుకొని పరుగు పరుగున రాజు దగ్గరకు వచ్చెను. శరీరమంతయు చెమటలు పోసినవి. కాళ్ళు వణకసాగెను. మహా భయముతో వాడిట్లు రాజుతోననెను.

రాజా! అది రూపమునకు మాత్రము సుందరముగానున్నది, నిజ ముగా యొక మహా భూతముగాని మరొకటి కాదు. అది మాట్లాడిన యదరి పోవును. దాని కసరింపు మాటలకు చెమటలుతో శరీరము తడిసిపోయినది. శరీరములో వణుకు పుట్టినది గుండెలు జారిపోయినవి. నేను నా బాధ యేమని చెప్పగలను? దేవతలు తయారు చేసిన మహా మాయావినిగాని యాడుదికాదు. చాలు చాలు ఎంతగర్వము? ఎంత భయంకర ధ్వని. ఆ సింగమరచినది ప్రాణములరచేతిలో పట్టుకొన్నాను. మీరు మీ పాట్లుపడుడు దానిని మీరు సాధారణముగా తలచవద్దు దానిని కోరవద్దనెను. రాజు విని వానితో నిట్లనెను గుర్రము హరామీ చేసిన స్వారి మానుకొందుమా? దానిని లొంగుబాటులోనికి గొనిరావలయును. స్వాధీనము కాని దానిని స్వాధీనపరచుకోవలయును. అది మగతనమని వానికి సమాధానము చెప్పి పంపి ముఖ్యమంత్రిని పిలచియిట్లనెను.

నీవు చతురుపాయములాలోచించి దానిని స్వాధీనపరచి మనజనా నాలో జేర్చుము. దానికి వలయునవన్నియు సమకూర్చెదమని రాయబారిగా ముఖ్యమంత్రిని పంపెను. అతడుపాయశాలి. నేర్పుగా మాట్లాడగలడు వానిని పంపగా రాజువద్ద శలవుగొని యాతడు తగునుపాయనములతో తగిన పరివారముతో బయలుదేరి యామె యున్న ప్రదేశమును జేరెను. వాని రాక ఇదివరలోనే గ్రహించిన మహాశక్తి చిరునవ్వు నవ్వుచు వాని నోరకంట చూచుచుండవాడు తన్ను సమీపించెను. అట్లు సమీపించి యా మంత్రి దేవి నుద్దేశించి ఇట్లనెను.

ఓ సౌందర్యదేవతా! నీవు యిక్కడ యొంటరిగానున్నావేమి? ఏమి కోరి యిటకు విచ్చేసితివి. నీవు మా రాజ్యమునకే మంగళదేవతవు నీ వడుగు పెట్టినప్పుడే మా రాజ్యము. మా రాజు శోభిల్లగలరు. కళ్యాణదేవతవగు నీవు యిట్లు యిక్కడ పడియుండుట తగిని పని నీవు వచ్చిన రాజగృహములేవా?

రాజు మర్యాదలందవా? మా రాజు మంచివాడు. మిమ్ము బోలు సౌందర్యవతులెందరు వచ్చినను తృణీకరించును. నీ యదృష్టము పండిన వరించునేమో నీ యోగమాలోచించుకొనుము. నీకు యోగము మంచిదగుట చేతనే మా రాజ్యముజేరి నావనెను. అది విని యామె తలపంకించుచు ఓరీ! నీ నక్క వినయములు నేనెరుగుదును. నీ రాజ్యము నీ రాజునాకెందులకు? ఎందరినో చూచినాను వారొక్కరు నా కోర్కెతీర్చలేకపోయిరి. నీ రాజుతీర్చునేమో యని వచ్చినాను. నీ రాజు నాకోర్కెనిట్లున్నదని చెప్పుము ఎవరు యుద్ధములో నన్ను జయింతురో వారిని వరింతును. ఇటువంటి యుప్పుచప్పని కబుర్లతో పనిలేదు. మీ రాజును సైన్యసమేతముగా రమ్మను. యుద్ధభూమిలో

నిలువమనుము. నన్ను జయించమనుము నేను స్వాధీనమగుదుననెను. నీవు యిచట నిల్చిన ప్రాణము దక్కదనెను.

వాడామె యార్భాటమునకు దద్దరిల్లిపోయి పరుగుమీద తన రాజును జేరి యిట్లనెను. మహారాజా! యామె సామాన్యురాలుగా తోచుటలేదు. నిన్ను యుద్ధమునకు బిలిచినది. తన్ను జయించిన నిన్ను వరించునట మీ రాజు బలము చూపింపమనుము. నీ మాటలతో నేనానందించననెను. మీరు వెంటనే రావలయునని యాతడు తొందర చేసెను. మహిషుడామెను చూడదలచి సైన్యముతో బయలుదేరెను. ఆతడు దేవి యున్న ప్రదేశమునకు దండెత్తి వచ్చుట చూచిన దేవి తన బలముతో నిమిషములో మహాశక్తి గణమును స్త్రీమూర్తులను తన ముందు నిలబెట్టెను. వారిలో మహాశక్తులున్నవి. వారందరా యుద్ధ ప్రదేశములో నాయుధములు ధరించి యుద్ధ సన్నద్ధులైరి. మహిషుకు తన సైన్యముతో నెదుట నిలబడి యిట్లనెను.

ఓ సుందరీ! నిన్ను మర్యాదగా స్త్రీవని దయదలచిచూచుచున్నాను. నీవు చాల దూరమాలోచించుకొనుము. సుందర శరీరమును బాణములపాలుచేసికొనకుము. నీ సుకుమారము నిలబెట్టుకొనుమని యెంతో చెప్పెను.

అది విని దేవి యిట్లనెను. నీవు నేను కోరిన రీతిగా నిలబడి నన్ను జయింపుము లేకున్న పొమ్ము యని గద్దించిపల్కెను. ఆమె వద్ద తన యార్భాటవములుసాగలేదు. దానితో తోచక తప్పని సరిగా యుద్ధములోనికి దిగెను. ఆ యుద్ధము ఘోరముగా జరిగెను. రాక్షస మాయలు రకరకములుగా పన్నసాగిరి. అది చూచి దేవి తన బలముతో యుద్ధము చేయసాగెను. వారి మాయలకు ప్రతి మాయలు పన్ని తన శక్తులను వారిమీద దూకించెను. వారందరూ మహాయుద్ధములుగావించిగా ముందుగా వాని మంత్రులు రాజును

వెనుకకు బెట్టి యుద్ధమునకు వచ్చిరి. వారందరు బలవంతులు మాయావులు. వారి మాయలు విడగొట్టి మహాశక్తులు విజృంభించినవి వారిని జయించుటకు తాను భయంకర రూపమును పెక్కునామములతో సృజించినది అందు కాళీ రూపము, దుర్గారూపము, శాకంబరి, మొదలగు శక్తిరూపములు ధరించినవి.

ఆమె దుర్గారూపముతో శుభములిచ్చుచు శత్రువులకు స్వాధీనము కాకుండ భక్తులను రక్షించు మహాప్రభావము. వెల్గించునది యైనది తన్నెదిరించిన యా మహిషాసురుని వాని బలమును తుద ముట్టించి సంహరించెను. అది మహిషాసుర మర్ధనీ రూపము యిది మహాశక్తియుతమై మహిషాసుర మర్దనీ రూపమున సౌమ్యముగానుండు దేవి రూపము యిట్టి దుర్గాదేవిని యెవరు రాహుపీడతో బాధపడుచుందురో వారారాధించిన రాహుగ్రహదోషము నివారణమై బలవంతుడగు రాహువు గ్రహము చేయు పనులు కొనసాగింపను ఇది దుర్గా విషయము యీ దుర్గారాధనముతో సమస్త శుభములు గల్గునన వినెను.

ధర్మరాజు విని యీ రాహు పీడ యెవరైన యను భవించి దుర్గారాధనము చేసి ఫలితము పొందినారా? నాకు చెప్పుమని కోరెను. వారు విని పరమానందముగా నాతనితో రాహు పీడ శాంతించిన విధమునిట్లు వివరించెను.

పూర్వమింద్రున రాహుదోషము పట్టినది. శత్రుపీడ విశేషమైనది రాజ్య పదవిపోయినది. అరణ్యముల పాలైనాడు చెట్టునకొకరు పుట్టకొకరై పోవగా తను గురుడగు బృహస్పతిని బిలిచి గురుదేవా! నేను యీ రాజ్యభ్రష్ట స్థితిలో నున్నాను నాకే గ్రహము వ్యతిరేకముగా నున్నదని ప్రశ్నించెను. గురుడు త్రికాలవేదియు జ్యోతిషమందు ప్రజ్ఞానిధి యగుటచే లెక్కగట్టి రాహువు యీ సమయంలో వ్యతిరేకముగా నున్నాడు. ఆతని

దోషము శాంతించుటకు దుర్గాదేవి నుపాసించుమని యా యంత్రము నిచ్చెను. ఆతడు పర్వత గుహలో నుండి శుచిర్భూతుడై దుర్గా యంత్రము రాహు గ్రహపీడ తొలగుటకు నలుబది రోజులు విధి విహితముగా నారాధించెను. దానితో దేవికి దయ కుదిరి వెంటనే ప్రత్యక్షమైనది. ఇంద్రుని చూచి యింద్రా! నీకు నా పూజాబలముతో రాహు గ్రహమున కధిష్ఠాన దేవతగా నుందును. నీ గురుడుపదేశించినట్లు నన్ను గొల్చినావు గాన నేటి నుండి నీ బాధలు తొలగును.

నేను నీతో నుందును. నీవు యుద్ధభేరీ చాటించుము రాక్షసుల బల గమును నేను సింహవాహన రూపముతో నుండి యదృశ్యముగా సం హరించి శత్రువిజయము చేకూర్చెదనని చెప్పి యదృశ్యమయ్యెను. దేవి యాజ్ఞానుసారముగా శత్రువుల మీదకు దండెత్తిపోయెను. వారిమాయలు బలము దేవి ముందుపని చేయలేదు. ఇంద్రుని వజ్రాయుధముతో తాను నిల్చి వారిని సంహరింపజేసెను పిమ్మట దేవతలకు స్వర్గ రాజ్యము పట్టము గట్టను నాటినుండి యాతడు దుర్గాదేవి నుపాసించుచు రాజ్యమును సుఖముగా పాలించ సాగెను.

ధర్మరాజా! యీ గ్రహదోషములు మనుష్యులకే కాక దేవతలకు కూడ పట్టును నీవు విచారము పొందవలదు దోషశాంతియైన పిదప మరల సుఖములనుభవింతురని మునీంద్రులు రాహు గ్రహము గురించి చెప్పగా విని యింద్రులకు పట్టిన పీడమనుష్యులకు పట్టదా! శాంతి సౌభాగ్యములకు దేవతా యుపాసనము ముఖ్యమన్నాడు.

నవగ్రహ పూజా మహిమ

5 గురు గ్రహము

ధర్మరాజు తమ్ములతో భార్యద్రౌపదితో జూదమాడిన ఫలితముగా నరణ్యవాస దీక్షలోనున్నాడు. ఆతడు ధర్మస్వరూపుడు అడి తప్పనివాడు సర్వధర్మములు తన చర్యలలో చూపించు వాడగుటచే యా ధర్మదేవతను కొలుచుటకు మహామునులు పెక్కుమంది యాతని చుట్టుజేరి కూర్చుండుటయు ననేక విషయములు గురించి చర్చించుటయు ధర్మములు పరిశీలించుటయు, వింతవింత విషయములు చెప్పుకొనుచు యుదిమిడి యున్న ధర్మసూక్ష్మములు గ్రహించుటయు జరుగుచుండెడిది. ఇట్లు వారు గోష్ఠులలో నుండగా నొకనాడు ధర్మరాజునకు సందియము వచ్చినది. మున్ను ధౌమ్యులవారు బ్రాహ్మణాదులకు భోజన సదుపాయము చేయ సమర్థతలేని సమయములో సూర్యునుపాసించమన్నారు నేను పాసించినాను. సువర్ణపాత్ర మందుండి యొక మహాదివ్యపురుషుడు వచ్చి నాకిచ్చినాడు. సూర్యుడు గ్రహముగాని దేవత్వముండునా? యన్న యనుమానము తోడనే మిమ్ము యీ గ్రహముల విషయము ప్రస్తావించినాను. కొన్ని గ్రహములు వ టి యధిష్ఠాన దేవతలు చెప్పినారు.

ఇప్పుడు నాకైదవ గ్రహమని చెప్పబడు గురుని గురించి చెప్పగోరెదను. అన్ని గ్రహముల కందరున్నారు యీ గ్రహమున కెవరధిష్ఠాన దేవతయో మీరు వివరించ గోరెదను యీ గ్రహము యే జాతిలోనిది? దీని బలమేమి? అది మంచిదైన యే శుభములు సమకూర్చును? చెడ్డదైన యెట్టి దోషములు చేయును. ఎవరినారాధించిన యా దోషములు తగ్గును నాకు వివరముగా విన్పింపుడనెను.

వారు విని పరమానందమందుచు ధర్మరాజా! నీకు మేము సందేహములు తీర్చి వివరముగా గ్రహమును గురించి చెప్పెదము. నీవు గ్రహించుము ఇవి యన్నియు జ్యోతిర్మండలములు ఇందున్న కాంతులు యీశ్వర తేజము సంబంధించినదే!

పరమేశ్వరుడు తన స్థానములో నితరులకగుపించకుండా యుండి తన తేజస్సును రకరకములగు రూపములో నిల్పి సృష్టిని క్రమముగా సాగించుచున్నాడు ధర్మరాజా! నీవు రాజ్యముపాలించిన ప్రభుడవు గద! అన్నిటికి రాజు వచ్చునా? రాజ ప్రతినిధులు నౌకర్లు. యుద్యోగులు, మంత్రులు. సామంతులు. సైన్యము యెట్లుండి రాజ్యము నడుపుచుందురో యట్లే దేవుని ప్రతి నిధులుగా యీ భూమ్యాకారములు, పంచభూతములు. జ్యోతిర్మండలములు. దేవగణములు యితర ముఖ్యప్రాణులు యతని యాజ్ఞానువర్తులుగా నుందురు. ఆయనను యందరిలో నుండి సూక్ష్మ తేజమున నడుపుచుండును. అందుచే గ్రహములలో కూడ ప్రత్యేకరూపముతో నధిష్ఠాన దేవతగా ప్రకాశించును.

కాలము ననుసరించి వచ్చు విభాగములో గ్రహములకేర్పరచిన దశల కనుసంధానముగా పరిమితి నిర్ణయింపబడినది. ఆ పరిమితి కాలమా గ్రహము సంబంధించినదిగా తెలియవలయును. ఆ కాలములో జరుగు శుభములు. సౌఖ్యములు. పేరు. కీర్తి మొదలగు మంచి విషయములున్న దశ మంచిదనియు. చిక్కులతో, నష్టములతో. దరిద్రముతో.మరణములు. విరోధములు విక్రయాదులతో నడిచిన యా దశచెడు దశయని చెప్పుదురు గదా! దశానాథుడగు గ్రహముననుసరించి యనగా యాతనియునికినిబట్టి యున్న

స్థానము, స్థానాధిపత్యము కారకత్వములు చూచి బలాబలములు నిర్ణయించెదరు యీ గురు గ్రహముకూడ పెద్ద గ్రహమే!

ఇది బ్రాహ్మణ గ్రహము పదహారుసంవత్సరములు దశాకాలము ఎక్కువకాలము శుక్రునిది యిరువదేండ్లు తరువాత శనిదిపంధొమ్మిదేండ్లు. తరువాత రాహువు పదునెన్మిదేండ్లు వాని తరువాత పెద్ద దశ పదహారు సంవత్సరములు గల్గిన గురుడు శుభగ్రహము. ఆతడు తగవుల మారికాడు.

వ్యాపారాదులకు కారకుడుగాదు. శృంగారము కాముకత్వమిచ్చువాడున్నకాదు. గురుడు మంచివాడై శుభస్థానములందున్న వారికి సత్కళత్రము నిచ్చును వేదశాస్త్రాది విద్యలలో ఘనునిగా చేయును. యజ్ఞయాగాదులు జరుపునట్లు ప్రోత్సహించును. సద్గుణవంతులైన సంతానమునిచ్చును. ఆచార వ్యవహారాదులలో మంచి పట్టుదల గల్గించి సాగింపజేయును. వేద ధర్మముల నాచరణములో బెట్టి శుచిగా నిత్యముండ యత్నించును. మోసాదులు, పరద్రోహములు, యితరులను బాధించుటలు గిట్టని గ్రహము పదిమందికి విద్యగరపుచు గురుపీఠమునందుంచు శక్తిగలది యీ గురు దశ వచ్చినప్పుడుడగును. జాతకములో లగ్న. పంచమ. సప్తమ రాజ్యములందున్న శుభాధిపత్యమున్నవాడైన మహామునీంద్రుల కోవలో నుంచగలడు.

గురుడు వ్యతిరేకముగానున్న శత్రుక్షేత్రమున. యెనిమిదింటను. మూడింటను. పంద్రెండవస్థాన మందున్నను గురుడు దోషము చేయువాడగును. అనగా స్థానమును తప్పించుటయో, విక్రయించుటయో దురాచారముగానుండుటయో. వ్యతిరేకించిన భార్యతో కాపురము చేయుటయో కూటికిళరువై పోవుటయో జరిపించును. ఎందరెందరో గొప్ప వారలకు కూడ యీ గురుని దోషముతో నీచముగానుండునట్లు. నీచప్రవర్తనలతో జీవితము సాగునట్లు

దంద్రము. భిక్షాజీవనము సత్రములందు సావడులందు పడియుండునట్లు చేయును.

అది విని ధర్మరాజు గురునకు కొన్ని మంచి గుణములు కొన్ని చెడ్డవున్న జాతకుని యెట్లు నడుపునని ప్రశ్నించెను. ధర్మరాజునకు ముని మండలిలో నున్న యొక పెద్దవాడు లేచి. నీ తమ్ములలో నొకరిద్దరు తప్పుగా నడచిన నీ వెట్లుందువనెను.

వారిని కూడ దీసికొని పరువు నిల్పుచూడవా? యట్లే వాటిని కొన సాగనీయకుండగనో వానిని కొనసాగనిచ్చుగ వెలితి కనుపించనీయకుండను తనశక్తికొలది యత్నించును. గ్రహములలో ధర్మమువిధించు ఈ గ్రహము బలము గలవారు తరచు మునులలోను, విద్యావంతులలోను. విరాగులలోను, పుణ్య పురుషులలోను ధర్మముగా పరిపాలనము చేయు రాజులోను గన్పింతురు. ఓ రాజా! యీ బలము తక్కువైనదిగాదు. నిన్ను ధర్మదేవతగా చేసినది. వేదధర్మములాచరింపజేయుచున్నది. కీర్తి. ప్రతిష్టలు నిల్పినది. శత్రు మిత్రులను సమముగా చూడ చేయుచున్నది. యీ ముని మండలిలో విలువ చుక్కలలో చంద్రునివలె ప్రకాశింపజేయునదియు. నీ కున్న గురుగ్రహబలముగా నెరుగుము. ఈ గ్రహము వ్యతిరేకముగా నున్నచో దానికి శాంతి విధానము వర్ణించి వివరింతుము వినుము.

గురుగ్రహము వ్యతిరేక స్థితిలో నున్నప్పుడా గ్రహమున కధిష్టానదేవత శంకరుడు. శంకరుని భక్తి శ్రద్దలతో నారాధించిన గురుగ్రహ దోషములు నివారింప బడునని యనగా విని వారి వలన యా శాంతి నెరుగ దలచి యిట్లనెను. మునులార శంకరు నారాధించిన గురు దోషము తగ్గునంటిరి శంకరునకు యంత్రమున్నదా? శంకర జపము యెట్లు చేయవలయును. శివ

డెట్లు తద్దోషము తగ్గించునో చెప్పుమని యడిగెను. వాడు విని. యిట్లారంభిం చిరి ధర్మరాజా! శివారాధన క్రమము వినిపించెదము వినుము.

మేము చెప్పిన శాంతి క్రమమున వర్తించిన తద్దోషము తగ్గును. శుభ దినమున పంచాక్షర మంత్రముతో నొక యంత్రమును. పొంది దానిని యిది వరులో చెప్పినట్లు పీఠమున నుంచి కలశస్థాపనముగావించవలెను. పూజాదుల యంత్రమునకు గావించవలయును. అభిషేకమునముకు చమకాదులతో సాలగ్రామమునకుగాని శివలింగమునకు గాని గావించవలయును.

అది యొక విధానము. మరొక విధానముగా నొక పళ్ళెరములో యంత్రముంచి దానిపైన శివసంబంధమగు సాలగ్రామమో! పానుమట్టముతో నున్న చిన్న శివలింగమో యుంచి క్రమప్రకారము పూజాదులు గావించుచు సహస్ర నామములతో పూజించుచు తీర్థప్రసాదములు గొనుచు నలుబది రోజులు దీక్షగా నుండి శివమంత్రమును జపించినచో గురుదోష పరిహార మగును. యిది గురుదోష పరిహార విధానము. ఈ విధానమున నొక బ్రాహ్మణుడు కాశ్మీరదేశీయుడు తనకు గురుబలము తక్కువగా నున్న కాలమువచ్చినదని గ్రహించెను. ఆతడు విద్యావంతుడు జ్యోతిర్గణిత వేత్తయగుటచే సులభముగా లెక్కచూచుకొనెను. వెంటనే గంగాతీరమునకు వచ్చి యొకచో నివాసమేర్పరుచుకొనెను. ప్రతిదినము తన వద్ద నున్న సాలగ్రామమును శివ యంత్రముమీద నుంచి శివపంచాక్షరీ జపము కొన్నిరోజులు జపించసాగెను. ప్రతిదినము స్నానము. సంధ్య. జపము తీరిన పిదప శివ యంత్రముంచిన పళ్ళెరములో లింగము నుంచి వేదవిహితముగా నభిషేకాదులుగావించి తీర్థ ప్రసాదములు గొనుచుండెను.

యిట్లు దీక్షతో శివారాధనముగావించిన దీక్షానంతరము ధనాఢ్యుడు యొకడు వచ్చి యాతని దీక్షకు సంతసించి మీ వంటి పాత్రతగల వారిని పూజించవలయునని యా దంపతులకు దాన పట్టాగా భూమినిచ్చి పోషించెను. శివారాధన మాతడు జీవితాంతముచేసి గురుదోష విముక్తినంది శివ కటాక్షమునకు పాత్రుడయ్యెనని గురుగ్రహమును గురించి మహామునులు ధర్మరాజునకు వివరించిరి.

నవగ్రహ పూజా మహిమ

6 శని గ్రహము

ధర్మరాజుతో మునీంద్రులు వనవాసములో నున్నప్పుడు చేరియున్న సమయములో వారితో నిత్యము యనేక విషయములు ధర్మ విదులగు వారితో చర్చించుచుండువాడు. వారు పూర్వపు రాజుల కథలు. మహ మునీంద్రుల విషయములు. పరమేశ్వరుని లీలలు యితరములగు విధాములుగా నిత్యము గోష్ఠి జరుగుచున్న సమయములందు వచ్చిన విషయములో జ్యోతిర్గణములు గ్రహములు దాటి బలా బలములు చర్చించుచు వివరించసాగిరి. అందులో శనిగ్రహముల వృత్తాంతము వివరణకు ప్రారంభించిరి. ధర్మరాజా! గ్రహములలో చాల సంవత్సరములు దశగల గ్రహములలో శని రెండవ వాడు. ముందువాడు శుక్రుడు ఆతని దశ యిరువది యేండ్లు శని దశా సంవత్సరములు పందొమ్మిది సంవత్సరములు అటువంటి గ్రహము శని. శనిని గురించి పెక్కు విషయములు కథలు. గాథలు ప్రపంచమంతయు వ్యాపించి యున్నవి. నీకా శనిని గురించి విపులముగా చెప్పెదము శనియను నామముతో ప్రజలందరు గడ గడలాడుదురు.

శని బలమున్నచో నాతడు చేయలేని యుపకారములేదు. ఆతడు తన దశలో బలవత్తరమగు స్థానములో నున్న వాడైన మహారాజుగా చేయును. పాపగ్రహముగా లెక్కగట్టెదరు. ఆతడు శుభాధిపత్యములు గల్గి వానికి బలవత్తరమగు స్థానములలో నున్నచో యెంత పనియైన చేయును. పాపగ్రహములకు పాప స్థానముల యందున్న బలము శుభ గ్రహములు కేంద్రము లందున్న బలముకంటె గొప్పగా చూపించుచు. అందుచే శని గనుక తృతీయ, షష్ట, అష్టమ, యేకాదశ స్థానయలందుండి శుభాధిపత్య ముతో, నున్న సమయములందు ప్రబలరాజయోగము చేయును అసలు యీ శని యెవరు? ఎవరి తనయుడు వాని చరిత్ర విన్పింపుమని యా ధర్మజుడు కోరెను.

దానికి మునీంద్రులు విని రాజా! నీ కోర్కె తీర్చెదము ఈ వన వాసకాలములో నిన్ను సంతోషపరచుటకు వివిధకథా కాలక్షేపములతో మేము నీకు సాయముగా నుండి వినిపించుచు ప్రొద్దు పుచ్చెదము వినుమని యిట్లు ప్రారంభించిరి.

సూర్యునకు సంతానముగా యముడు, కాళింది, శని మొదలగు వారని చెప్పెదరు. యముడు దక్షిణ దిశాధిపతిగా నుండి జీవులకు పాపదోష విముక్తి చేయుటకు కఠినములగు శిక్షలు వేయుచు తనకు కేటాయించిన యమలోకములో సంయమనీ నగరము రాజధానిగా చేసికొనియున్నాడు. కాళింది యను కన్యక యమునానదియై పవిత్ర ప్రభావముతో తన్ను పూజిం చిన వారిని రక్షించుచు పాపములు పోగొట్టి పుణ్యాత్ములుగా చేయు మహానదీ రూపములో గోచరించుచున్నది. ఇంక ఈ శని దేవుడు కంటికి కనుపించడు ఎవరికి గ్రహబలము తక్కువగా నున్నదో, యెవరు దురాచారములు

పాటించి తిరుగుచుందురో, యెవరు జూదము, దొంగతనము, దోపిడీ కృత్యములు చేయుచుందురో వారిని వెంటాడి వారు చేయు పనులకు సాయము చేయుచు దోషము గల్గించి వారు బాధపడునట్లు చేయును.

ఆతని దృష్టిపడినవారు నిర్భాగ్యులగుదురు. పీడలతో బాధపడెదరు. నానా హింసలకు పాలగుదురు ఆతను పట్టుకొన్నంతకాలము తిన తిండిగాని కట్టుగుడ్డగాని లేకుండా భ్రష్టులుగా చేయును. పాతవారైనను వాని ప్రభావమునకు లొంగవలసినదే! త్రిమూర్తులుగాని దేవేంద్రాది దేవతలుగాని శని మహిమకులొంగి తిరుగవలసినదే! ఆతడు తలచుకొన్న యెంత యోగము చేయునో వ్యతిరేకమైన యంత భ్రష్టులను చేయును. సరియైన స్థానములందుండిన చక్కని విరాగము, తత్త్వచింతనము, యోగనిష్ఠ, సన్యాసము గల్పించు యీశ్వర తేజోదర్శనము చేయించును. దివ్యశక్తులు సంపాదించుటకు ప్రబలమగు శక్తి శని యొక్కడే యీయగలడు మిగిలిన గ్రహములు యిచ్చినను యవి యింతగా విరాగము నీయ జాలవు.

శని గ్రహము పాపగ్రహములతో చేరినప్పుడు తనను పాపాధిపత్యము వచ్చినప్పుడు యా మనుజుని భ్రష్ట సన్యాసము నిచ్చును. అనగా యింటికి దూరమై, భార్యాపుత్రుల కంటకుండా కాషాయ వస్త్రములు ధరించి భిక్షాపాత్రనిచ్చి జోలి యెత్తించును, గుడులు, సత్రములు, యితరుల వీధి యరుగులు నివాసములుగా చేయును.

ఈ జోలికట్టుకొని తిరుగు వారందరు శనిప్రభావితులే! రాజ్యము చేజార్చి వనములకు జేరి కందమూలాదులు తినుచు మునులతో సహవాసము చేయుటంతయు శని మహిమగా నెరుగుము. మేము చెప్పిన విషయములో నీకు సందియములు గల్గవచ్చును. అవి యేవనగా నాకు శని ప్రభావ

ముందని యన్నారు. సన్నాంసము పుచ్చుకోలేదు రాజ్యసుఖములకన్న సుఖముగానున్నాము దానికి కారణము యేమని యనుకొందువు. దాని కారణములు వినిపించెదము జాతకములో నవగ్రహములుండును గదా! అందులో నొక్కడు శని గదా! యింకా యెనిమిది గ్రహములున్నవి ఆ గ్రహములు కూడ కొన్ని గాని యన్నియుగాని చెడ్డయు మంచియు చేయునవిగా నున్నప్పుడు శనిప్రభావము పూర్తిగా పడనేరదు కర్మస్థానబలముతో సన్యాసమూదిగా ప్రతి ఫలించును దీనిని బట్టి నీవు పూర్ణము శని ప్రభావమునకులోంగ లేదనియు రాజయోగ గ్రహములకా శని దృష్టి వలన యిటువంటిది వచ్చినదనియు చెప్పవచ్చును.

లేకున్న యీరాచరీవి, సోదరబలము, భార్యాదరణము, ధర్మప్రాణధారణము యెట్లువచ్చును. శనియు, రాజ్యపూజ్య గ్రహముల కలయికతో నీకు వనవాసము వచ్చి యిట్లు యిక్కడున్నను రాజ్యభోగముల బల సంపదతో నుండగల్గినాడవు. కర్మస్థానము ననుసరించి జీవుల వృత్తులు, కర్మలు, పూజ్యత్వములు యేర్పడును. శని శుభుడై కర్మస్థానములో నున్నను, చూచినను, యితర గ్రహదృష్టులు లేకున్న తప్పక దండక మండలములు ధరించువాడగును. శని ప్రభావమును గురించి యింతగా నీ సందియములు తీర్చుచున్నామని వారన విని ధర్మరాజు యిట్లు ప్రశ్నించెను.

మునీంద్రులార! మీరు చక్కగా విమర్శించినా సంబంధ గ్రహబలము చర్చించి చెప్పినారు సంతోషముగా నున్నది. ఈ శని ప్రభావము దేవతా కోటిపైన యెట్లు ప్రసరించినది? ఎవరినెట్లు బాధించినది? మరల నెట్లు మారినది? యవి యన్నియు మాకు విన్పింపుడని కోరెను.

శని ప్రభావ వర్ణనము

అది విని యాతని ప్రభావము చూపిన కథలు పెక్కులు గలవు ముందు శంకరుడు. రావణాసురుడు, పురూరవ చక్రవర్తి మొదలగు వారం దరూ శనికి లొంగిపోయినవారే! యన్నారు. ఆ మాటలు విని ధర్మరాజు శం కరుని కూడ శని బాధించ గల్గెనా? ఆ విషయము నాకు విన్పింపుడని కోరెను అప్పుడు మునీంద్రులు యిట్లా కథ ప్రారంభము చేసిరి. ఒకనాడు శంక రుడు కైలాసగిరి ప్రాంతములో నున్న వనములలో సంచారము చేయు చుండెను. ఆతడు ప్రమథగణములతో హాయిగా తిరుగుచున్న సమయమున శివునికి ప్రక్కనుంచి శని చల్లగా జారిపోవుచుండెను. ఆతడు తన్ను తప్పించుకొని తిరుగుచున్న శనిని చూచి పిలిచి యిట్లనెను ఓ శనీ! నీవు గొప్పవాడవని యందురు నీ దృష్టి తగిలిన మాత్రమున మహారాజు కూడ జోగికాగలడందురు నీ ప్రభావమంతటిదా? ఎందరనట్లు చేసినావు? నీవు చేయు దువని యందురు. నీ ప్రభావము నన్ను యేమైన చేయగలదా? ఏదీ నీ ప్రభా వము నాపై చూపగలవా? యని యన్నాడు.

అది విని ముసిముసి నవ్వులు నవ్వుచూ దేవరవారి వద్ద నా ప్రభా వమేమి చూపగలను? తమరు నన్ను పిలిచి వినోదముగా చూడ దలచినారు. గాన తమకు సంతోషము గల్గునట్లు చూచెదను. నా ప్రభావము రుచి చూడ వలెనన్న ఈనాటి నుండి వచ్చేవారమునాడు మరల మిమ్ము దర్శించెదను. దయ యుంచుడని చెప్పివెళ్ళిపోయెను. ఆతని దృష్టి శంకరుని మీద పడినది గదా! ఆ సమయము నుండి శివునకు తన మనస్సులో సంశయములు ప్రారంభమైనవి. శని నన్ను చూచెనా? వారమురోజులకు నన్ను చూచు

నన్నాడు ఈ వారమురోజులలో యేవో మార్పులు నాకు శని వలన వచ్చు నని తోచుచున్నది. నేను తగు జాగ్రత్త తీసికొని యీ కాలమంతయు పవి త్రముగా నుందును.

అట్లున్న శని ప్రభావము నాకు తగులదని యోచించెను. దానికై యిప్పుడే జాగ్రత్త తీసికొనవలయును. యెట్లున్న వాని బాధ నుండి తప్పు కొందును. ఎందులకు వానితో నిట్లంటినని పదే పదే యోచనలు చేయ సాగెను.

చివరకా శివున కొక యుపాయము తట్టినది. శని దృష్టి లోకమంతయు నిండియుండినను యెదుట పడిన వానికిగాని యా దోషమంటదు కావున యొక చెట్టు తొర్రలో నణిగి యీ వారమురోజులుందును. ఆ గడువు దాటు వరకందులో నున్న శని చూపుపడదు. అదిగాక శని పవిత్రముగాని స్థలములలోన నాచారములున్న ప్రదేశములందున శని ప్రవేశించును. ఆతడు రాకుండా పవిత్రమగు వస్తువును సేకరించవలెనుగదా! ప్రపంచములో పాపు లను పుణ్యాత్ములుగా చేయునది గోవు. పంచగవ్యములు గోవునకు సంబం ధించినవేగదా! గోమయము పరిశుద్ధులను చేయును. నేనా గోమయమును చెట్టు తొర్రలో గోమయము మధ్యమున గూర్చుండి వారమురోజులు జరిపి బయ టకు వత్తునని నిశ్చయించి యట్లే చేసెను. ఆతడా వారమురోజులు గోమ యము మధ్యను చెట్టుతొర్రలో దాగియుండెను.

యిట్లు శివుడందుండిన తరువాత వారమురోజులు జరిగినవి. ఇంక శని పీడ వదలునని భావించుచు తల ముందునకు పెట్టి నలుదిశలు చూడ సాగెను. ఆ సమయమునకే తాను చెప్పినట్లు శని యా ప్రదేశమునకు వచ్చెను. శివుడా శనిని చూచి యిట్లనెను. ఓ శనీ! యీ వారమురోజులలో నీ

ప్రభావము నా మీద పడలేదు. నన్ను నీ ప్రభావమేమియు చేయలేకపోయిన దని యెగతాళిగా నన్నాడు. ఆతడు నవ్వి నా ప్రభావమా నాడు నన్ను చూడగనే పడినది. అది మీకు తెలియదు. నాటి నుండియు మీరు చంచలముగా నుండలేదా? నా ప్రభావమెట్లుపడినదో వివరింతును వినుడు. తమరు ప్రమథ గణాధిపతులుగా గారా?

ఈనాడు మీ కైలాసము, ప్రమథగణము, పార్వతీదేవి, రాజభోగములు వదల్చినది నా ప్రభావముగాదా? శత్రుభయంకరులు త్రిలోకాధిపతులు భయపడి చెట్టుతొర్రలో దుర్వాసన గొట్టు గోమయములో గూర్చుండుట నా ప్రభావముగాదా? నా ప్రభావము యిట్లుండునని మీరు గ్రహించుటకు వారము వ్యవధి యిచ్చినానన్నాడు.

యిది యంతయు శని ప్రభావముగాదా? శంకరునే యిట్లు చేసిన వాడు యితరులను చేయలేడా? యని పల్కిరి. అది విని ధర్మరాజు శని ప్రభావము విశేషమైనదే! యింకా యెవరి మీద నిట్లు తన చూపు మళ్ళించి నాడో నాకు విన్పింపుడని కోరెను. వారది విని ధర్మరాజా త్రేతాయుగము లోనే శని బలము రుచి చూచిన వాడున్నాడు. వాని చరిత్రము చెప్పెదను ఆతడెవడో యనుకొన్నావా? త్రిలోకకంటకుడైన రావణాసురుడని యెరుగుమన్నారు. అది విని రావణుని మీద కూడ తన దృష్టి మళ్ళించి త్రిప్పలు పెట్టినాడా? యని యాశ్చర్యపడి యా విషయము వివరించగోరెద నన్నాడు. వారు ధర్మరాజునకు సంతోషము గల్గించుటకు నిట్లారంభించిరి. రావణుడు తనకు సహజ విరోధియగు నింద్రుని జయించి రాజ్యాధిపత్యము పొందెను ఆతని కనుమాన మొకటి గల్గెను. తానున్నంతకాలము యింద్రుడు జయిం

లేదు. తన తదనంతరము మరల తన కుమారుల నోడించి రాజ్యాధికారము యింద్రుడు పొందునని యోచించెను.

దానికి ప్రతి క్రియగా యింద్రుని జయించగల శక్తివంతుడగు కుమారుని పొందదలచెను. బ్రహ్మదేవుని గురించి తపమాచరించి యట్టి పుత్రుడు కల్గుగాక! యని దీవించెను. రావణుడు తన కుమారుడు పుట్టు సమయమునకు తాను యేర్పరచిన రీతిగా గ్రహములను కట్టియుంచెను. ఎవరికి నియమించిన చోటులో వారిని కూర్చుండబెట్టెను. ఆయుఃకారకుడు శనిగ్రహమును పద కొండవ యింటిలో కూర్చుండ నియోగించెను. వారందరు వారి స్థానములు కదలరాదని కఠినముగా శాసించెను.

వారందరప్లే గ్రహకట్టు ప్రకారము కూర్చుండిరి. పైనుండి దేవతలు యీ యేర్పాటునకు భయపడసాగిరి. మనము యెట్లు యీ బాధ తప్పించుకొందుము. వీనితోడనే నానా బాధలుగా నుండ ముందు పుట్టువాడెంత దుర్మార్గుడగునో! దీనికి ప్రతి క్రియయేమాయని వారందరూ యోచించసాగిరి.

శనికి మందగతి వచ్చుట

దానిని గురించి దేవతలు పెక్కు విధముల యోచించి యుపాయాంతరమున కాలోచించగా నొక బుద్ధిమంతుడిట్లు చెప్పెను. మీ కెందులకు సందేహము? ఆయుర్దాయకారకుడు శని గదా! ఆయన చల్లగా చూచిన ఈ పని యెంతగును? రావణుడు కాదు గదా బ్రహ్మదేవుడైనను త్రిప్పలేడు మనమాయనను సంజ్ఞ పూర్వకముగా నాశ్రయించవలయును. ఆయన యుపాయముతో మనకుపకారము చేయగలడు దీనికి విచారించ పనిలేదని సలహా చెప్పెను.

వారందరౌననిరిగగన మార్గమున వారదృశ్యులై రావణుడు తొందరలోనున్న సమయములో వారు శని నాశ్రయించిరి. ఆతడు దేవకార్యమును చక్కబెట్టుటకు సందియ పడలేదు. నేనుపకారముగా వర్తించెదను మీ దారిని పొందని సాగనంపెను. తరువాత రావణుడు నవగ్రహములను వారి కుచ్చస్థానములలో నిల్పెను. శనిని యేకాదశమందుచ్చ భాగములలో కూర్చుండ జేసెను. ఆతనికి దేవకార్యము మాట మరుపురాలేదు.

సమయమునకై వేచి యుండెను. ఆ పుత్రుడు జన్మించు సమయము వచ్చినది వెంటనే శని పెద్ద యావులింత వచ్చినట్లరచెను. చేతులు వెనుకకు పోనిచ్చి యొడలు విరచెను. కాళ్ళు మునగబెట్టు కొనసాగదీయునట్లు కాళ్ళు యేకాదశము నుండి ద్వాదశమందుండుటచే నాతడు ద్వాదశమందుండు ఫలితము నిచ్చెను. అనగా మరణములేని జీవితముగల జీవిగా చేయదలచిన రావణుని కుమారునకు మితమగు నాయుర్దాయముగల వానిగా చేసెను. యిది చూచి కోపముతో పట్టరాని పగబూని "నా కుమారునర్దాయుష్కునిగా చేయుదువా? తుంటరీ"యని యా కాళ్ళు తనచేతిలో నాయుధముతో నరకెను.

తన కాళ్ళు నరకబడినది మొదలాతనికి మందగమనము వచ్చినది నాటి నుండి యా శనికి మందుడనిపేరు వచ్చినది. యిట్లు రావణునిసైతము తన ప్రభావముతో పడగొట్టగలైనని వారనిరి.

పురూరవ చరిత్రము

ఇట్లు ధర్మరాజుతో మునీంద్రులు శని ప్రభావము శంకరుని మీద రావణుని మీద చూపిన చరిత్రము చెప్పి నన్ను సంతోషపెట్టినారు. ఇంకను శని యొక్క మహిమయు యెవరు వాని ప్రభావముతో బాధపడినారు. వారిని గురించి నాకు మీరు విన్పించుడని కోరెను. వారు విని ధర్మరాజుతోనిట్లారంభించిరి. రాజా! పురూపడుడను రాజు శనిప్రభావముతో నానా బాధలుపడినాడు. ఆతడు వానిని వదలిన తరువాత మహాభోగములనుభవించి కీర్తిగణించిమహా చక్రవర్తుల కోవలో నిలుబడగల్గెను. యని చెప్పగా విని ధర్మరాజు పురూరవుని కథ విన్పించుడని కోరెను. వారిట్లారంభించిరి. పూర్వము పురూరవుడను రాజు గలడు. ఆతడు ప్రజలను కన్నబిడ్డలవలె చూచుచు రాజ్యము పాలించు చుండెను. ఆతడు వివాహమాడి యనుకూలవతియగు భార్యతో కాపురము చేయుచుండెను. యిట్లాతడు రాజ్యపాలనము గావించు రోజులలో శని ప్రభావమాతని మీద పడినది. వానికి చెడ్డరోజులు వచ్చినవి.

పురూరవుడు ప్రతి దినము బ్రాహ్మణారాధనము చేయుచు సంతోషముగా నుండు కాలములో నొక బ్రాహ్మణుడు రాజును సమీపించి యిట్లనెను. రాజా! నేను శని దేవుడను. నీవు యిన్నాళ్ళు నా దృష్టిలో పడలేదు. నేటికి మూడవనాడు నుండి నా ప్రభావమునకు లోనగుదువు జాగ్రత్త యని చెప్పివెళ్ళిపోయెను రాజు యేమి చేయును. సరియే యని యూరకుండెను మూడవనాడు వచ్చినది. దాయాదులతో మత్సరముపడి రాజ్యమంతయు నోడిపోయెను. కట్టుగుడ్డలతో భార్యతో నతడు రాజ్యము వదలెను.

ఇట్లు రాజ్యభ్రష్టుడై పురూరవుడు భార్యతో ప్రయాణమైపోయెను. ఆతడుట్లు విడిచి పోగా కాలాంతరమున భార్యభర్తలది చెరియొక దారియైనది. పురూరవుడు యొకముతావారికి లెక్కలుకట్టు వానిగా జీతగాడై సంచరించ సాగెను. తరువాత పిల్లలదొక దారి భార్యదొక దారి రాజుదొక దారి యయ్యెను.

ఆ పిల్లలను యొక గొల్లదాని రూపముతో పరదేవత రక్షించెను. రాజపత్నిని యొక క్రూరుడు పరాభవము చేయచూడగా నొక పెట్టెలో దూరి పోయి నేనుత్తమురాలైనచో యీ పెట్టెనెవరు తీయలేరు నా భర్త తప్ప పర పురుషుడు నన్ను చూడలేడు తాకలేడని తనదీక్షతో యందుండి పోయెను. వాడు యెంత యత్నము చేసినను పెట్టెరాకపోవుటచే నాగ్రహము చెంది ప్రవాహములోనికి దానిని త్రోయించెను ప్రవాహమునబడిన యా మంద సము నొక చోటునకు జేరెను. వారు దానిని కాపాడుచుండిరి. రాజు నానా బాధలు పడినాడు చివరకు కొంన్ను నరకబడిన వాడయ్యెను. కుంటివాడై యాతడురణ్యములలో తిరుగాడుచుండెను. దేవీకటాక్షము రాజు మీదపడినది. ఆ రాజు తిండిలేక బాధపడుచుండు సమయమున దేవి యొక గొల్ల ముసలి వేషముతో వచ్చి రోజు రాజునకు భోజనము నందించి రక్షించు చుండెను.

ఆ దేశమును పాలించు రాజకుమార్తెకు స్వయం వరము నిర్ణయిం చిరి. పెక్కుమంది రాకుమారులకు శుభాహ్వానములు పంపిరి. ఈ పురూర వుడు కుంటివాడై గొల్ల ముసలి దానివలె నున్న దేవీ పోషణములో నుండిన సమయములో నామె పురూరవుని చూచి యిట్లనెను. బిడ్డా! రాజకుమార్తెకు స్వయం వరము చాటించినారు నీవు కూడ వెళ్ళరాదా! రాజబిడ్డవని ప్రోత్సా

హించెను. ఆమె ప్రోత్సాహముతో కుంటివాడై కూడ దేవీప్రసాదముతో యదృశ్య సహాయముతో యా రాజ నగరమునకు పురూరవుడు చేరెను. అతడు కుంటివాడైనను రూపవిభవముల కందరకాశ్చర్యముగా నుండెను.

ఆతడొక ధనవంతునాశ్రయములో నుండెను. ఆనాటి రాత్రి మేడ మీద పరుండి చక్కగా గళమెత్తి దేవగంధర్వగానము చేయనారంభించెను. ఆ గానమును రాజ కన్యక విన్నది. అట్టి వాడెంతటి వాడోయని పొంగి పోయినది.

ఆ రాత్రి దేవి రాజకుమార్తెకు స్వప్నములో గనుపించి రాజ కన్యకా! నీవు రాత్రి గానమాలకించిన వరునే వరించుము నీ కాతని వలన సర్వశుభములు గల్గునని యాదేశించినది. రాజపుత్రిక రాత్రి గానము వినిపించిన దెసవైపు చెలికత్తెలను బంపి పురూరవుని వృత్తాంతము తెలిసికొనెను. అతడు కుంటివాడనియు రాజకళ యుట్టి పడుచున్న వాడని చెప్పగా విని రాత్రి స్వప్నఫలముగా వానినే వరింతునని నిశ్చయించుకొనెను. కాని యాతనిని రాజసభకు బిలుచుట యెట్లు? వానిని వరించుటెట్లని యోచన బయలు దేరినది. అన్నిటికీ దేవి యున్నదని నమ్మి తండ్రిచేత నాహ్వానము పంపించెను కాళ్ళు లేకపోయినను యెట్లో స్వయంవరమునకాతడు వచ్చెను. వానిని చూచి యితర రాజకుమారులు హాస్యము చేయసాగిరి. ఓహో! స్వయం వరమునకు విచ్చేసిన యీ కుంటివాడు వరుడనగుదునని వచ్చినాడు. రాజపుత్రకకు నచ్చునని నమ్మియున్నాడు చూతమని వారు చూచు చుండిరి.

రాజు పుత్రిక బారులు తీర్చియున్న రాజకుమారులను చూచినది తాను కోరినవరుడు కుంటివాడెక్కడున్నాడని వెదకి చూచినది. ఆతడొక మూలనాసనము మీద కూర్చుండెను. ముందు చేయదగిన విషయమాలోచించ

సాగెను. దేవీప్రార్ధనము మనస్ఫూర్తిగా చేసినది. ఆమె ప్రార్ధనమిట్లున్నది. తల్లీ! నా హృదయము నా కుంటి వానిపై నుండ జేసితివి. నేను స్వయముగా పూలహారము వేసిన వీరందరు వ్యతిరేకించెదరు ఎట్లు నేను యిందు నుండి దాటి యావరుని చేయిపట్టుకోగల్గెను.

దేవికి దయగల్గినది. మెఱుపువంటి యోచన గల్గించినది ఆమెకా యోచనములో పూలదండను సభా ముఖములో విసరి వేయుటయు దేవి యా దండ నా రాజపుత్రుని మెడలో పడునట్లు చేయుమని కోరెను.

పురూరవుడు - శుభాంతము

రాజునకు కుమార్తె తన యభిప్రాయము నిట్లు తెల్పెను తండ్రీ! నాకు స్వయం వరము నేర్పాటు చేసినావు రాజకుమారులందరు వచ్చినారు వారి మధ్యకు పోయినిల్చుట యుత్తమ స్త్రీకి తగదు. నేను పూలమాలను గొని సభలోనికి వచ్చి యా రాజపుత్రుల వైపు విసరెదను. అది యెవరి మెడలో బడిన యాతడే నా ప్రియుడు. ఇది నా నిశ్చయము నీవు సభా ముఖ మున నాయుద్దేశము తెలుపుమన్నది. రాజంగీకరించెను. ఇట్లు జరుగునని వారికి చెప్పి సమ్మతింపజేసెను. రాజకుమార్తె సంతోషించి దివ్యాలంకారము లతో నలంకరింపబడి సభలోనికి వచ్చి మనసార దేవిని ధ్యానించెను తల్లీ! ఆతడే నాకు భర్త యగుగాక! నే విసరిన యా దండ నా కోరిన వరుని కంఠ సీమలో బడుగాక! యిందులో నీవు తోడ్పడుమని పెక్కు విధముల ధ్యానించినది. ఆమెకు దయ కుదిరినది. తన భక్తురాలి కోరిక మన్నింప దలచినది.

స్వయం వరమునకు వచ్చిన రాజపుత్రులకు సదాచార ప్రకారము నమస్కారము లర్పించెను. దేవిని ధ్యానించెను పూలమాలను విసరెను. సరిగా నా మాల పురూవుని కంఠమున బడెను అతడే నా ప్రియ భర్తయని సమ్మతించెను రాజు పరమ సంతోషముతో పురూరవునకిచ్చి వివాహము గావించెను. తన కుమార్తెను యెక్కడకు పంప వలయును. యను సందేహముతో రాజూగు చుండెను దేవీ ప్రసాదము వారి మీద గురియుటచే నడవిలో నొక రాజ సౌధమును తయారుచేసి సిద్ధపరచెను అతడు తన భార్యతో నరణ్యమునకు బోయి యా సౌధములో కాపురము చేయుచుండెను.

దేవి వారినొక దేవతా పురుషులవలె చిత్రించెను వారికి నిత్యభోజనము తానందించుచుండెను. ఇట్లుండగా చుట్టు ప్రక్కలవారు దివ్యదంపతులిచట నున్నారని దర్శించు నుపాయనము లందించసాగిరి.

వారు దేవీకటాక్షముతో నిలుబడ గల్గిరి. పురూరవునకు శనితొలగిపోవు రోజులు వచ్చినవి. అతడు రాజునకు బ్రాహ్మణరూపములో వచ్చి యిట్లనెను పురూరవా! నేను తప్పుకొను చున్నాను. నీ రాజ్యము నీకు వచ్చును నీవు నీ యిద్దరు భార్యలతో సుఖముగా జీవించి కీర్తి గడించగలవు ఇన్నాళ్ళు నా మహిమచే యీ బాధలన్నియు పొందినావని చెప్పివెళ్ళిపోయెను వింతగా నున్న మందసము యెవరికి రాకుండుటయు రాజదంపతులు తమ యల్లుని కూతురిని గురించి తెలుసుకొనుటకు బయలుదేరిరి. దివ్యదంపతులన్న చు దేవీ కటాక్షమున కాళ్ళు గల్గిన రాజై పురూరవుడుండెను. ఆ మందసమును పురూరవుని చేయి తగులగా మూత విడినది. అందుండి యాతని భార్య యీ వలకు వచ్చినది. వారందరూ చివరకు కలిసి సుఖించిరని శని

ప్రభావముతో బాధలు పడిన పురూరవుని చరిత్రమును ధర్మరాజున
చెప్పిరి.

ధర్మరాజు విని మహనీయులార! మీ వలన శని ప్రభావము వి
టిని. అటువంటి శనిని వరదలించుకొనుటకుపాయమున్నచో చెప్పగోరెదన
వేడెను. అది విని వారు రాజా! నీవు బృహదశ్వుని వలన శల మహారా
చరిత్రము వినలేదా? నలునిస్మరించిన కలిదోషములుండవు శనిపీడలు గలు
నేరవు. ప్రపంచ మంతయు శనిచే పీడింప బడుచుందురు దానివలన యెన్ని
బాధలు వచ్చునో యెంత బాధపడవలయునో తెలియరాదు సుమా! యి
మహా చిత్రమగు విషయమన్నారు.

ధర్మరాజా! నీవు యిదివరులో వింటివి కదా! నలమహారాజ చరి
త్రము శని పట్టుకొనగానేమిచేసినాడు దాయాదులతోజూదమాడించినాడు రాజ్య
మును పోగొట్టినాడు అడవుల పాలుచేసినాడు. ఆకలి బాధకు సహించలే
పోయి పిట్టలను బట్టుకొనుటకు పైన బట్ట విసరగా పక్షులెత్తుకొని పోయిన
నిద్రలో నున్న భార్య చీరకొంగు చింపుకొని భార్యను వదలి వెళ్ళిపోయెను
దారిలో మంటలకు చిక్కుకొన్న కర్కోటకుని రక్షించెను. ఆతడు కాటువేసి
రూపము మార్చివేసెను.

అడవులలో బడిదారి లేక ఋతుపర్ణుని వద్ద వంటలవాడుగా నుం
పోలేదా? నలుని భార్య దమయంతి నానా కష్టములుపడి పుట్టినిల్లు జేరుకొన్న
గదా! తన భర్తకై యెన్నిపాట్లు పడినది. బ్రాహ్మణులను పంపినా నా దే
ములు వెదకించి చివరకు నలుని వారి వలన నెరిగి వానిని తెప్పించుట
ద్వితీయ స్వయం వరమని చాటించునట్లు ఋతుపర్ణునకు మాత్రమే శుభలే

సంపగా నాతడు నలుని బహుకుడను పేరుతో వంటలవాడుగా నున్న యాత
విని సారధిగా గొని దమయంతియున్న ప్రదేశము చేరగా స్వయం వరము
లేదు. యేమియులేదని ఋతువర్ణుడనగా దమయంతి తండ్రి యున్న విష
యము వివరించెను నలుడు కర్కోటకుని తలచి నిజరూపమంది భార్యా పుత్రు
లతో గూడి తన రాజ్యము దాయాదుల నుండి పొంది సుఖించెను నలునక
ప్పుడు శనిపీడచే యిక్కట్లు వచ్చినవని యెరుగమని చెప్పిరి.

శనిపీడా నివారణ విధి

అది యంతయువిని ధర్మరాజు శని దోషము పోవుటకు శాంతి
విధానము చెప్పుమని కోరెను వారు విని యిట్లనిరి ధర్మరాజా! శని పీడకు
తైలాభిషేకము తిలదానము చెప్పబడినవి. శనిపీడపట్టినవారు నలుబదిరోజులు
విడవకుండా తైలాభిషేకము విధివిధానముగా గావించుచు తిలదానములు
యధాశక్తితో చేసిన దోషనివారణమగునని ధర్మరాజుతో శని వృత్తాంతము
చెప్పిరి.

నవగ్రహ పూజా మహిమ

7 బుధ గ్రహము

ధర్మరాజు తనతో నున్న మునీంద్రులను చూచి "మహర్షులార!
మీరు! నావి యెన్నో విషయములు చెప్పినారు మీబోధలతో నామనస్సుపరమా
నంద మందుచున్నది. సర్వనియంతయగు పరమేశుని దయతో జీవులు కాల
మును పరిగణించుచు యందు విభాగములలో నెవ్వరెవ్వరు యే దశలననుభ

వింపజేయుదురో వారి ప్రభావములు కొన్నిటిని చెప్పినారు. యిప్పుడు నవగ్రహబలము. వారి దశలలో చేయు నుపకారములు వ్యత్యాసముగా నున్న వేళలయందు యా గ్రహములు చేయు దోషములు చక్కగా వివరించుచున్నారు. యిది విని జ్యోతిర్మండలములలో నున్న గ్రహములలో మిగిలిన వాటిని గురించి చెప్పగోరెదను. వాటి ప్రభావము వాటి దోషములు యెట్లు గన్పించునో చెప్పగోరెదననెను. వారు విని యిట్లారంభించిరి.

ధర్మరాజా! నీకు యిది వరులో నారు గ్రహములను గురించి చెప్పెదము. వినమని యొక మహా ముని యిట్లారంభించెను. బుధగ్రహము గ్రహములలో సౌమ్యగ్రహముగా నెరుగుము. అది చాల యోగ ప్రదముగా మంచిచోట నున్న ప్రతిఫలించును. బుధుడు వైశ్యగ్రహమందురు. బుధుని బలము చాలగొప్పది. వ్యవహార జ్ఞానమునిచ్చును. మంత్ర శాస్త్రబలము నిచ్చును. గణితశాస్త్రమునందు ప్రతిభ గల్పించును. పరుల యుద్దేశములు గ్రహించి నడుపగల సామర్ధ్యమిచ్చును. సాహిత్యజ్ఞానము సదాచార ధర్మములు యుక్తి యుక్తముగా సాగింపజేయును.

రాజకీయ జ్ఞానముతో నేర్పుగా ముడిపెట్టి జాతకునకు యిరుకులో చిక్కుపడకుండా గెంటి వేయించును. సభాముఖములో మంచి రుచిగా సంభాషింపజేయును. మంచిస్థానములలో నీ గ్రహము యోగ ప్రదముగానుండునని యెరుగుము. బుధుని విషయము నీకు వివరముగా చెప్పెదమాలకింపుము.

తన స్వక్షేత్రములందుగాని. మిత్రక్షేత్రములందుగాని యుచ్చయందుగాని కేంద్రములందుగాని లాభమందుగాని బలయుతుడై బలవద్గ్రహములతోనున్నను. బలవంతుల క్షేత్రములలోనున్నప్పుడుగాని యాతడు చేయు

లేని యుపకారముండదు. అట్టి బుధుడు దోషకారియైనను, దోషస్థానములం దుండినను, శత్రుక్షేత్రములందుగాని నీచక్షేత్రములందుగాని యున్నచో చేయ రాని యుపకారములు చేయగలడు. మిధునరాశి స్వక్షేత్రము కన్యారాశి స్వక్షేత్రమై యుచ్ఛస్థానముగా చెప్పబడినదని యెరుగుము ఈ బుధుని జన్మ వృత్తాంతము చిత్రమైనది. యితడు యిద్దరు పురుషులకు జన్మించినవాడు నీకు వీని జీవిత చరిత్రము విన్పించి తరువాత యీ గ్రహమునకు దోషశాంతులు చెప్పెదమని యిట్లారంభించిరి.

పూర్వకాలమందు పార్వతీ చెలికత్తెలతో విహారములు సేయుచు నొక దివ్యసరోవరముగల యరణ్య ప్రాంతమునకు వచ్చును యచట జల క్రీడలు జరుపుచుకొంతకాలముండెడివారు. అప్పుడు వారు వస్త్రహీనులై జల క్రీడలు సలుపుచు కాలము చక్కగా గడుపుచుండిరి. ఒకా నొక సమయమున యిట్లు వివస్త్రలై స్నానములు చేయుచు జలక్రీడలాడుచుండగా నెవరు పురు షులురారను నమ్మకముతో నున్న వారలకు పురుషమూర్తి యటకు వచ్చెను. ఆతడు వారి విషయ మెరుగక వచ్చిన సంగతి పార్వతి చూచినది నారహస్య క్రీడా స్థలమునకు పురుషుడు వచ్చిన లజ్జగదా? యని కోపగించినది.

వెంటనే యావనమునకు యెవరు పురుషుడు వచ్చినను స్త్రీ యగు గాక! యని శపించెను. నాటినుండి యెవరా పార్వతీదేవి శాపముంచిన వనము నకు వెళ్ళెడివారు కాదు. ఇట్లు చాల కాలము జరిగినది.

పార్వతీ వనము - రాజు ప్రవేశము

ఒకనాటి కాలమందు యిళుడను రాజు వేటకు బయలుదేరెను. ఆతడా వనము నందు స్వేచ్ఛగా వేటలాడుచు మిట్ట మధ్యాహ్నమునకు

మిక్కిలి దాహము చెందినవాడై పార్వతీ శాపమున్న వనములో ప్రవేశించెను. అతడు ప్రవేశించగానే పురుషుడుగా నున్న రాజు స్త్రీ రూపముగా మారెను. అతని సైన్యమంతయు స్త్రీలై పోయిరి. రాజు తన రూపము చూచి సిగ్గుపడి యడవులలో తిరుగుచు రాజ్యమునకు పోకుండెను. యిట్లాడు రూపము ధరించి రాజు రాకపోవుటచే ప్రజలందరు చాల విచారముతో నుండిరి. ఆ రాజు తన స్థితికి విచారమందుచు చెలికత్తెలుగా మారిన సైన్యముతోనందందు తిరుగు చుండెను. ఒకనాడు దైవయోగమున చంద్రుడా వనమునకు దేవసేవ నిమిత్తము వచ్చినాడు. వన విషయమగు శాపము నెరిగి బయట నుండి వ్రతము లాచరించు సమయములో స్త్రీ రూపుడగు రాజు చూచి మోహపడెను. ఆమె రూపమున కాతడాశపడి యామెతో పొత్తుగలిసెను. అప్పుడు సద్యోగర్భము రాగా యీ రాజునకు చంద్రుని వలన యీ బుధుడు జన్మించెను.

రాజు తన స్త్రీ రూపముతో తిరుగుచు శంకరుని సేవించుచుండెను' శివుడా భక్తిని భక్తికానందపడి దర్శన మిచ్చెను. తనకు ప్రత్యక్షమైన శివుని చూచి పరమానందమంది యిట్లు ప్రార్థించెను. శివా! నీవు ప్రేమమూర్తివి. భక్తవత్సలుడవు. నిన్నా శ్రయించినవారు ఘనులుగా మారగలరు. నీ దయ గల్గిన సమకూరని పనిలేదు. నేను దీనావస్థలోనున్నాను. నా యవస్థ గుర్తింపుము.

రాజునై శాప మెరుగక వచ్చిన నాకు స్త్రీ రూపము ప్రాప్తించినది. దీనిలో నెవరిని చూడలేను. లజ్జాకరమగు జీవితము యెంత కాలము గడపుదును.

నాకీ బాధ నుండి విముక్తి గల్గింపవా! యని దీనముగా వేడుకొనెను. శంకరుడు దయగల్గి పార్వతిని చూచి దేవీ! యీ భక్తుని పట్ల దయ

జూపి యీ శాపము మళ్ళించుము నీవు ఇచ్చిన శాపమునీవే త్రిప్పవలయును. దయదలచి వీనినుద్ధరించుమని తన దేవితో చెప్పెను. ఆమె విని నా శాపము మళ్ళించుట కుదరదు. అందులోనేదియో యొక మలుపు త్రిప్పెదను. నీవు చెప్పిన కారణవలననే నొక సదుపాయము చేయుదును. ఈతడు రాజ్యము నకు పోవచ్చును. ఈ రూపముతో నొక నెలయు. యొక నెల పురుష రూప ముతో నుండగలడు. పురుష రూపముతో నుండిన నెలరోజులు రాజకీయములు సరిదిద్దుకొనుచు రాజ్యము పాలించుకొనుమని సదుపాయము భర్తకు చెప్పగా మంచిదని వారిద్దరు యోచించి రాజునకు శాపమును మళ్ళించిరి.

రాజు దానితో సంతోషపడి తన సైన్యముతో పురుష రూపముతో రాజధాని ప్రవేశించి రాజ్యమేలు చుండెను. అట్టి యిళుడను వానికి చంద్రునకు యీ బుధుడు జన్మించెను. నవగ్రహములలో నొకటగు చంద్రుని వలన జన్మించుటచే యీ బుధుడు కూడ గ్రహముగా మారెను. ఇది బుధుని పూర్వ జన్మ వృత్తాంతము మేమిది వరులో నీకు చెప్పినట్లు యిద్దరు పురుషులకు కుమారుడీ బుధుడు. ఈతడు గ్రహముఖ్యుడుగా మారెను. యింకను నీకు ఈ బుధ దోషము తగ్గించుకొన్న చరిత్రము విన్పింతుము.

బుధుడు వ్యయములోగాని యెనిమిదింటగాని శత్రుక్షేత్రముగాని యున్న నీ పరిమిత దోషము చేయును. యీతడు దుష్టాధిపత్యము పొందినను దోషము చేయును.

బుధగ్రహ దోష శాంతి

దానిని గురించి యిప్పుడే కథ విన్పించుచున్నాము వినుమనిరి. పూర్వము ద్రవిడదేశమున చంద్రదత్తుడను వర్తకుడుండెను. ఆతడు గొప్ప

వ్యాపారము చేయుచు సముద్రయానమున నోడలు సంపాదించి దూరదేశము లలో వర్తకము ఘనము గావించెను. ఆతని కనుకూల వతియగు భార్య యున్నది. ఆమె యందనురాగముతో నాతడు సంచరించుచుండెను. ఒకానొక సమయమున చంద్రదత్తుడు దూరదేశమునకై బయలు దేరదలచి తన యిల్లాలితో తన ప్రయాణము గురించి చెప్పెను. ఆమె యాప్రయాణమున కంగీకరించ లేదు. ధనమందు వాంఛగల చంద్రదత్తుడు కొలదికాలములో వత్తును. ధనముప్రధానము జీవితమునకని యెరుగవా? ధనము సంపాదించి భోగములను భవించుమని నీతి విదులందురు. విశేష ధనముతో మళ్ళీ వత్తునని ప్రయణమైపోయెను.

ఆమె భర్తను వదలలేక వదలలేక వదలెను. ఆమె యింటియందు భర్తరాకకై యెదురు చూడసాగినది. ఇట్లుండగా కొంతకాలము జరిగినది. సముద్రములో నొకతుఫాను వచ్చినది చంద్రదత్తుడున్న నావ తుఫాను తాకిడికి కొట్టబడి యొక కొండను ఢీకొనెను నావ యాదెబ్బకు నష్టపడినది. చంద్రదత్తుడొక దెసకు వాని పరివారమొక దెసకు కొట్టుకొని పోయిరి. ఆతడాను తెలియకుండా కొట్టుకొని పోవుచుండ యింకొక దేశపు నావయాతని చూచి యందున్న వారు వానిని స్మారక మెరుగని వానిని తమతోగొని పోయిరి.

ఆతడు తెలివి వచ్చినప్పుడు వారినావ యందుండెనుగదా! ఆతడు కొంచెము కొంచెము తెలివిపొంది తన విషయమడిగెను. వారు తమతో వానిని వారి దేశముగొనిపోయిరి. యీ విషయము యెవరికినీ తెలియదుగదా! భార్యకు నావ తుపాను దెబ్బకు దారి తెలియక దెబ్బతిన్నదనియు చంద్ర దత్తుని జాడతెలియదని యితర నావవారు చెప్పిరి. అది విని యామెశోకించి

౼ధపడుచుండెను. తన పట్టణములోని జ్యోతిష్కుని బిలిచి భర్త విషయము ప్రశ్నించినది. ఆతడు గుణించి యిప్పుడు నీకు నీచ బుధుడున్నాడు. కొద్ది రోజులకనగా మాసముల లెక్కకు తొలిగిపోవును. బుధదోష శాంతిగావించు ౼నము. నీ భర్త నిన్ను చేరగలడని చెప్పెను. ఆ మాటలు విని యా దోష ౼ంతి విధానమడిగెను. వెండితో గాని రాగితో గాని శ్రీహరి విగ్రహము చేయించి నలుబదిరోజులు ద్వాదశాక్షర మంత్ర జపముగావించి పూజలుగావిం ౼న వ్యయమందున్న బుధుని దోషము శాంతించునని చెప్పెను. ఆయన మాట ప్రకారముగా దీక్షబూని జపము బుధగ్రహ దోష శాంతికి చేయించెను. ౼రిగా దీక్ష సమాప్తము రోజునకు చంద్రదత్తుడు తన్ను కాపాడిన నావ యజమానితో ధనముతో కొత్త నావలతో యీ శాంతి బలముతో నింటికి వచ్చెను. దంపతులు యీ బుధగ్రహదోషము. దాని శాంతి శాస్త్రజ్ఞుని సలహా చెప్పినది విని దాని నాచరించిన కారణమున బాధలు తగ్గి సుఖముగానుండిరి. ఋది బుధగ్రహదోష నివారణ కథ యని చెప్పగా ధర్మజుడు విని పరమా నందమందెను.

నవగ్రహ పూజా మహిమ

8 కేతు గ్రహము

మహామునులతో నానా విధములకు గోష్ఠులు చేయుచు కాలము, కాలవిభాగములు, జ్యోతిర్గణములు, గ్రహములు, రాశులు వాటివాటి వివరములన్నియు ప్రశ్నించుచు వినుచు పరమానందమందుచు బుధగ్రహ విషయము విన్న తరువాత గ్రహము కేతువుగదా! ఆ కేతువును గురించి దాని బాధలు గురించి, మంచి చేయుబలములను గురించి సాంతముగా వినగోరిఇట్లనెను. మునీంద్రులార! నా యందు దయయుంచి యింతగా సమస్తము చెప్పుచున్నారు. రాహుకేతువులు గ్రహములా? యవి ఒకటనియు రాక్షసుడనియు కొందరందురు. వాటి చరిత్రము వినిపించి నాకు తృప్తిగల్గజేయుడని కోరెను. వారు ధర్మరాజు కోరికను మన్నించి యిట్లు ప్రారంభించిరి. యిదివరలో జగన్మోహినీ రూపము శ్రీ హరి ధరించెనని విని యున్నావు గదా! దాని విషయము మేము చెప్పుచున్నాము వినుము.

అమృతభాండము సంపాదింప దేవదానవులు క్షీరసాగరమును మధించినారు. అందులో వారికి లోపల భేదములున్నను యీ పనిలో నందరు యొకటై యత్నించిరి. యిట్లు యత్నించిన తరువాత మంధరగిరి తరువగా నందుండి యెన్నియో జన్మించినవి. చివరకు ధన్వంతరి యమృత కలశ

ముతో నుద్భవించెను. ఆతడు పుట్టుట తడవాయిగా రాక్షసులు యా కలశ మును బలాత్కారముగా లాగికొనిరి. వారల మృతమును త్రాగుటకు సిద్ధముగా నుండిరి. దేవతలుచూచి కంగారుపడి యిట్లనుకొనిరి. మనమంత యత్నము చేసి యెవరుబాధ చెందకుండా యుండవలయుననుకొన్నామో యా రాక్షసులకే యది చిక్కినది.

మనమేమి చేయుదము? వారు బలవంతులైనచో మనకు మనుగడ కష్టమగును. వారిని జయించలేము. మనకాపదలలో కనపడు ప్రభువు శ్రీనివాసుడు తప్ప యెవరూలేరు. హే ప్రభో! శ్రీహరీ! చీటిమాటికి మాకు శరణ్యమై మమ్మాదరించుచున్నావు.

కేతు గ్రహ వృత్తాంతము

మాకెప్పుడు యీ శత్రుబాధతప్పుటలేదా యింత ప్రయత్నము చేసినా దయ సంపాదించుకోని యాతనలుదాటి యమృతము చివరకు చేజిక్క కుండా శత్రుపరమై పోయినది. మేము నిస్సహాయులమైయున్నాము. నీ వద్దు పడకున్న మేము కడగండ్ల పాలగుదుమని కన్నీరు గార్చుచు దేవ దేవుని ప్రార్థించసాగిరి. వారి మొర శ్రీహరి విన్నాడు. వారి కుపకారము చేయదలచి నాడు. వెంటనే తన రూపము మార్చినాడు. జగన్మోహన రూపము దాల్చి

సుందరీమణిగా తయారయ్యాడు. అక్కడకు ముందుగా రాలేదు. కొన్ని యోజనముల దూరముగా నుండి చక్కగా గళమెత్తి స్థాయి భేదములతో గానము గళమెత్తి పాడనారంభించెను. యిదివరలోనెన్నడెరుగని యా గానము దేవదానవుల నాకర్షించినది. ఎక్కడివారక్కడనే యెట్లున్న వారట్లనే బొమ్మలవలె నుండి పోయారు. ఆ గానము వచ్చు దిక్కువైపు చూడసాగారు. దూరము నుండి మెల్ల మెల్లగా నడుగులు వేయుచు నొయ్యారము లొలకించుచు తన రూపము చూచి వారందరు మురిసిపోవునట్లు నటించుచు వచ్చుచుండెను.

వారట్లు వచ్చిన మోహినిదేవతను చూచి పరమానందంగా రాక్షసులవైపు తన ప్రేమవర్షముకురిపించుచు లాలించుచు దేవతలను తిరస్కరించునట్లు నటించుచు వారి మధ్యకు వచ్చుచుండెను. ఆ వచ్చిన సుందరిని చూచి దేవతలు రాక్షసులు పొంగిపోవగా వారి మధ్యను నిలచి యా దేవి యిట్లనెను. మీరు మీలో కలతలు పడుచున్నారా? యెందులకిట్లున్నారన విని వారిట్లనిరి.

ఈ యమృతమును పంచుకొనుటలో మాకు తగాయిదాలు వచ్చినవి మధ్యవర్తిగా నీవు మాకు సమముగా పంచిపెట్టమనగా రాక్షసులు యెక్కువ నమ్మకముతో నమృతకలశమును జగన్మోహినీదేవి చేతికందించిరి. ఇట్లు తమకు లాభము కల్గజేయు సుందరి చూపులకులొంగి మారుమాటడలేక పోయిరి. ఆ మోహినిదేవతా కలశముగొని వారిమధ్యను నిలచి యిట్లనెను. మీరు గుంపుగా కూర్చున్న నేనమృతమెట్లు పంచగలను? ఎవరు యేవర్గము

వారో వారివారివర్గములో వారు పంక్తులుదీర్చి కూర్చుండుడు. నేను వరుసగా వచ్చెదను. తొందర పడకుండని వారించెను. వారినట్లు కూర్చుండజేసి ముందు దేవతగణమున్న పంక్తినుండి యమృతము పంపకమారంభించినది. వరుసగా దేవగణములకు నమృతము పంచి పెట్టగా రాక్షసులు చేయునది లేక బిక్క మొగములు పెట్టి మోహినిదేవతను చూడసాగిరి. ఇట్లు దేవతలకు నమృతము పంచిపెట్టుటచూచి సహింపలేక రాక్షస పంక్తిలోనున్న యొక రాక్షసుడు దేవతారూపము ధరించి కూర్చుండెను. అది శ్రీహరి గమనించక నమృతము పోసెను. ఆతని కపటము పైనుండి సూర్యచంద్రులు చూచి శ్రీహరికి సంజ్ఞ చేసిరి. అది గమనించి హరిచక్రమును పంపి వానిని ఖండించెను.

అతడమృతమును పానము చేసిన కారణమున మరణము లేకుండెను. ఆతడు హరిచక్రముచే ఖండింపబడుటచే శిరస్సు యొక భాగము మిగిలిన మొండెము మరొకభాగముగా నెగసిపోయిరి. వారట్లు పోయి గ్రహ మండలములో స్థానము సంపాదించుకొని యిది వరకున్న యేడు గ్రహము లలో కలసి తొమ్మిదిగా మారిపోయిరి. తలభాగము రాహువుయనుపేరుతోను మొండెము కేతువు అనుపేరుతోను పిలువ బడుచున్నారు. వారిని శ్రీహరికి సంజ్ఞతో సూర్యచంద్రులను చూపివారన్న పగగొని గ్రహణకాలమునందు ఇరా సూర్యాచంద్రులను వేధించుచుందురు. ధర్మరాజా! నీకు యీ సూర్య చంద్రుల శత్రువులగు వారివిషయము పూర్వగాధ వినిపించితిమి.

జ్యోతిర్గణములలో నిల్చిన రాహువును గురించి చెప్పినాము. ఇపుడు యీ కేతువును గురించి చెప్పెదము వినుము.

జాతకములో కేతుగ్రహము పాపగ్రహముగాన యది యెంత మంచిచోట నున్న రకరకములుగా బాధించును. అతడు వ్యయమందుండిన యనగా పండ్రెండవ యింటి యందున్న పుణ్య ప్రదములగు పనులు చేయించును. స్వయముగావించి మోక్షమొసగును. యెందున్నను యదిగారడీ గ్రహము. దాని దశలోననుకొన్నది కాదు. కాదనుకొన్నది యగును. ఒక్కొక్కసారి చివర భాగము జీవులను స్థిరముగా నుండనీయదు. కుదురులేకుండా చేయును. దీనితో షష్టాష్టకము వచ్చిన పాపగ్రహమునకుగాని. పాపాధిపత్యముగల గ్రహమునకు పాపస్థానమందుండు గ్రహమునకుగాని దాని దశలో యేదో భాగములో బంధుమరణముగాని, మిత్ర మరణముగాని, లేదా యితర జీవులకు కర్మ కాండలు జరిపించుటగాని కల్పించును. యాతడు వేదాంతము లేక విరాగము గల్గించి దేశాటనములు త్రిప్పుట. సన్యాసజీవనము గడుపుట మొదలగునవి యిచ్చును.

యీ గ్రహము దోష స్థానమునందుండినను దాని దశ వచ్చినను యది యితర గ్రహములను చూచినను మనస్సునకు స్థిమితముండనీయదు. సంచారము చేయించును. చాల చిక్కులు వృత్తులయందు గాని యుద్యమము లందుగాని కల్పించును. దీనికి శాంతి జరుపుకొన్నయది శమించును. ఆ శాంతి విధానము వినుము. సర్పాకారముతో నొక ప్రతిమను చేసి దానిని ఇదివరలోవలె మండలదీక్షతో నారాధించవలయును సుబ్రహ్మణ్య యంత్ర మారాధించవలెను.

ఈ యంత్రమును నలుబది రోజులు కేతుగ్రహ శాంతికి పూజించవలయును. జపము చేయవలయును. హోమము తర్పణముగావించవలయును. అట్లు చేసిన వారికి కేతుగ్రహ సంబంధ దోషము తగ్గునని మునీంద్రులు వివరించిరి.

9 శుక్ర గ్రహము

ధర్మరాజు మహామునులతో కాలక్షేపము చేయుచు వారి వలన దేవి రహస్యములు మంచి విషయములు, తత్త్వబోధలు పూర్వపు మహారాజుల చరిత్రములు వినుచు నవగ్రహముల వృత్తాంతములు వినుచు వాటి దోషములు, వారి శాంతులు, వాటి కధిష్టాన దేవతలు వారి యారాధనక్రమములు వినుచు చివర గ్రహమగు శుక్రుని గురించి వినదలచి యిట్లనెను. మహనీయులార గ్రహములలో సమస్త సుఖములు అరువది నాల్గుకళలు. మహాభోగములు శుక్రగ్రహము వలన కల్గునందురు. ఆ గ్రహము మంచిదైనచో లాభములు వచ్చును. అతడు వ్యతిరేకముగా నున్న యేయే శుభములనిచ్చును. దానిని గురించి చెప్పుచు దోష యుక్తమగు శుక్రగ్రహ పీడ తొలగుటకే దేవతా నారాధించవలయును. దాని కధిష్టాన దేవత యెవరు? నాకు సవిస్తరము నా గ్రహమును గురించి వివరింపుడనికోరెను.

వారు విని ధర్మరాజును చూచి యిట్లు చెప్ప నారంభించిరి. ఓ ధర్మరాజా! నీకు శుక్రగ్రహమును గురించి నీవు కోరినట్లు వివరించెదము. సావదానముగా వినుము. గ్రహములలో శుక్రుడు గురు. శుక్ర శనులు పెద్ద గ్రహములు వాటి పరిమితి సంవత్సరములు కూడ చాల గలవు. అందులో శుక్రుడు ఇరువది సంవత్సరముల దశలగలవాడు. ఆతడెంతవాడనుకొన్నావు. ఈ రాజ్యభోగము, కామినీ భోగములు సంతాన లాభమునిచ్చును. గుర్రము యేనుగులు. మేడలు, మిద్దెలు. భూములు. సర్వైశ్వర్యములు నిచ్చువాడు.

సర్వ కళలు శుక్రప్రసాదముతో వచ్చును. సంగీత సాహిత్యములు సమస్త కళలు యాతని దశలో ప్రాప్తించును. వాజ్యభోగములు సుఖ లాభము లచ్చును. ఆతని దయతో పొందరాని సుఖములులేవని చెప్పగా విని, యాతడు వ్యతిరేకుడైన యెట్లుండుననెను.

వారువిని మరల నిట్లనిరి. రాజు! శుక్రగ్రహము వ్యతిరేకముగా నున్న వారికి కల్గు నష్టముచెప్ప తరముగాదు. వారు సన్యాసమునకు దూరమై భ్రష్టులైపోవుదురు. భూ. గృహ. ధన. కళత్ర. పుత్రాదుల సుఖములకు దూరముగా జేయును. నానా విధములగు బాధలుపెట్టును. అందువలన శుక్ర గ్రిహము దోషము పోగొట్టుకో వలయునునన్న లక్ష్మిదేవి నారాధించ వల యును శుక్ర దోషసమయములో లక్ష్మియంత్రమును నలుబదిరోజులారాధించినచో యా పీడలు తొలగుననిరి. అది విని ధర్మరాజు శుక్రున కధిష్ఠాన

దేవత లక్ష్మీదేవియా? ఆమె వృత్తాంతము వినిపింపగోరెదను. యే చరిత్రము లైనను యీశ్వర విషయములు వినిన కొలది వినవలయునని యుండును గదా! నాకు చెవుల పండువుగా నా కథను విన్పింపుమని కోరెను. వారు ధర్మ రాజు మాటవిని యిట్లు ప్రారంభించిరి. దేవదానవులు యెప్పుడు శత్రువులే గదా! వారికి కల్గిన శత్రుత్వము తీర్చుకొనుటకు రాక్షసులు ఘోరమగు తపములు చేసి వరములందసాగిరి. వారిబలము పెరుగుటచే దేవత లుపాయ మాలోచించసాగిరి.

దేవతలు రాక్షసుల బాధ తొలగుటకు బ్రహ్మదేవుని దర్శించిరి. ఆతని జేరి స్తవములు చేయగా విని దేవతలారా! మీరు కోరిన విషయము సందియము తీర్చుటకు సమర్దుడు శ్రీహరి తప్ప నింకొకరులేరు. మన మాయన నాశ్రయించి సలహా పొందదగునని వారిని వెంటబెట్టుకొని శ్రీహరి నివాసమునకు వెళ్ళిరి. నారాయణుని దర్శనము దుర్లభము గదా! పాల సము ద్రములో నున్న హరిని యీవల తట్టు నుండి యనేక విధముల ప్రార్థించిరి.

వారి మొదలు విని శబ్దరూపముతో నిట్లు సమాధానముగా పల్కెను మీరు పాలసముద్రమును తరచినచో నమృతము వచ్చును. దానిని పుచ్చు కొన్న మరణము రాదు. బాధలేదు. కావున మీరా యత్నములో నుండుడు. నేను మీకు వెనుక సాయముగా నుందుననెను.

దేవ దానవుల యత్నములు

వారు శ్రీహరికి నమస్కరించి వెనుదిరిగి వచ్చిరి. యిట్లు వచ్చి వారిట్లాలోచించిరి. మనము హృదయములందు విరోధములు నణచుకొని వారిని బిలచి యీయత్నములో సాయపడుడని కోరుదము. వారిబలముతో క్షీరసాగరము మధించగలమని యోచించి వారిని జేరి యిట్లనిరి. సోదరులార! మనము మన విరోధములు వదలి యమృతమును సంపాదించ వలయును. దానికి తగిన యత్నములు చేయవలయును. ఎట్లు పాలసముద్రమును మధించ వలయును? దానికి తగుయత్నము యెట్లుచేయవలయును యని వారాలోచించిరి. దేవతలు మరలా బ్రహ్మదేవుని వద్దకుపోయి యీ సమస్య యెట్లుతీరును చెప్పుమని ప్రార్థించిరి. ఆతడు మరల శ్రీ హరినే యడిగి తెలుసుకొందమని వారితో శ్రీహరి సన్నిధికిపోయి ప్రార్థించి యిట్లనిరి. దేవా! తమరు క్షీర సముద్రము మధించిన వచ్చు నమృతమును స్వీకరించుమని శలవిచ్చినారు క్షీర సాగరము మధించుట సాధనమేమి?

దానికి కవ్వపుత్రాడుగా నెవరి నుపయోగించ వలయును? దానిని గురించి మాకు తెలియజేసి మా యను మానము తీర్చగోరెదమని ప్రార్థించిరి. అదివిని శ్రీహరి నవ్వి మీరు మంధరగిరిని తెచ్చి పాలసముద్రములో నుంచి మధించుడు. మీరు మధనమునకు త్రాడుగా వాసుకియను సర్పరాజు నుపయోగించుడు. యిట్లుచేసి మధించిన యమృతము వచ్చునని యదృశ్యుడయ్యెను వారందరు విని పరమానందమందిరి. రాక్షసులకు యీ విషయము శ్రీహరి చెప్పినట్లు చెప్పుత దొంకతిరుగుడుగా నిట్లనిరి.

సోదరులార! మన మంతయు పాలసముద్రమును తరువవలెను గదా! మనము దానిని తరుచుటకు మంధర పర్వతమును కవ్వముగా చేయ వలయును. దానిని గొని వచ్చి క్షీర సముద్రములో పడవేయుదుము రమ్మని వారిని పిలిచిరి. దేవతలు రాక్షసులు కలిపి మహా ప్రయాసముతో మంధర గిరిని సమీపించిరి.

వారాగిరిరాజును యనేకవిధముల స్తవములు చేయుచు సమీపించి బాహువులతో లేవనెత్తిరి. పెటపెటలాడినది పర్వతము. కూకటితోలేవనెత్తుట దేవదానవులకు భారమైనది. మంధరపర్వతము క్రింద యొక పల్లము ప్రదేశమున్నది. అందులో విచిత్రమగు వర్ణములతో మెరయుచుండు నొక చిన్న తాబేలు పిల్ల నివసించుచున్నది. వారా తాబేలు పిల్లను చూచి పరమాశ్చర్య మంది యిందులో యిది యెట్లున్నదన్న సందియము పుట్టినది వారు దాని వంక చూడసాగిరి. అది చిత్ర చిత్రముగా కదలికలు చూపసాగెను. మంధర పర్వతమును దొర్లించి దొర్లించి భుజముల కానించుచు యెట్లో సముద్రపు గట్టునకు తెచ్చిరి. అట్లు శ్రమమీదగొని వచ్చి దానిని విసురుగా నందులో త్రోసిరి. అది రబ్బరు బంతివలె యందుబడి మున్గుచు తేలుచు దొర్లుచుండెను. వారు సముద్ర మధ్యములోపడి మున్కలువేయు గిరీంద్రము నేమి చేయ గలరు? గట్టునుండి గ్రుడ్లువెళ్లబెట్టి చూచుచుండిరి. దేవదానవులకుశక్యముగాని పనియైనది. చేయునది తోచుటలేదు. మరల శ్రీహరినే ప్రార్థించవలయునను కొన్నారు దేవతలు.

వారు రాక్షసులకు తెలియకుండా శ్రీనివాసుని యిట్లు ధ్యానించిరి. జగదీశ్వరా! మా కాపత్సమయములందు నీవు తప్ప యెవరడ్డు పడుదురు?

ఎవరికా సమర్థ్యముగలదు? దయయుంచి మాకు సాయపడుమని పలు విధముల ప్రార్థించిరి. వారిని దయదలచి నారాయణుడాకాశమున మెరుపువలె మెరసి యిట్లనెను దేవతలార! నా మాట వినుడు మీకు మంధరగిరి స్వాధీనమగునా?

నేనా గిరీంద్రము క్రింద నుండి దానిని దొలచి మీరెత్తుకొనుట వీలు చేయలేదా? దాని క్రింద నున్న తాబేలుపిల్ల యెవరు? నేను గానా? నేనది యంతయుదొలచి మీకు సుఖముగా లేవనెత్త నేర్పాటు చేయలేదా? మీరందరు సాయముపట్టి యా తాబేలుపిల్లను మోసికొని వచ్చి సముద్రములో విడువుడు.

నేను భారముగా నుందును. నన్ను మీరు స్మరించి లేవనెత్తుడు నేనా సముద్రములోనికి ప్రవేశించి యా మంధరగిరిని మోయుదును. దానిని బట్టుకొని మీరు మదించుడు. వాసుకిని ప్రార్థించి కవ్వము త్రాడుగానుండ గోరుడు యని సలహా చెప్పెను. వారా హరి మాట విని ముందుగాజేరి యా కమఠరాజు నన్వించిరి. సంతోషముతో చిన్న మూతిని నిగిడించి వారికి శుభా శీర్వాదములు గావించెను. తరువాత వారు రాక్షసులనుబిలిచి యీ తాబేలును మనము గొనిపోయి పాల సముద్రములో వదలుదము. అది మన పర్వత మును మోయగలదు. తరువాత వాసుకీ సర్పరాజును ప్రార్థింతమనిరి. వారంగీ కరించగా యా మాయా కమఠమునుజేరి వారిచేతులు దాని క్రిందకుపోనీయగా నొక్కసారి గట్టిగా నొక్కెను. వారు చేతులూడ లాగలేకపోయిరి. అబ్బా! ఈ పిల్ల తాబేలు యింత బలముగలదా? యెంత బరువుండునో యనుకొనిరి.

వారందరూ సాయపడి దాని నెత్తిపట్టగా రాక్షసులవైపు భారము గాను, దేవతలకు తేలికగాను కన్పించి యిది విచిత్ర జంతువనుకొనుచు భుజ మున పెట్టకొని శ్రమతో క్షీర సముద్ర తీరమునకుజేరిరి. ఈ పిల్ల పర్వత

మెత్తగలదా? యన్న సందియము లేకుండా నుండుటకు యా భారము చూపెను. వారట్లు విదువగా కూర్మరూపుడు హరి దాని క్రిందకుపోయి మంధరగిరిని పైకి లేవనెత్తి యుంచెను. పర్వతము నిలబడుట చూచి రాక్షసులాశ్చర్య పడసాగిరి. దేవతలు మహా ప్రభూ నీకు మా యందుండు ప్రేమ ఇంతగా చూపినావు.

నీ సాయములేకుండా మేము జీవించగలమా? మమ్ము నీ దయతో చూడుము యని ప్రార్థించి వాసుకి చెంత కుభయపక్షముల వారు పరుగెత్తిరి. ఆతని సమీపించి యిట్లు పొగడిరి. సర్పరాజా! మా కుపకారము చేయ ప్రార్థించుచున్నాము. మహనీయుల జీవితములు పరోపకారమునకై వ్య యింతురు.

నీవు మహానుభావుడవు మమ్ముద్ధరించుమని ప్రార్దించిరి. ఆతడు వారి ప్రార్దనమాలకించి దేవ కార్యమునకు తోడ్పడుట యిహపరసాధనము గదా! నేనంగికరింతునని యాసర్పరాజు పాల సముద్రము దరికి వచ్చి సముద్రములోనికి దిగి యామందరపర్వతమును చుట్టుకొనెను. అప్పుడు రాక్షసులకు దేవతలకు వాదము వచ్చినది. తలదగ్గఱ యెవరుండవలెను? తోక దగ్గఱ యెవరుండ వలయును? అన్న మీమాంశలో పడగా దేవతలులిట్లనిరి. మాకు తగువుతో పనిలేదు. మీరు గౌరవస్థానమేది యని దలచినయచటనే యుండుడు. మిగిలిన చోటులో మేముందుము. మనకు కార్యసాధనము ప్రధానమనిరి. మేము గొప్పవారముగాన తల వద్దనుందుము. మీరు తోకవద్దనుండుడనిరి. దేవతలు సరియనిరి. అట్లు యిరు వైపుల వారు పాటు కుదుర్చుకొని పర్వతమును మదించసాగిరి. మధన సమయములో తల దగ్గరున్న రాక్షసులకు

వాసుకి విషజ్వాలలు విరివిగా క్రమ్మి బాధపెట్టసాగినవి. వారెట్లో యా బాధ సహించి మథించసాగిరి.

ప్రయాస మీద వారు పాల సముద్రమును మథించగా మథించగా నందు నుండి పెద్దమంటలతో హాలాహలము విషములేచినది. ఆ వేడికి యెవరు నిలబడలేకపోయిరి. వారందరూ బెకా బెకలైరి చేయునదిలేక మరల దేవతలు రహస్యముగా శ్రీమన్నారాయణుని జేరి యీ విషయము వివరించిరి. ఆతడు విని దేవతలార! యీ విషము మామూలుగా చల్లబడునదికాదు దీని నెవరాపలేరు.

మీరందరూ కైలాసమునకుపోయి శివుని ప్రార్థించుడు. ఆతడు మీ బాధ తీర్పగలడనెను. అది విని దేవతలు రజితగిరికిపోయి శంకరుని దర్శించి యిట్లు ప్రార్థించిరి. మహాదేవా! శరణు శరణు నీవు చక్కని దేవుడవు. మా మొరలాలకించి దయతో చూడగల యమృత హృదయుడవు.

నీవు మా యాపద సమయములో నడ్డుపడగల బంధుడవు. నిన్ను మించిలేరు. మాకు యీ యుపకారముచేసి మమ్ముద్ధరించ గోరెదము. యీ మహా విషజ్వాలల ముందు నిలబడలేకుండాయున్నాము. మా కమృతము చేపట్టునట్లు దీనిని తగ్గించ ప్రార్థించుచున్నామని ప్రార్థించినారు. వారి మొరలు విని శంకరుడు సంతోషించి నేను మీ కుపకారము చేయుదును. ఆ విషబాధ తప్పించెదనని వాగ్దానము చేసినాడు. ఆతడు వెంటనే వారితో బయలుదేరి పాల సముద్రమునకు వచ్చెను. అందులో నిలబడి యా హాలాహల విషమును చేతితో దగ్గరగా ప్రోగుపెట్టియుండగాజేసెను. ఆ యుండను శంకరుడు మహా ఫలముగాజేసి దానిని మ్రింగి కంఠమందుంచెను. క్రిందకు దిగనీయలేదు. నాటి

నుండి శివుని నీలకంఠుడనియు, గరళకంఠుడనియు, శ్రీకంఠుడనియు పేర్లతో పిలుచుటకు బిరుదుగా మహా విషమును మ్రింగెను.

యిట్లు దేవదానవులు విషజ్వాలల బాధలనుండి విడువడిన తరువాత మరల మంధరగిరిని తరువనారంభించిరి. అట్లు చిరకాలము పాల సముద్రము తరచి తరచి శ్రమపడు సమయములో ఐరావతమును తెల్లని ఏనుగు వచ్చెను. ఉచ్చై శ్రవమను గుర్రము వచ్చినది. ఎందరో దేవ వేశ్యలు జన్మించిరి. ఆ పిదప చంద్రుడుద్భవించెను. ఆ చంద్రునితో వెనుక సర్వాలంకారయుక్తయై శ్వేతవస్త్రములు ధరించి తన చల్లని కాంతులతో కోటి చంద్రులు దయించునట్లు గన్పించుచు సుందరాంగి యొకతె యీ వలకు వచ్చెను. ఆమెయే లక్ష్మీ స్వరూపిణి. సమస్త జీవకోటికి యైశ్వర్యములనిచ్చు ముఖ్యదేవత ఆమెను చూచి వారంతా తమ యదృష్టమును పొగడు కొనసాగిరి.

ఆ దేవతలు మహాలక్ష్మిని దర్శించి పాదములు పట్టుకొని వేయి విధముల నమస్కారములర్పించి ఇట్లు పొగడిరి. దేవీ! మా యదృష్టము పండినది. మా దినములు పండినవి. మమ్ము దయ చూడనిమ్ము వేడుచున్నాము. నీ చల్లని చూపులు మాపై ప్రసరింపజేయుము. నీవు దయ జూపినవాడు సర్వ పూజ్యుడు.

లక్ష్మీ మహిమాను వర్ణనము

నీదయ లేనివాడు నిర్భాగ్యుడు. మాసిరి పండినది. నీదర్శన మైనది. మేము కృతకృత్యులమైనాము. నీవు మా యందు దయయుంచి మమ్ము కనిపెట్టి యోగక్షేమములు చూచుచుండి శ్రీహరిచెంతనే యుండుమని ప్రార్థించుచున్నాము. ఆ మహానుభావుడే నిన్ను భరించగలడని వేడుకొనిరి. ఆది లక్ష్మీదేవి శ్రీహరి వద్దకుపోయి యతని హృదయమును నివాసముగా చేసికొని నివసించసాగెను. ఆ లక్ష్మీదేవియే శుక్రగ్రహమున కధిష్ఠాన దేవతయని యెరుగమని ధర్మరాజుతో మునులు చెప్పగావిని యా ధర్మరాజు యిట్లు ప్రశ్నించెను. మునీంద్రులార! మీరు శుక్రగ్రహాధిష్టానదేవత లక్ష్మీ దేవియని చెప్పిరిగదా! యా దేవిమహిమలు వర్ణించ గోరెదను. అదిగాక యెవరు యా లక్ష్మీదేవియను గ్రహమున శుక్రదోషమువారించు కొన్నారో చెప్పుమని కోరెను. ఆ మాటలువిని వారిట్లారంభించిరి.

పూర్వయుగములో నొక పేదకుటుంబమువారు బ్రాహ్మణులుండ సాగిరి. వారు ముగ్గురు సోదరులు. ఒకడు ధనములేకున్న జీవించి జాలము ధనమున కధిష్ఠానదేవత లక్ష్మీదేవి యామె నారాధించిన దరిద్రము తొలగును నేనారాధింతునని లక్ష్మీపూజ చేయసాగెను. వాని రెండవ తమ్ముడు లక్ష్మీదేవి ధనము నెట్లిచ్చును. బ్రాహ్మణుడు సర్వసతి నారాధించిన విద్యవలన ధనము దానంతటది వచ్చును ప్రత్యేక మారాధించిన చదువులతల్లికి కోపమువచ్చును. నేను సర్వసతి నారాధింతునన్నాడు మూడవ వాడు మీరిద్దరు వెర్రివారు లక్ష్మీదేవి ధనమును సరస్వతిదేవి చదువును యిచ్చుననుమాటకల్ల అన్నియు

వె(రినమ్మకములు నిజముగా చదువుగాని ధనముగాని రావలయునన్న యోగము ప్రధానము.

అది లేకున్న యేవియులేవు. గతజన్మములో చేసిన పూజ బలముతో సమస్తము వచ్చునని వాదించసాగెను. ఇట్లు వారుముగ్గురు మూడురకములు నిల్చి నడుచుచుండిరి. వీరి హృదయములు శోధించదలచి లక్ష్మీదేవి యిట్లాలోచించెను.

నన్నారాధించువాడు శుక్రగ్రహబలము విశేషముగా నుండిన వాడు నా దయకు పాత్రుడు. వానియందు నాకు దయకల్గినది. నేను వాని భార్యకు మంగళదాయినియై యుండి యిల్లు బాగుచేయుదును. రెండవ వాడు తక్కువ వాడు గాడు వాడు నాకోడలిని పూజించుచున్నాడు నాకుమారుడు బ్రహ్మదేవుడు. అతని భార్య సరస్వతి నాకోడలు వాడు నన్ను తిరస్కరించి నాకోడలిని పూజించుటచే దానియందుండు మమకారముతో ఖండన యోగములు గల్గించుచు వెనుకనేయుందును మూడవవాడు యోగములు నమ్మిన వాడుగదా! వీనికి యోగబలమెంత యున్నదో వానికెంత నమ్మకమున్నదో యెట్లుసంచరించునో చూతమని దూరముగా నుండెను. వారు వారివారి గతవృల ననుసరించి విశ్వాసముతో నుండిరి. కొంతకాలమునకు మూడవ వాడు దరిద్రపీడచే క్రమముగా బాధలో పడెను ఇల్లునడువదు కుటుంబ భారము పెరిగినది గతములోని ధోరణితగ్గి విచారముతో నుండెను.

ఆతడట్లుండ దరిద్రము పోవుటకు మార్గమేది యేదియోయని యోచించెను. తన గ్రహబలమును గురించి యెరుగదలచి యొక శాస్త్రవేత్త నాశ్రయించెను ఆయన గణితము చూచి యిట్లనెను నీకు యీ సమయము శుక్రగ్రహము దోషస్థానములోనున్న పాపగ్రహ దృష్టిచే యీ బాధలు

పడుచున్నావు యిప్పుడు నియోగము సరిగలేదు. శుక్రగ్రహము శాంతి చేసికొన్న తిరిగి నీవు శోభించుచున్నాడు. అదివిని స్వామీ! దానికి నన్నేమి చేయమన్నారని యడిగెను వానికి సమాధానముగా శాస్త్రవేత్త యిట్లనెను. నీవు లక్ష్మీ యంత్రము సంపాదించుకొనుము.

ఒక శుభదినమున చక్కగా నలికి ముగ్గులు తీర్చిన పవిత్ర ప్రదేశములో యింటియందు పీఠమునుంచి దానిపై యంత్రముంచవలయును పిదప కలశముంచి మండలదీక్ష గైకొనుము. నిత్యమారాధనము చేయుచు జపముగావించుచు శాంతివిధులతో సమాప్తము గావించినచో నీకుశుక్రగ్రహ దోషముతగ్గి లక్ష్మీ ప్రసన్నమగుననెను.

ఆమె యా సలహాను తన బాధానివారణకు పాటించదలచి యా ప్రయత్నములో నుండెను. మొదటి నుండి లక్ష్మీదేవి నారాధించు నగ్రజుడగు వాని యందు దయ పుట్టిన లక్ష్మీదేవి యొకనాటి రాత్రి వాని భార్య స్వప్నములో దర్శనమిచ్చి యిట్లనెను. ఓ సాధ్వీ! నీవు నన్ను నమ్ముకొన్నావు. నీ భర్త నా యందు మితమగు భక్తితో సంచరించు చున్నాడు మీ దంపతులకు నేను పకారము చేయదలచినాను. రేపు దాటించి యెల్లుండి రాత్రివేళ మీ గ్రామములో యుత్తరము వైపు పుంతకు రమ్ము. నేను నీకు చేతికి చిక్కిన యిల్లు బంగారమగును. ఇరుగుపొరుగు యెరుగకుండా యొంటరిగా రమ్ము యని నమ్మమని యంతర్ధానమందెను. ఈ స్వప్నము కని యాశ్చర్యపడి సమయమునకు వేచి చూచు చుండెను మూడవనాడు వచ్చినది. రాత్రియగు దాక తొందరతో నున్నది. ఈ విషయము భర్తకు చెప్పలేదు పర్యవసానము చూచిగాని చెప్పకూడదనుకొని యున్నది.

నిజముగా నాకు లక్ష్మి వచ్చునా? నమ్మ దగినదా? భయము సంతోషము నిండిన హృదయముతో నామె యా సమయమునకు బయలుదేరి వెళ్ళినది. లక్ష్మీదేవి కటాక్షముతో నామె ముందునొక బిందె కన్పించినది. అది బరువుగా కాసులతో నిండియున్నది దానిని పైకెత్త లేక యెత్తి భుజమున పెట్టుకొని నీళ్ళబిందెవలె తెచ్చినది. యింటదింపినది. బరువుగా దింపుట భర్త విని భార్యనీళ్ళు తెచ్చుటకు పోయినదా? యని చూచి యా బిందెను దీపము వెలుగున చూచెను మిలమిల మెరయుచుండు సువర్ణ నాణెములు నిండిన దానిని చూచి లక్ష్మీకటాక్షమని సంతోషించిరి.

రెండవవాడు సరస్వతి నుపాసించసాగెను. ఆమె దయగల్గినది. యిదివరులోనే తన కోడలు గదా! యను యభిమానముంచుకొని తన తరువాత స్థానము కోడలిదని నిర్ణయించి యొక మహిరాజు సంస్థానములో గొప్ప పండితునిగా ప్రవేశ పెట్టించెను. ఆయన వలన బహుమానములు, మణులు, మాన్యములు పొంది సుఖించెను.

మూడవవాడు యా గురుడుపదేశించినట్లు తన దోషము గుర్తించి యోగముకూడ గ్రహబలముతోనే యుండును. నేను వెర్రినై పొరపడితిని. ఇప్పుడు తప్పక నాదోష పరిహారమునకాయన చెప్పినట్లాచరించెదనని నిశ్చయించు కొనెను. ఒక శుభదినమున లక్ష్మీ యంత్రమును సంపాదించి దానిని శుచిప్రదేశములోనుంచి కలశ స్థాపన గావించి దీక్షగైకొనెను. ఆదీక్షా దినములలో లక్ష్మీ మంత్రజపము గావించుచు సహస్రనామములతో పూజలు చేయుచు మండలదీక్షలో నుండెను. ఆతడు బుద్ధివరల్చుకొని యిట్లుండి కొనసాగించుచుండగా వానికి శుక్రగ్రహ దోషము సన్నగిల్ల సాగినది. ఆతని

యందభిమానముంచిన లక్ష్మీదేవి వానినుద్ధరించ దలచెను. ఆమె దయకుదురుటచే యొక ధనవంతుని స్వప్నములో దర్శనమిచ్చి యిట్లనెను.

ఓయీ! నీవు నాభక్తుడగు బ్రాహ్మణునకు భూమిలో నొకభాగము పూజాదికముల పోషణకు రేపే దానపట్టా వ్రాసియిమ్ము. దానిని వాడు నా పూజ చేయుటకు ముడుపుగా పుచ్చుకొన గలడు నీకు దీనికి ప్రతిగా యింత కన్న హెచ్చుసొమ్ము ముట్టచెప్పెదనని యాజ్ఞాపించెను ఆతడట్లే చేసెను. దానితో వానికి శుక్రగ్రహదోషము నివారణమై సుఖించెను. ఇది ధర్మరాజు! నవగ్రహముల దోషములకు శాంతివిధానము. వారికి యోగప్రాప్తిగల్గు విషయము వివరించినాము. దీనిని చదివినను విన్నను నవగ్రహదోషములు శాంతించును. ఏయే గ్రహమునకు యేయేదోషశాంతియో వివరించితిమి. దీనిని నీవు గుర్తించి శుభములు పొందుమని యుపదేశించిరి.

నవగ్రహపూజా మహిమ

సమాప్తము